ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ : fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

26-4-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 84 పేజీలు: 10+4 వెల: 6.50

## పాక్ ఆర్మీ అదుపులో భారత్ జవాన్

5లో

## అమెరికా కోసమే అన్ని తప్పులు చేశాం..
-పాక్ రక్షణ మంత్రి



ఎఐసిసి ఇచ్చిన పిలుపుమేరకు శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న సిఎం రేవంత్, మజ్లీస్ ఎంపి అసదుద్దీన్ తదితరులు

# పీవోకేను భారత్‌లో కలిపేయాలి

### కేంద్ర కార్యాచరణకు పూర్తి మద్దతు: సిఎం రేవంత్ రెడ్డి

### పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరా విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్25:** ఉగ్రవాదం నిర్మూలనలో కేంద్రానికి సంపూర్ణ మద్దతిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందిరాగాంధీని గుర్తుకు తెచ్చుకుని పాక్‌కుమరోసారి బుద్ధిచెప్పి పీవోకేను భారత్‌లో కలపాలని ఆయన సూచించారు. శుక్రవారం సాయంత్రం పహల్గాంలో ఉగ్రదాడిని నిరసిస్తూ పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ 1971లో ఇలాంటి దాడులు జరిగినపుడు ఇందిరాగాంధీ గట్టి జవాబు ఇచ్చారు. ఒక్క దెబ్బతో పాకిస్తాన్ ను పాకిస్తాన్, బంగ్లాదేశ్ అని రెండు ముక్కలు చేశారని గుర్తు చేశారు. ఆ సందర్భంలో ఇందిరాగాంధీని వాజ్ పేయ్ దుర్గామాతతో పోల్చారని పేర్కొన్నారు. ప్రధాని మోడీ.. మీరు దుర్గామాత భక్తులుగా ఇందిరాగాంధీని ఆదర్శంగా తీసుకొని, ఉగ్రమూకలకు గట్టి జవాబు ఇవ్వాలని చెప్పారు. కోట్లాది భారతీయులంతా మీకు మద్దతుగా ఉంటారని పేర్కొన్నారు. ఒక్క దెబ్బతో పాకిస్థాన్‌ను రెండు ముక్కలు చేయండి పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను భారత్‌లో కలపండి అని ప్రధాని మోడీని కోరారు. పహల్గాం భారతీయ పర్యాటకులపై ఉగ్రవాదుల పాశవిక దాడులను ఖండిస్తున్నామని ప్రకటించారు. ఇలాంటిఘటనలు పునరావృతం కావద్దంటే భారత ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని కేంద్రానికి సూచించారు. 140 కోట్ల మంది భారతీయులు పహల్గాం దాడిని ఖండించాలని ఎఐసిసి పిలుపునిచ్చిందని, దేశరక్షణకోసం భారతీ >>2

# 30 లోపు దేశం వీడి వెళ్లిపోవాలి

### పాకిస్తానీలకు డిజిపి జితేందర్ హెచ్చరిక



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్25:** కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆదేశాలతో డిజిపి జితేందర్ అప్రమత్తం అయ్యారు. తెలంగాణకు వచ్చిన పాకిస్థానీయులకు డిజిపి కీలక ఆదేశాలు జారీ చేశారు. పాకిస్థానీయులకు వీసాలను కేంద్రం నిలిపివేసిందని, ఇప్పటికే వీసాలు పొందిన వారికి ఈ నెల 27 వరకు గడువు ఉందని చెప్పారు. హైదరాబాద్‌లో దాదాపు 200 పైచిలుకు పాకిస్తానీలు ఉన్నారని సమాచారం అందడంతో >>2



# పాకిస్థానీయులను గుర్తించి వెనక్కు పంపాల్సిందే

### అన్ని రాష్ట్రాలకు హోంమంత్రి అమిత్‌షా ఆదేశాలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:** జమ్ము కశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో శుక్రవారం మాట్లాడారు. ఆయా రాష్ట్రాల్లో నివాసం ఉంటున్న పాకిస్థానీ జాతీయలను గుర్తించి తిరిగి వాళ్ల దేశానికి పంపించాలని ఆదేశించారు. వాళ్లు తిరిగి వెళ్లేలా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. గడువు తేదీ ముగిసే వరకు పాకిస్థాన్ జాతీయులు ఉండకుండా చూడాలని కోరారు. తొలుత స్థానికంగా ఉంటున్న పాకిస్థానీయులను గుర్తించి ఆ సమాచారం కేంద్రానికి ఇవ్వాలని, అప్పుడే వారి వీసాల రద్దుకు అవకాశం ఉంటుందన్నారు. కాగా, ఇప్పటికే పాకిస్థాన్ పౌరులకు జారీ చేసిన వీసా సేవలను నిలిపివేసిన భారత్, ఈనెల 27 వరకూ అన్ని వీసాలు రద్దవుతాయని తెలిపింది. వీసాల గడువు ముగిసేలోగా పాక్ పౌరులంతా భారత్‌ను >>2



### ఎన్‌కౌంటర్‌లో లష్కరే

# టాప్ కమాండర్ హతం

**శ్రీనగర్, ఏప్రిల్ 25:** జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రమూకలపై భద్రతా దళాలు విరుచుకుపడుతున్నాయి. తాజాగా లష్కరే టాప్ కమాండర్ అల్తాఫ్‌లల్లీని మట్టుబెట్టాయి. పహల్గాం దాడిలో పాల్గొన్నవారికోసం జల్లెడపడుతున్న భద్రతాదళాలకు బండిపోరాలో అల్తాఫ్ ఆచూకీ తెలిసింది. శుక్రవారం ఉదయం ఆర్మీ పోలీసు దళాలు జాయింట్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో ఉగ్రవాదులను గుర్తించడంతో ఎన్‌కౌంటర్ ప్రారంభించారు. తొలుత ఒక మిలిటెంట్ గాయపడ్డాడు. తర్వాత భద్రతాదళాల్లోని అధికారి బాడీగార్డు >>2

### ఉసురు తీసిన అప్పులు

# ముగ్గురు రైతుల ఆత్మహత్య

**హైదరాబాద్,ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** పంట నష్టాలతో, చేసిన అప్పులు తీరే మార్గం లేక రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో ముగ్గురు రైతులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. పంటలు దెబ్బతిని, దిగుబడులు రాక, చేసిన అప్పులు తీర్చే మార్గం లేక తీవ్ర మనస్తాపం చెందిన ఖమ్మం, భువనగిరి, మెదక్ జిల్లాలకు చెందిన ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. వీటి వివరాలు ఇలా ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం దుబ్బతండాకు చెందిన లావుడ్యా భద్రు (52) రెండెకరాల్లో మిర్చి, మరో రెండెకరాల్లో పత్తి పంట వేశారు. సాగు చేసిన పంటను చీడపీడలు ఆశించడంతో ఆ ప్రభావం దిగుబడులపై పడింది. దీంతో పంట సాగు కోసం తెచ్చిన అప్పులు తీర్చేందుకు వ్యవసాయం చేయడంతోపాటు ఓ షాపులో గుమస్తాగా చేరారు. అయినా అప్పులు తీర్చే మార్గం లేకపోవడంతో తీవ్ర మనస్తాపం చెందిన భద్రు తన మిర్చి తోట వద్దకు >>2

### జేబులు నింపుకోవడానికే

# కాళేశ్వరం

### ఎన్‌డిఎస్‌ఎ నివేదికపై కేబినెట్‌లో చర్చిస్తాం

### నీటిపారుల మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి



**హైదరాబాద్ ఏప్రిల్ 25,ప్రభాతవార్త:** రైతుల కోసం కాదు జేబులు నింపుకోవడాదనికి కాళేశ్వరం కట్టారని బిఆర్‌ఎస్ రైతులకు యావత్ తెలంగాణ సమాజానికి క్షమాపణలు చెప్పాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిప్పులు చెరిగారు. శుక్రవారం మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఎన్‌డిఎస్‌ఎ నివేదికపై స్పందించారు. రూ.లక్ష కోట్లు వ్యయం చేసి నాసిరకం ప్రాజెక్ట్‌లను నిర్మించారనీ కేవలం దోచుకోవడానికి మాత్రమే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారంటూ ఆయన వ్యాఖ్యానించారు. బ్యారేజ్ ఎందుకూ పనికిరాదని ఎన్డీఎస్ఎ రిపోర్ట్ తేల్చిందని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. వచ్చే కేబినెట్లో ఎన్డీఎస్ రిపోర్ట్స్ చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు. కాళేశ్వరంతో అద్భుతాలు సృష్టిస్తున్నామని చెప్పి లక్ష కోట్ల ప్రాజెక్ట్ కట్టారు. డిపిఆర్ సరిగా రూపొందించలేదు. డిజైన్‌లు లోపభూయిష్ఠంగా ఉన్నాయని ఆయన ఆవేదన చెందారు ఎన్డీఎస్ఎ నివేదికచూసి బిఆర్ఎస్ నేతలు సిగ్గుపడాలని ఆయన హితవుచెప్పారు. 'మీరేడిజైన్ చేశారు.. మీరే కట్టారు.. మీరుండగానే కూలి పోయింది' అని తెలిపారు. మేడిగడ్డ సుందిళ్ళ నిరుపయోగంగా ఉన్న రికార్డు స్థాయిలో పంటలు పండాయని తెలిపారు. అబద్ధాలు తప్పులపై బతకాలని బిఆర్ఎస్ అనుకుంటోందని.. అది కుదరదని స్పష్టం చేశారు. నిర్మాణం చేసిన వాళ్లుచేయించిన వాళ్లు రైతులకు ద్రోహం చేశారని ఆరోపించారు. >>2

# భారత్ సమ్మిట్‌తో దిశా నిర్దేశం



### రాష్ట్రంలో పెట్టుబడులకు ఆహ్వానం
### ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఒక్కటై నిలుద్దాం: డి.సిఎం భట్టి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్25:** భారత్ సమ్మిట్ ద్వారా కాంగ్రెస్ పార్టీ దిశా నిర్దేశం చేస్తున్నదని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం హైదరాబాద్ హెచ్ఐసిసిలో జరిగిన భారత్ సమ్మిట్ మొదటి రోజు కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క మాట్లాడారు. ప్రపంచంలో కోల్డ్‌వార్ జరుగుతున్న సమయంలో ప్రపంచం మొత్తం రెండు కూటములుగా విడిపోయిన సమయంలో కొన్ని దేశాలతో కలిసి ఆనాటి ప్రధాని పండిట్ నెహ్రూ అలీన విధానాన్ని తీసుకొని ప్రపంచానికి దిశా నిర్దేశం చూపారని అన్నారు. సుదీర్ఘకాలం >>2



### అవిశ్రాంత అంతరిక్ష పరిశోధకుడు


# కస్తూరి రంగన్ కన్నుమూత

**శ్రీహారికోట(తడ), ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** అంతరిక్ష విజ్ఞానంలో అలుపెరగకుండా శ్రమించి భారతదేశాన్ని అగ్ర దేశాలకు దీటుగా నిలిపిన డాక్టర్ కృష్ణస్వామి కస్తూరి రంగన్ (84) ఇక లేరు. శుక్రవారం ఉదయం 10.43గంటలకు బెంగళూరులోని ఆయన నివాసంలో కన్నుమూసారు. డా.రంగన్ మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోడీతో పాటు దేశ విదేశాలకు చెందిన అంతరిక్ష శాస్త్రవేత్తలు, ప్రముఖులు తీవ్ర సంతాపం ప్రకటించారు. భారత దేశం అగ్రరాజ్యాలతో పోటీ పడి అంతరిక్ష పరిశోధనలు చేయడానికి కస్తూరి రంగన్ సేవలు ఎనలేనివి. క్రయోజనిక్ ఇంజన్లు ఇచ్చేందుకు నిరాకరించిన అగ్రదేశాల ఆంక్షలను లెక్క చేయక స్వదేశి పరిజ్ఞానంతో నిర్మించుకున్న ధీశాలి కస్తూరి రంగన్. కేరళ రాష్ట్రంలోని యర్నాకులంలో విశాల, సిఎం కృష్ణస్వామి దంపతులకు 1940 అక్టోబర్ 24న కస్తూరి రంగన్ జన్మించారు. వారిది మధ్య తరగతి కుటుంబం. తండ్రి ఉద్యోగం కోసం అప్పట్లో బొంబాయికి వెళ్ళాల్సి వచ్చింది. అక్కడే బిఎస్సీ, ఎంఎస్సీ పూర్తి చేశారు.

**డిప్యూటీ డైరెక్టర్ నుండి ఇస్రో చైర్మన్ దాకా...**

1970లో బెంగళూరులోని ఉపగ్రహ నిర్మాణ సంస్థలో శాస్త్రవేత్తగా చేరిన కస్తూరి రంగన్ అక్కడ భౌతిక శాస్త్ర విభాగానికి ఆధ్వర్యం వహించారు. అనంతరం 1984లో శాటిలైట్ సెంటర్‌కు డిప్యూటీ డైరెక్టర్‌గా నియమితులైయ్యారు. మరో 10 ఏళ్లకు 1994లో అదే శాటిలైట్ సెంటర్‌కు డైరెక్టర్‌గా పదోన్నతిపొందారు. 1994 మార్చి >>2

# కామన్ ఎంట్రెన్స్‌ల లీకేజీలు!



### ఒత్తిడి తట్టుకోలేకనే విద్యార్థుల ఆత్మహత్యలు

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** దేశంలోనూ అలాగే రాష్ట్రాల్లోనూ నిర్వహిస్తున్న కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌ల ప్రశ్నాపత్రాలు లీకేజీ అవుతుండటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని సందర్భాల్లో విద్యార్థులు ఆత్మహత్యలకు సైతం పాల్పడుతున్నారు. కామన్ ఎంట్రన్స్ పరీక్షల ప్రశ్నాపత్రాలు లీకేజీ కావడమే కాకుండా.. సిలబస్‌లోని లేని ప్రశ్నలను ఇవ్వడం.. అలాగే ప్రశ్నల్లోనూ తప్పులు ఉండటంతో విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. సాధారణంగా కామన్ ఎంట్రన్స్‌లకు లక్షలాది మంది పోటీ పడుతున్న నేపథ్యంలో.. అంత పోటీని తలచుకొని విద్యార్థులు భయంతో, >>2





పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న సిఎం రేవంత్, మంత్రులు, ఎంపి ఒవైసీ తదితరులు

# టాప్ కమాండర్ హాతం

>> లకు తూటాలు తాకాయి. ఈ క్రమంలో అల్తాఫ్‌ను మట్టుబెట్టాయి. ఆర్మీచీఫ్ ఉపేంద్ర ద్వివేది కశ్మీర్‌లో అడుగుపెట్టినవేళ ఈ ఎన్‌కౌంటర్ చోటుచేసుకున్నది. ప్రస్తుతం హాఫీజ్ సయీద్ నేతృత్వంలోనే పహల్గాంవ్ దాడి జరిగిందని, ఈఉగ్రమూకలో హాషీమ్ మూసా, అలిభాయ్ పాక్ జాతీయులు. ఈ మొత్తం బృందంలో ప్రతి సభ్యుడిపైనా రూ.20 లక్షల రివార్డును ప్రకటించింది. హాఫీజ్ ఆతడి డిప్యూటీ సైఫుల్లానుంచే ఆర్డర్లు తీసుకుంటుంది. నిఘా బృందాల సమాచారం ప్రకారం సలహాలు, సూచనలు పాక్ ఐఎస్ఐ, మిలిటరీనుంచి వచ్చేవని మిలిటరీ అధికారులు తెలిపారు. పహల్గాంవ్‌లో మూడు ప్రదేశాల్లో అత్యధిక అమాయకులను చంపారు. తొలుత ఒకచోట ఐదుగురిని కాల్చగా మైదాన ప్రాంతంలో ఇద్దరు, పారిపోయేందుకు యత్నించిన వారిలో చాలామందిని కంచెవద్దహత్య చేసారు.

# ముగ్గురు రైతుల ఆత్మహత్య

>> వెల్లి గడ్డి మందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డారు. అలాగే భువనగిరి జిల్లా రాజాపేట మండలం కొండ్రెడ్డి చెరువు గ్రామానికి చెందిన రైతు కర్రె మహేశ్ (28) వ్యవసాయంతో పాటు, ఆటో నడిపించుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇంటి నిర్మాణం కోసం రూ. 10 లక్షలు, సాగునీటి కోసం వేసిన బోర్లకు మరో రూ.4 లక్షలు అప్పు చేశారు. పంట దిగుబడి లేక, ఆటో నడవక చేసిన అప్పులు తీర్చలేక మనస్తాపానికి గురయ్యాడు. గురువారంరాత్రి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. ఇక మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం ఎల్లారెడ్డిగూడ తండాకు చెందిన నేనావత్ జహంగీర్ (35) తనకున్న ఎకరాపొలంలో సరిగ్గా నీరు లేకపోవడంతో అప్పుచేసి మూడు బోర్లువేయించినా పంట సరిగ్గా పండక తీవ్ర నష్టం వాటిల్లింది. వీటికి సుమారు రూ.5 లక్షల వరకు అప్పులు అయ్యాయి. చేసిన అప్పులకు వడ్డీ పెరిగిపోవడంతో జహంగీర్ తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. దీంతో తన పొలం వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు.

# భారత్‌లో కలిపేయాలి

>> యులంతా ఏకమై రాజకీయాలు, పార్టీ సిద్ధాంతాలను పక్కనపెట్టి ఉగ్రవాదంపై పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే ఈ కార్యక్రమాన్ని అధికారికంగా ఏర్పాటు చేసి అందరిని ఆహ్వానించినట్లు తెలిపారు. చనిపోయిన కుటుంబాలకు సానుభూతి తెలపడమే కాకుండా, వారికి మనమంతా అండగా ఉండాలని రేవంత్ రెడ్డి సూచించారు. తెలంగాణ ప్రభుత్వం తరఫున చనిపోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆ కుటుంబాలకు అండగా నిలబడతామని ఆయన ప్రకటించారు.

ఇది రాజకీయాల గురించి పార్టీల గురించి చర్చించే సమయం కాదు, ఈ వేదికగా మేము ప్రధానికి మద్దతిస్తున్నామని తెలుపుతున్నామని ప్రకటించారు. అన్ని పార్టీల జెండాలను వదిలేసి ప్రతి ఒక్కరూ ఉగ్రవాదంపై పోరాడేందుకు బయటికి రావాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని, ఉగ్రవాదంపై భారత ప్రభుత్వం చేపట్టే ప్రతీ చర్యకు మద్దతు పలికేందుకు అందరం సిద్ధంగా ఉన్నామన్నారు.అందరం ఏకమై తీవ్రవాదాన్ని అంతమొందించి దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాద దాడుల్లో మరణించిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం సానుభూతి తెలుపుతోందని, ఆ కుటుంబాలకు అందరం అండగా నిలబడి మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరుతున్నామన్నారు.

**ఉగ్రదాడిలో చనిపోయిన వారికి నివాళులు**

ఈ ర్యాలీలో కాంగ్రెస్ సీనియర్ నేత సల్మాన్ ఖుర్షిద్, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, దామోదర రాజనర్సింహా, జూపల్లి కృష్ణారావు,ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ,ఎమ్మెల్సీ విజయశాంతి, వీహెచ్, దానం నాగేందర్, షబ్బీర్ అలీ, బల్మూరి వెంకట్, చామల కిరణ్ కుమార్ రెడ్డి,మేయర్ గద్వాల విజయలక్ష్మీ పాల్గొన్నారు. భారత్ సమ్మిట్‌కు వచ్చిన విదేశీ ప్రతినిధులు సైతం ఈ ర్యాలీలో పాల్గొని ఉగ్రదాడిలో చనిపోయిన వారికి నివాళులు అర్పించారు.

# దేశం వీడి వెళ్లిపోవాలి

>> హైఅలర్ట్ ప్రకటించారు. తక్షణమే తెలంగాణలో ఉన్న పాకిస్తానీలు వెంటనే భారత్‌ను వదిలి వెళ్లిపోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 27వ తేదీ తర్వాత వీసాలు రద్దు చేస్తామని, ఆలోపే వెళ్లిపోవాలని ఆదేశించారు. మెడికల్ వీసా దారులకు ఈనెల 29వ తేదీ వరకూ అవకాశం ఇస్తామని, ఆ తర్వాత క్షణం కూడా ఇక్కడ ఉండటానికి వీల్లేదని కఠిన ఆదేశాలు జారీ చేశారు. అక్రమంగా తెలంగాణలో ఉండాలను కుంటే ఊరుకునేది లేదని.. జల్లెడ పట్టి బయటకు తీసుకొస్తామని హెచ్చరించారు. న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈనెల 30 వరకు అటారి వాఘ బార్డర్ ఓపెన్ ఉంటుంది. హైదరాబాద్‌లో 208 మంది పాకిస్తానీయులు ఉన్నారు. హైదరాబాద్‌లో ఉన్న పాకిస్తానీయులపై నిఘా పెట్టామని తెలిపారు. అంతకుముందు.. పాకిస్తానీయులు 48 గంటల్లో దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశించింది. ఈ మేరకు ఆయా రాష్ట్రాల్లోని ముఖ్యమంత్రులతో కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడారు. ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాక్ జాతీయులను గుర్తించి వారిని వెనక్కి పంపించే ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. తొలుత స్థానికంగా ఉంటున్న పాకిస్థానీయులను గుర్తించి ఆ సమాచారం కేంద్రానికి పంపించాలని కోరారు. అప్పుడే వారి వీసాల రద్దుకు అవకాశం ఉంటుందన్నారు. గతంలో భారత్ సార్క్ వీసా పొడిగింపు పథకం కింద చాలా మంది పాకిస్తానీయులకు భారత్‌లో పర్యటించే అవకాశాలు కల్పించారు. ఈ ప్రోగ్రామ్ కింద భారత్‌లో ఉన్న ఎవరైనా సరే 48 గంటల్లో దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది.



శుక్రవారం తమదేశానికి వెళ్తున్న పాకిస్థానీయులు అట్టారి-వాఘా సరిహద్దువద్ద తమ పాస్‌పోర్టులను చూపిస్తున్న దృశ్యం

# జేబులు నింపుకోవడానికే కాళేశ్వరం

>> కాళేశ్వరంపై అబద్ధాలతో బిఆర్ఎస్ బతకాలనుకుంటుందని ఆయన అన్నారు. నిర్మాణం చేసిన వాళ్లు చేయిం చిన వాళ్లు రైతులకు ద్రోహం చేశారని అన్నారు. బిఆర్ఎస్ రైతులకు క్షమాపణ చెప్పాలి. ఎన్డీఎస్ఏ రిపోర్ట్ అధ్యయనం చేస్తాం.ఎన్‌డిఎస్ఏను రేవంత్ రెడ్డినో, నేనో వేసిందికాదు. దేశంలో బెస్ట్ ఎక్స్ పర్ట్స్ ఎన్‌డిఎస్ఎలో ఉన్నారు. మీరు అధికారంలోఉన్నప్పుడే ఎన్‌డిఎస్ఎ వచ్చింది' అని చెప్పుకొచ్చారు. ఎన్‌డీఎస్ఎ రిపోర్టుపై అధ్యయం చేస్తా మన్నారు. వచ్చే కేబినెట్‌లో ఎన్‌డిఎస్ఏపై చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు. ఎవడి అయ్య జాగీరు అని కాళేశ్వరం కట్టారని ప్రశ్నించారు. కాళే శ్వరం రైతుల కోసంకాదు జేబులు నింపుకునేందుకు కట్టారు అంటూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర స్థాయిలో ఉత్తమ్ ధ్వజమెత్తారు.

ఎన్‌డిఎస్ఎ నిపుణులు కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు కాదని దేశంలోనే పెద్దపెద్ద సాంకేతిక అంశా లను పరిశీలించేవారని వారి నివేదికను తప్పుపట్టే స్థాయి మనది కాదని ఆయన హితవుచెప్పారు. ఇంత జరిగాక కుడా బిఆర్ఎస్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ బిఆర్ఎస్ సొంత జాగీర్ కాదని, ప్రజాధనంతో ప్రజల ప్రాణాలతో చెలగాట మాడితే చూస్తూ సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఎన్‌డిఎస్ఎ ఇచ్చిన నివేదికపై సమగ్రమైన అధ్య యనం చేసిన మీదట తదుపరి చర్యలకై మంత్రివర్గ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఆయన వెల్లడించారు. బిఆర్ఎస్ పాలనలో నిర్మిత మైన ఈ ప్రాజెక్టు రైతుల కోసం నిర్మిం చింది ఎంత మాత్రం కాదని నాటి అధికార పార్టీ నేతలు జేబులు నింపు కోవడానికే దీనిని వినియోగించుకున్నారని ఆయన ఎద్దేవాచేశారు. ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలనుగుర్తించి అందుకు బాధ్యులైనవారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటా మన్నారు. ఈ అంశంలో ఏ ఒక్కరినీ ఉపేక్షి ంచేది లేదని బాద్యులైన వారికి శిక్షలు తప్పవని ఆయన పేర్కొన్నారు.ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన రూపకల్పన,నిర్వహణా లోపాలు బయట పడినందున బిఆర్ఎస్ నేతలు తెలంగాణా రైతాంగానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.మెడిగడ్డ, సుందిళ్ళ,అన్నారం బ్యారెజ్‌లు నిరుపయోగంగా మారినా రాష్ట్రంలో దాన్యం దిగుబడి రికార్డు సృష్టిస్తుంది అంటే కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగం విషయంలో అనుసరించిన విధానాలు మాత్రమె దోహద పడ్డాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# వెనక్కు పంపాల్సిందే

>> వీడి వెళ్లాలని చెప్పింది. అయితే, ఈ వీసాల రద్దు అంతుకుముందు పాకిస్థానీ హిందువులకు జారీ చేసిన వీసాలకు వర్తించదని కేంద్రం తెలిపింది. దీంతో పలువురు పాక్ జాతీయులు అటారీ సరిహద్దు ద్వారా భారత్‌ను వీడి వెళ్లిపోతున్నారు. ఆగ్రా తాజ్‌గంజ్‌లోని తమ బంధువుల ఇంటికి ఒక నెల వీసాపై వచ్చిన పాకిస్థాన్ పౌరులను పోలీసులు తిరిగి పంపించారు. కరాచీకి చెందిన ఓ కుటుంబం మాట్లాడుతూ తమ బంధువులను కలుసుకునేందుకు 45 రోజుల వీసా గడువుపై భారత్‌కు వచ్చామని తెలిపింది. గతంలో భారత్ సార్క్ వీసా పొడిగింపు పథకం కింద చాలా మంది పాకిస్థాన్ జాతీయులకు భారత్‌లో పర్యటించే అవకాశం కల్పించారు.

ఈ పథకం కింద భారత్‌లో ఉన్న ఎవరైనా సరే 48 గంటల్లో దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. కానీ, మెడికల్ వీసాలు పొందిన వారికి మాత్రం ఏప్రిల్ 29వ తేదీ వరకు గడువు ఉంది. కాగా, పాక్ నుంచి కొత్త దరఖాస్తుదారులకు వీసా సర్వీసులను తక్షణమే నిలిపివేశామని విదేశాంగ శాఖ ఇప్పటికే వెల్లడించింది. దీంతోపాటు పాక్‌లో ఉన్న భారత జాతీయులు కూడా తిరిగి వచ్చేయాలని అడ్వైజరీ జారీ చేసింది. మరోవైపు సింధూ నది జలాల వివాదంపై తన నివాసంలో అమిత్ షా చర్చించనున్నారు. ఈ సమావేశానికి షాతో పాటు జల్‌శక్తి మంత్రి సిఆర్ పాటిల్, పలువు ఉన్నతాధికారులు హాజరు కానున్నారు. ఇప్పటికే ఈ ఒప్పందాన్ని రద్దు చేస్తున్నట్లు పాకిస్థాన్ ప్రభుత్వానికి లేఖ రాసినట్లు అధికారులు వెల్లడించారు.

**సరిహద్దుల్లో పాక్ కవ్వింపు చర్యలు**

పహల్గాంలో జరిగిన ఉగ్ర దాడితో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న వేళ సరిహద్దుల్లో దాయాది సైన్యం కవ్వింపు చర్యలకు దిగింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి మరి జమ్ముకశ్మీర్‌లోని నియంత్రణ రేఖ వెంబడి, పలు ప్రాంతాల్లో పాక్ సైన్యం కాల్పులకు తెగబడ్డాయి. ఈ దాడిని భారత్ ఆర్మీ దీటుగా బదులిచ్చినట్లు సైనిక వర్గాలు తెలిపాయి. గురువారం అర్ధరాత్రి నుంచి ఈ కాల్పులు జరుగుతున్నట్లు పేర్కొన్నాయి. అయితే ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదని, ఎవరికీ గాయాలు కాలేదని ఆర్మీ అధికారి ఒకరు వెల్లడించారు. ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. మరోవైపు, జమ్ముకశ్మీర్‌లోని బందిపొరాలో ఎన్‌కౌంటర్ జరిగింది. శుక్రవారం ఉగ్రవాదులతో జరిగిన ఎదురు కాల్పుల్లో ఇద్దరు భద్రతా సిబ్బంది గాయపడ్డారు. ఈ జిల్లాలోని కుల్నార్ బజిపొరా ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కినట్లు నిఘా వర్గాల నుంచి సమాచారం రావడం వల్ల భద్రతా సిబ్బంది సెర్చ్ ఆపరేషన్‌ను చేపట్టారు. ఈక్రమంలో జవాన్లపై ముష్కరులు కాల్పులు జరిపారు. దీంతో భద్రతా సిబ్బంది ఎదురుకాల్పులకు దిగారు. ప్రస్తుతం ఇక్కడ జమ్ముకశ్మీర్ పర్యటనకు భారత్ ఆర్మీ చీఫ్ ఉన్న సమయంలోనే ఈ ఎన్‌కౌంటర్‌జరిగింది. ఉద్రిక్తతల నేపథ్యంలో భారత సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది శుక్రవారం శ్రీనగర్, ఉధమ్‌పూర్‌లో పర్యటించనున్నారు. కశ్మీర్ లోయలోని ఆర్మీ కమాండర్లు, ఇతర భద్రతా ఏజెన్సీల ప్రతినిధులతో భేటీ కానున్నారు. ప్రస్తుతం నియంత్రణ రేఖ వెంబడి ఉన్న పరిస్థితులపై సమీక్షించనున్నారు. సరిహద్దుల వద్ద కాల్పుల విరమణ, పహల్గాం దాడి నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. పహల్గాంలో ఏప్రిల్22న పర్యటకులపై జరిపిన ఉగ్రవాదులు దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనతో భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. పాక్‌తో దౌత్య సంబంధాలకు సంబంధించి భారత్ కీలక నిర్ణయాలు తీసుకుంది. పాక్‌దౌత్యవేత్తకు సమన్లు జారీ చేయడం, సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడం, పాకిస్థాన్‌కు సంబంధించి అన్నీ వీసాలపైవేటు, అంతేకాకుండా దాయాది పౌరులను తక్షణమే భారత్ విడిచివెళ్లాలని ఆదేశించింది.

# కన్నుమూత

>> 31న భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చైర్మన్‌గా, అంతరిక్ష కమిషన్ అధ్యక్షుడిగా, భారత ప్రభుత్వ అంతరిక్ష విభాగ కార్యదర్శిగా ఏకకాలంలో నియమితులైయ్యారు. అయితే ఆ మధ్య కాలంలో సుమారు పాతికేళ్ళ పాటు అంతరిక్ష రంగ అభివృద్ధికి నూతన ఆవిష్కరణలకు కస్తూరి రంగన్ ఎంతో పరిశోధనలు చేసారు. ఉపగ్రహాల నిర్మాణం తొలిదశలో ఆయన పాత్ర ఎనలేనిది.

**ఇస్రో చైర్మన్‌గా ఖండాంతర ఖ్యాతి..**

1994 మార్చి 31న ఇస్రో చైర్మన్‌గా కస్తూరి రంగన్ బాధ్యతలు స్వీకరించారు. పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్‌ల అభివృద్ధిలో ఆయన పాత్ర ఎంతోవుంది. ఈతరహా రాకెట్‌లనిర్మాణం తరువాతనే ఇస్రోకు ఖండాంతరఖ్యాతి దక్కింది. విదేశీ ఉపగ్రహాలను అలవోకగా అంతరిక్షంలోకి చేర్చుకుని ఇస్రోకు వాణిజ్య లాభాలు ఆర్జించ డానికి కారణమయ్యారు. శ్రీహరి కోటను ఒక విధంగా డాలర్ల పంటపండించే క్షేత్రంగా అభివృద్ధిచేసారు. పిఎస్ఎల్‌వి రాకెట్‌లద్వారా ఐఆర్ ఎస్ పి2, ఐఆర్ఎస్‌పి3, ఐఆర్ఎస్ 1డితోపాటు కీలకమైన కల్పనా 1, (మెట్ సాట్) ఉపగ్రహాన్ని కస్తూరి రంగన్ ఆధ్వర్యంలోనే ప్రయోగించారు.

# రాహుల్‌కు సుప్రీం మందలింపు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:** వీడీ సావర్కర్‌పై ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను సుప్రీంకోర్టు తప్పుబట్టింది. స్వాతంత్య్ర సమరయోధుల పట్ల ఇలాగే ప్రవర్తిస్తారా అని ప్రశ్నించింది. స్వాతంత్య్ర సమరయోధుల గురించి బాధ్యతారహిత ప్రకటనలు చేయొద్దని మందలించింది. అలాగే, రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై దాఖలైన కేసులో ఆయనపై క్రిమినల్ చర్యలను అత్యున్నత న్యాయస్థానం నిలిపివేసింది. దీంతో ఆయనకు భారీ ఊరట లభించినట్లైంది. సావర్కర్‌పై గతేడాది రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై లఖ్‌నవూలోని అదనపు చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో విచారణ జరుగుతోంది. ఈ కేసులో రాహుల్ గాంధీ కోర్టు సమన్లు పంపింది. ఈ సమన్లను రద్దు చేయాలని రాహుల్ గాంధీ అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఏప్రిల్ 4న రాహుల్ అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది. దీంతో రాహుల్ గాంధీ సుప్రీంకోర్టు మెట్లు ఎక్కారు. ఈ పిటిషన్‌పై శుక్రవారం విచారణచేపట్టిన జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన ధర్మాసనం, రాహుల్ గాంధీ వ్యాఖ్యలను తప్పుబట్టింది. 2022 నవంబర్ 17న మహారాష్ట్రలోని అకోలా జిల్లాలో జరిగిన భారత్ జోడో యాత్రలో సావర్కర్‌పై రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. సావర్కర్ బ్రిటిషర్స్ సేవకుడు, వారి పెన్షనర్ అంటూ రాహుల్ గాంధీ కామెంట్స్ చేశారు. దీంతో సావర్కర్‌ను ఆయన ఉద్దేశపూర్వకంగా అవమానించారని ఆరోపిస్తూ నృపేంద్ర పాండే అనే న్యాయవాది లక్నోలో కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు ఈ కామెంట్స్‌పై జస్టిస్ దత్తా అభ్యంతరం వ్యక్తం చేశారు. వైస్రాయ్‌కు మహాత్మా గాంధీ రాసిన లేఖల్లో కూడా యువర్ ఫేత్‌ఫుల్ సర్వెంట్ అనే పదాన్ని ఉపయోగించారని, అలాగని, మహాత్మా గాంధీని బ్రిటిష్ సేవకుడు అని పిలవవచ్చా అని ప్రశ్నించారు. ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు సావర్కర్‌ను ప్రశంసిస్తూ లేఖ రాసిన విషయం మీ క్లైంట్‌కు తెలుసా అని రాహుల్ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీని జస్టిస్ దత్తా అడిగారు. సావర్కర్ ఏమైనా రాజకీయ నాయుకుడా మహారాష్ట్రకు వెళ్లి ఒక ప్రకటన చేస్తారా, అక్కడ ఆయన్ను పూజిస్తారు. ఇంకోసారి ఇలా చేయొద్దు అని జస్టిస్ దత్తా మందలించారు.

# వ్యక్తిగత హాజరునుంచి సిఎం రేవంత్‌కు మినహాయింపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, ఏప్రిల్25:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిపై నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణలో ఉన్న కేసును కొట్టివేయాలని హైకోర్టులో ఆయన పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణను జూన్ 12వ తేదీకి రాష్ట్ర హైకోర్టు వాయిదా వేసింది. ఈ క్రమంలో రేవంత్‌కు కోర్టు స్వల్ప ఊరటనిచ్చింది. నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టు విచారణకు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇస్తున్నట్లు కోర్టు తెలిపింది.

గతేడాది కొత్తగూడెంలో జరిగిన బహిరంగ సభలో నిరాధార ఆరోపణలు చేశారని బిజెపి క్రిమినల్ పిటిషన్ దాఖలు చేసింది. బిజెపి అధికారంలోకి రాగానే రిజర్వేషన్లు రద్దు చేస్తోందని రేవంత్ అన్నారు. దీంతో బిజెపికి పరువు నష్టం కలిగిందని పిటిషనర్ కాసం వెంకటేశ్వరులు పిటిషన్‌లో పేర్కొన్నారు. రేవంత్ మాట్లాడిన ఆడియో, వీడియో సాక్ష్యాలను కోర్టుకు సమర్పించారు. దీంతో కాసం వెంకటేశ్వర్లు వాంగ్మూలాన్ని ప్రజాప్రతినిధుల కోర్టు నమోదు చేసింది. అయితే ఈ కేసును కొట్టివేయాలని హైకోర్టులో రేవంత్ పిటిషన్ దాఖలు చేశారు.

# కామన్ ఎంట్రన్స్‌ల లీకేజీలు!

>> టెన్షన్‌తో తాము పరీక్షల్లో సక్సెస్ కాలేమోమోనని ఒత్తిడితో తనువు చాలిస్తున్నారు. కొందరైతే కోచింగ్ తీసుకుంటున్న సమయంలోనే ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. లీకేజీ కేసుల్లో ముగింపు ఉండటం లేదు. పైగా సిలబస్‌లో లేని ప్రశ్నలను తయారు చేసిన వారిపైనా.. అలాగే ప్రశ్నల్లో తప్పులను ఇచ్చిన వారిపై కఠినమైన చర్యలు ఉండటం లేదు. దీంతో కామన్ ఎంట్రన్స్ పరీక్షల్లో లీకేజీలు, ఔట్ ఆఫ్ సిలబస్ ప్రశ్నలు రావడం, పరీక్షల్లో తప్పులు రావడం కామన్‌గా మారిపోయింది. వృత్తి విద్య కోర్సులైన ఇంజనీరింగ్, మెడికల్ వంటి వాటిల్లో ప్రవేశాలకు గత కొన్ని సంవత్సరాలుగా జాతీయస్థాయిలో ప్రవేశ పరీక్షలను నిర్వహిస్తున్నారు. ఇంజనీరింగ్, వైద్య విద్యలో ప్రవేశాల కోసం గతంలో రాష్ట్రాలు ప్రవేశ పరీక్షలను నిర్వహించుకుని.. అవే అడ్మిషన్లను చేపట్టేవి. అయితే కొన్నిచోట్ల జరిగిన లీకేజీల కారణంతోపాటు ఇతర కారణాల నేపథ్యంలో ఇంజనీరింగ్‌లోని బిటెక్ కోర్సుల్లో ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీల్లో ప్రవేశాల కోసం జాతీయ స్థాయిలో పోటీ పరీక్షలను నిర్వహించేందుకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఏ)ని జాతీయ స్థాయిలో ఏర్పాటు చేసింది కేంద్ర ప్రభుత్వం. జాతీయ పరీక్షా నిర్వహణ సంస్థ(ఎన్‌టిఏ) అనేది కేంద్ర మంత్రుల మండలిచే ఆమోదించబడిన ఒక భారతీయ ప్రభుత్వ సంస్థ. ఇది విద్యా సంస్థల ప్రవేశ పరీక్షలను నిర్వహించడానికి నవంబర్ 2017లో స్థాపించారు. ఎన్‌టిఏ సంస్థనే ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం జాతీయ స్థాయిలో జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్(జెఇఇ) మెయిన్‌ను నిర్వహిస్తూ వస్తోంది. ఇక దేశంలోని ఐఐటిల్లో బిటెక్ కోర్సుల్లో అడ్మిషన్ల కోసం ఏదో ఒక ఐఐటి సంస్థ జెఇఇ అడ్వాన్స్‌డ్‌ను నిర్వహిస్తోంది. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో అడ్మిషన్ల కోసం జాతీయ స్థాయిలో నేషనల్ ఎలిజిబిలిటి కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్)ను ఎన్‌టిఏనే నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో ఇటు ఇంజనీరింగ్‌తోపాటు అటు మెడికల్ సీట్లను సాధించడానికి విద్యార్థులు శాయశక్తుల ప్రయత్నాలు చేస్తుంటారు. కొందరు విద్యార్థులు అయితే ఏకంగా జేఈఈ అడ్వాన్స్‌డ్, నీట్ కోసం లాంగ్ టర్మ్‌గా ఏడాది, రేండేళ్ల పాటు నిరంతరాయమైన కోచింగ్‌ను తీసుకుంటున్నారు. నీట్, జేఈఈ కోచింగ్‌కి లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్న నేపథ్యంలో దేశంలోని పలు నగరాల్లో ఇందుకోసం కోచింగ్ సెంటర్లు ఏర్పడ్డాయి. ప్రధానంగా రాజస్థాన్‌లోని కోటా నగరంలో విపరీతంగా కోచింగ్ సెంటర్లు ఏర్పాటయ్యాయి. వాటిలో వేలాది మంది విద్యార్థులు నీట్, జేఈఈకి కోచింగ్ తీసుకుంటున్నారు. వారితోపాటు తెలంగాణలోని హైదరాబాద్, ఏపిలోని విజయవాడ, విశాఖ, నెల్లూరు నగరాల్లోనూ కోచింగ్ సెంటర్లు కొనసాగుతున్నాయి. ముంబయి, బెంగళూరు, చెన్నై, కోల్‌కతా నగరాల్లోనూ కోచింగ్ సెంటర్లు కొనసాగుతున్నాయి.

ఇంజనీరింగ్‌తోపాటు మెడికల్ సీట్ల సాధన కోసం నిర్వహించే నీట్, జెఇఇ పరీక్షల ప్రశ్నాపత్రాలు లీకేజీ అవుతున్నాయి. దీంతో ప్రశ్నాపత్రాలు లభించిన వారికి ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీల్లో సీట్లు వస్తున్నాయి. అయితే లీకేజీలు జరిగినట్టు బహిరంగంగా తేలితేనే పరీక్షలను రద్దు చేస్తున్నారు తప్ప.. ఏదో కొందరికే ప్రశ్నాపత్రాల్లోని ప్రశ్నలు లీకైతే ఆ పరీక్షలను రద్దు చేయడం లేదు. గత ఏడాది నిర్వహించిన నీట్-2024లో ప్రశ్నాపత్రం లీకేజీ అయినట్టు గుర్తించిన కేంద్రం సిబిఐ కేసు నమోదు చేసింది. గత ఏడాది మే 5న నీట్-2024 పరీక్షను నిర్వహించగా ప్రశ్నాపత్రం లీకేజ్ అయిందని కొందరు విద్యార్థులు ఆరోపించారు. అయితే ఆ ఆరోపణలను ఎన్‌టిఏ ఖండించింది. తరువాత బీహార్‌లో 13 మందిని నీట్ కేసులో అరెస్టు చేసి వారిపై కేసు నమోదు చేశారు. వారిలో నలుగురు పరీక్షకు హాజరైన విద్యార్థులు సైతం ఉన్నారు. దీంతో కొందరు విద్యార్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో.. సిబిఐ విచారణ చేపట్టింది. సిబిఐ విచారణలో ప్రశ్నాపత్రం పరీక్షకు ముందు రోజు లీకైందని 155 మంది విద్యార్థులు లబ్ధి పొందినట్టు విచారణలో తేలినట్టు సిబిఐ సుప్రీంకోర్టుకి తెలిపింది. తరువాత ఒక సెంటర్‌లో ఎక్కువ మందికి 718, 719 మార్కులు రావడంతో.. దానిపై సైతం కొందరు విద్యార్థులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో సుప్రీంకోర్టు తీర్పు మేరకు 1563 మందికి మాత్రమే తిరిగి నీట్ పరీక్షను నిర్వహించారు. ఇప్పటికీ కేసు కొనసాగుతూనే ఉంది.

**ఎంసెట్‌లో లీకేజీలు..**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇంజనీరింగ్, మెడికల్ సీట్ల భర్తీ కోసం ఇంజనీరింగ్ అండ్ మెడికల్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్(ఎంసెట్)గా నిర్వహించే వారు. ఎంసెట్ నిర్వహించిన సందర్భాల్లో కూడా పలుసార్లు లీకేజీలు అయ్యాయి. 1996లో ఎంసెట్ పేపర్ లీకేజ్ అయినతరువాతనుంచి ఎంసెట్ నిర్వహణను జేఎన్‌టియు కూకట్‌పల్లికి అప్పగించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎంసెట్‌ను జేఎన్‌టియూనే నిర్వహిస్తూ వస్తోంది.

ఎంసెట్ పరీక్షల్లో పలుసందర్భాల్లో లీకేజీలు జరిగాయి. అయితే లీకేజీలు జరిగిన కేసులు పూర్తయినట్టు వెలుగు చూడటం లేదు. పలుసందర్భాల్లో లీకేజీలు అయినప్పటికీ లీకేజీకి బాధ్యులైన వారిపై సీరియస్ యాక్షన్ తీసుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. లీకేజీకి పాల్పడిన వారు జైలుకెళ్లివస్తూ.. తిరిగి అదేచేస్తున్న ఘటనలు బయటపడు తున్నాయి. తమ అవసరాల కోసం, డబ్బు కోసం పేపర్ లీకేజీలకు పాల్పడు తుంటే ఎంతో కష్టపడి చదివిన విద్యార్థులు పలుసార్లు పరీక్షలను రాయాల్సి వస్తోంది. దీంతో తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. కొన్ని సందర్భాల్లో సిలబస్‌లో లేని ప్రశ్నలను ఇవ్వడంతో.. ఆ ప్రశ్నలకి సమాధానాలు రాయని వారికి అదనంగా మార్కులను ఇవ్వడంతో.. బాగా చదివిన వారికి.. సాధారణంగా చదివిన వారికి తేడా లేకుండా పోతుంది. పేపర్ లీకేజీలు, సిలబస్‌లో లేని ప్రశ్నలు, తప్పుడు ప్రశ్నల మూలంగా విద్యార్థులు నష్టపోతున్నారు. వీటన్నింటి మూలంగా విద్యార్థులు కొందరు ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అలాగే నీట్, జెఇఇలో అర్హత సాధించలేక పోయామనే ఆత్మన్యూ నతతో విద్యార్థులు తనవు చాలిస్తున్నారు.

పరీక్షలు రాసే దానికంటే ముందే కోచింగ్ కోసం చేరిన తరువాత కూడా విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితులు నెలకొంటున్నాయి. గత ఏడాది 2024లో కేవలం రాజస్థాన్‌లోని కోటా నగరంలోనే సుమారు 26 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నట్టు పోలీసుల లెక్కలు చెబుతున్నాయి. పోటీ పరీక్షల్లో సిలబస్‌లోలేని ప్రశ్నలు ఇచ్చిన వారిపై ఎలాంటి చర్యలు ఉండటం లేదని విద్యార్థులు విమర్శిస్తున్నారు. అలాగే తప్పుడు ప్రశ్నలు ఇచ్చిన వారిపై సైతం పరీక్షలను నిర్వహిస్తున్న వారు ఎటువంటి కఠినమైన చర్యలను తీసుకోవడం లేదని విమర్శలున్నాయి.

అందుకే మళ్లీ మళ్లీ ప్రశ్నల్లో తప్పులు దొర్లుతూనే ఉన్నాయని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. అయితే ఇప్పుడు ఎంసెట్‌లో మెడికల్ సీట్ల అడ్మిషన్లను నిర్వహించక పోతుండటంతో ఎంసెట్ పేరును కాస్త ఇంజనీరింగ్ అగ్రికల్చర్ ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్(ఇఎపి సెట్)గా రెండు తెలుగు రాష్ట్రాల్లో నిర్వహిస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 26-04-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
కృ.త్రయోదశి ఉ.8.26, చతుర్దశి తె.4.49
ఉత్తరభాద్ర ఉ.6.27, రేవతి రా.3.38
వర్జ్యం సా.5.36-రా.8.25
దు.తె.5.46-ఉ.7.25
శుభసమయం : ఉ.5.40-6.10
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**వృషభం :** ఉద్యోగాలలో గందరగోళం ఏర్పడిన అధిగమిస్తారు. శ్రమ తప్పదు. ఆలయ దర్శనాలు.

**మిథునం:** పనులు చకచకా సాగుతాయి. విందు, వినోదాలు, శుభకార్యాలలో చురుకుగా పొల్గొంటారు.

**కర్కాటకం:** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. భూ వివాదాలు తీరి మాతన ఒప్పందాలు కుదురుతాయి.

**సింహం:** దూరప్రాంతాల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. వృత్తి వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

**కన్య :** ఉద్యోగాలలో మరింత ఉత్సాహం పొందుతారు. నూతన వ్యక్తులు పరిచయమై సాయం అందిస్తారు.

**తుల :** బంధువుల నుండి శుభవార్తలు అందుకుంటారు. స్థిరాస్తి వివాదాలు కొలిక్కి వస్తాయి. ఆకస్మిక ధనలాభం పొందుతారు.

**వృశ్చికం:** సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

**ధనుస్సు:** ఉద్యోగాలలో అదనపు బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. పనుల్లో అవాంతరాలు.

**మకరం:** సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**కుంభం:** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. శ్రమ తప్పదు. దైవ దర్శనాలు చేసుకుంటారు.

**మీనం :** ఉద్యోగాలలో ఒత్తిడులు పెరిగినా అధిగమించి ముందుకు సాగుతారు. ఋణ బాధలు తప్పవు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# భారత్ సమ్మిట్‌తో దిశానిర్దేశం

>> తర్వాత ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఆర్థిక రాజకీయ సామాజిక అసమానతలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో అహింస సత్యం సామాజిక న్యాయం అనే మూడు ప్రాథమిక మూల సిద్ధాంతాలతో మరోసారి ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ భారత్ సమ్మిట్ ద్వారా దిశా నిర్దేశం చేస్తున్నదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతాల ఆధారంగా భారత్ సమ్మిట్ జరుగుతున్నదని, ఈ సమ్మిట్‌లో శాంతి కాముకులు, ప్రపంచ న్యాయం కోరుకునేవారు (గ్లోబల్ జస్టిస్) ప్రోగ్రెసివ్ ఆలోచనలు కలిగిన వారు 8 ప్యానెల్స్‌గా చర్చల్లో పాల్గొన్నారని తెలిపారు. 100 దేశాల నుంచి హాజరైన ప్రతినిధులు లింగ న్యాయం, ఫెమినిస్ట్ ఫ్యూచర్, ఫ్యాక్ట్ వర్సెస్ ఫిక్షన్, కౌంటరింగ్ డిస్ ఇన్ఫర్మేషన్, యూత్ అండ్ పాలిటిక్స్ ఆఫ్ టుమారో, షేపింగ్ న్యూ మల్టీ ల్యాటరీజం వంటి అంశాలపై లోతుగా చర్చలు చేశారని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా హైదరాబాదులో నిర్వహించే భారత్ సమ్మిట్ కార్యక్రమం చారిత్రాత్మకమైన సమ్మిట్‌గా నిలిచిపోతుందని అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమం గురించి భారత్ సమ్మిట్ ద్వారా ప్రపంచానికి చాటి చెప్పామన్నారు.సామాజిక న్యాయం,అభివృద్ధిని మేళవించి కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతాలను ఏ విధంగా ముందుకు తీసుకుపోతున్నామో ప్రపంచ ప్రతినిధులకు వివరించామని వెల్లడించారు. క్లీన్ అండ్ గ్రీన్ న్యూ ఎనర్జీ పాలసీ ద్వారా 2035 నాటికి 40 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి, రీజినల్ రింగ్ రోడ్ ఔటర్ రింగ్ రోడ్డు మధ్య ఏర్పాటు చేస్తున్న క్లస్టర్స్, ఫ్యూచర్ సిటీ, మూసి పునర్జీవం, నాలెడ్జ్ ఐటీ సెంటర్, ఇందిరా గిరిజన వికాసం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు, రాజీవ్ యువ వికాసం తదితర పథకాల గురించి భారత్ సమ్మిట్ హాజరైన ప్రతినిధులకు వివరించామని చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి అమలు చేస్తున్న సంక్షేమం పట్ల ప్రతినిధులు సంతోషాన్ని వ్యక్తం చేశారని వెల్లడించారు. దేశానికే మోడల్ గా నిలవబోతున్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ఈ సందర్భంగా ప్రతినిధులను కోరినట్లు చెప్పారు. అదేవిధంగా లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తీసుకున్న గ్లోబల్ జస్టిస్ నిర్ణయాన్ని ముందుకు తీసుకెళ్లే క్రమంలో తెలంగాణ ప్రభుత్వం చేసిన ప్రయత్నాన్ని ఈ సమ్మిట్ కు హాజరైన ప్రతినిధులు స్వాగతించి, అభినందించారని వెల్లడించారు,జమ్మూ కాశ్మీర్ పెహల్గామ్‌లో ఉగ్రవాదులు జరిపిన కాల్పులకు నిరసనగా, బాధితులకు సంఘీభావంగా కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించాలని ఎఐసిసి ఇచ్చిన పిలుపుమేరకు హైదరాబాదులో పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరా గాంధీ విగ్రహం వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ నిర్వహించే కొవ్వొత్తుల ర్యాలీలో స్వచ్ఛందంగా పాల్గొంటామని భారత్ సమ్మిట్‌కు హాజరైన ప్రతినిధులు తెలిపారని ఈ సందర్భంగా చెప్పారు. టెర్రరిజానికి వ్యతిరేకంగా దేశం కోసం అందరం ఒక్కటై నిలబడదామని పిలుపునిచ్చారు. శాంతి, అహింసా మార్గంలో గ్లోబల్ జస్టిస్ కోసం కాంగ్రెస్‌తో కలిసి రావాలని కోరారు.

# కంచి కామకోటి 71వ పీఠాధిపతిగా గణేష్‌శర్మ నియామకం

హైదరాబాద్, ఏప్రిల్ 25,ప్రభాతవార్త: శ్రీ కంచి కామ పీఠం 71వ పీఠాధిపతిగా శ్రీ దుడ్డు సత్య వెంకట సూర్య సుబ్రహ్మణ్యశర్మను నియమిస్తూ ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. తమిళనాడులోని కాంచీపురంలో ఉన్న కంచి కామకోటి పీఠం 2025 ఆచార్యుడికి 2025 ఏప్రిల్ 30న పవిత్రమైన అక్షయ తృతీయకి రోజున మఠంలో సన్యాస స్వీకారం, అభిషేక కార్యక్రమం నిర్వహించడం ద్వారా అభిషేకం నిర్వహించనున్నట్లు కంచి కామకోటి పీఠం వెల్లడించింది.శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు పూజ్యశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి శంకరాచార్య స్వామిలు శ్రీ గణేశ శర్మ ద్రవిడ్ సన్యాస దీక్ష అనుగ్రహిస్తారని పేర్కొంది. పీఠం ప్రకటనతో శతాబ్దాల చరిత్ర ఉన్న శ్రీ కాంచి కామకోటి పీఠానికి నూతన అధిపతిగా తెలుగు యువకుడి నియామకం దక్షిణాది రాష్ట్రాలకే గర్వకారణంగా నిలిచింది.తూర్పుగోదావరి జిల్లా అన్నవరానికి చెందిన బెళ్ళమూడి సూర్యనారాయణ దత్తపుత్రుడు, దుడ్డు ధన్వంతరి కుమారుడు దుడ్డు సత్య వెంకట సూర్య సుబ్రహ్మణ్య గణేశ శర్మ. ఈయన అన్నవరంలో జన్మించారు. తన బాల్యంలోనే తండ్రి దగ్గర ప్రాథమిక విద్యాభ్యాసాన్ని చేపట్టి, సంస్కారబద్ధమైన జీవనవిధానాన్ని అలవర్చుకున్నారు. అనంతరం తిరుపతిలోని ప్రముఖ వేద పాఠశాలలో ప్రవేశించి, రుగ్వేదం సహా యజుర్వేదం, సామవేదం, షడంగాలు, దశోపనిషత్తులు తదితర ప్రాచీన వేదసాహిత్యాలను సంపూర్ణంగా అభ్యసించారు. మేనమామ వంటు వద్ద కూడా వేదాభ్యాసాన్ని కొనసాగించారు. ఆయనకు ఒక అక్క ఉన్నారు. ఆమె వైద్యవృత్తిలో సేవలందిస్తున్నారు. గణేష్‌ను అందరూ ఇంట్లో అందరూ అజయ్ గా పిలుస్తుంటారు. 2006 లో వేదాధ్యయనంలో ప్రవేశించినప్పటి నుంచి శ్రీ కాంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు పూజ్యశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి శంకరాచార్య స్వామివారి ఆశీస్సులు, మార్గదర్శనంలో గణేశ శర్మ నడుచుకుంటున్నారు. తెలంగాణలోని బాసర సరస్వతి దేవస్థానంలో ఆయన వేదపండితుడిగా సేవలు అందించారు.

**సన్యాస దీక్ష కార్యక్రమం**

దుడ్డు గణేశ శర్మ ద్రావిడికి శ్రీ కాంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు పూజ్యశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి శంకరాచార్య స్వామి ఆశీర్వచనాలతో సన్యాస దీక్షా కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ పావన సంఘటన అక్షయ తృతీయ రోజున అంటే 2025 ఏప్రిల్ 30న కాంచీపురంలోని శ్రీ శంకర మఠం వద్ద ఘనంగా జరుగు తుంది. ఈ కార్యక్రమానికి ఆయన బంధు మిత్రులను ఆహ్వానించారు. ఈ ఆహ్వానం అందుకున్న వారిలో వేద పండితులు అనిల్ శాస్త్రి తదితరులు ఉన్నారు. ఈ మహత్తర కార్యక్రమం జగద్గురు ఆది శంకరాచార్యుల 2534వ జయంతి మహోత్సవాలను (మే 2,2025) పురస్కరించుకొని జరుగుతోంది. ఆదిశంకరులు క్రీస్తుపూర్వం 482 సంవత్సరంలో కాంచీపురంలో స్థాపించిన శ్రీ కాంచి కామకోటి పీఠానికి ఇది గొప్ప



చారిత్రక నేపథ్యం ఉ ఉంది. పురావస్తు ఆధారాల ప్రకారం ఈ మఠం 2500 సంవత్సరాల క్రితం నాటిదని తెలుస్తుంది. మఠం సంప్రదాయం ప్రకారం 25 ఏళ్ల లోపు వయసు ఉన్న వారికి మాత్రమే పీఠాదిపతికి అర్హులు. జయేంద్ర సరస్వతి, విజయేంద్ర సరస్వతి కూడా యుక్తవయసులోనే మఠం బాధ్యతలు చేపట్టిన వారే. 42 సంవత్సరాల క్రితం 1983 మే 29న 14 ఏళ్ల వయస్సున్న శంకర నారాయణన్ విజయేంద్ర సరస్వతి పేరుతో మఠం 70వ పీఠాదిపతిగా బాధ్యతలు చేపట్టారు. ఆయన తర్వాత 2018లో జయేంద్ర సరస్వతి ఆ బాధ్యతలను స్వీకరించి మఠం వ్యవహారాలను చూసుకున్న సంగతి తెలిసిందే.

## పత్తి కొనుగోళ్లపై విజిలెన్స్ విచారణ

### వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త: పత్తి కొనుగోళ్ల అవకతవకలపై విజిలెన్స్ విచారణను త్వరగా పూర్తిచేయాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆదేశించారు. మార్కెట్లలో జరిగే ఎలాంటి అవకతవకలను ఉపేక్షించేది లేదన్నారు. రైతులకు నష్టం కలిగేవిధంగా ఎవరూ నడుచుకున్నా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈమేరకు శుక్రవారం హైదరా బాద్‌లో పత్తి కొనుగోళ్ల అక్రమాలపై స్పందించిన ఆయన వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులతో సమావేశమయ్యారు. ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని వ్యవసాయ మార్కెట్లలో విజిలెన్స్ విచారణ చేపడు తున్నారని ఈ సందర్భంగా అన్నారు. విజిలెన్స్ ఇచ్చే విచారణ నివేదిక ఆధారంగా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో విజిలెన్స్ విచారణను వేగంగా పూర్తి చేసి, రిపోర్టును త్వర తగతిన సమర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలోని ప్రతి మార్కెటింగ్ సెక్రటరీ మరియు జిల్లా మార్కెటింగ్ అధికారుల నుండి వివరణ తెప్పించుకోవాలన్నారు.

## ఉగ్రదాడికి మద్దతుగా పోస్ట్.. వ్యక్తి అరెస్ట్

### కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలింపు

వరంగల్ క్రైం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త : జమ్మూకశ్మీర్ రాష్ట్రంలోని పహల్గాం ప్రాం తంలో జరిగిన టెర్రరిస్ట్ మరణకాండకు నిరసనగా బుధవారం వరంగల్ తూర్పు నియోజకవర్గం బిజెపి ఆధ్వర్యంలో కొవ్వొత్తి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ నిరసనను వ్యతిరేకిస్తూ ఉగ్రదాడికి మద్దతుగా సోషల్ మీడియా వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేసిన మహమ్మద్ ఇమ్రాన్ అనే వ్యక్తిపై వరంగల్ డివిజన్ మట్టెవాడ పోలీసులు 196, 353/1, 351/4 భారతీయ న్యాయ సేవా సమితి 2008 ప్రకారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .. వరంగల్ తూర్పు ఎల్బీనగర్ ప్రాంతానికి చెందిన మహమ్మద్ ఇమ్రాన్ బీజేపీ నాయకులు భాశెట్టి సాయితరుణ్ సోషల్ మీడియాలో చేసిన పోస్టును వ్యతిరే కిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేస్తూ బెదరింపులకు పాల్పడ్డాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి నిందితుణ్ణి అరెస్టుచేసి రిమాండ్‌కు పంపినట్లు పోలీసులు తెలిపారు.



మహమ్మద్ ఇమ్రాన్

## చాకలి ఐలమ్మ వర్సిటీలో కనీస సౌకర్యాలు కల్పించాలి

### బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయనాయుడు

హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త: హైదరాబాదు కోఠీలోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయకుండా విద్యార్థులను ఇబ్బందుల పాలు చేస్తున్న అధికారులపై తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని గురువారంనాడు 10 గంటల నుంచి స్టూడెంట్స్ బైఠాయించి ఆందోళన చేస్తున్న ఎవరుకూడ అటు వైపు కన్నెత్తి కూడా చూడకపోవడం బాధాకరమన్నారు. హాస్టల్లో కనీసం మంచినీటి వసతి, మరుగుదొడ్ల ఏర్పాటు చేయాలనే సోది కూడా ఈ ప్రభుత్వానికి లేకపోవడం అత్యంత బాధాకరమైన విషయమన్నారు. ఒకవైపు సౌకర్యాల లేమి, మరోవైపు పాములు, ఎలుకల బెడదతో విద్యార్థినులు దయనీయమైన పరిస్థితుల్లో ఉండటం ఆందోళనకరమన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని ఊక దంపుడు ఉపన్యాసాలు ఇవ్వడం సరి కాదని, భావి భారత నిర్మాణానికి దశా దిశా చేసే దిక్సూచికలైన విద్యార్థుల సమస్యల పట్ల తక్షణమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి.. చాకలి ఐలమ్మ యూనివర్సిటీని సందర్శించి వారి కష్టాలను ప్రత్యక్షంగా పరిశీలించి వారి సమస్యలను పరిష్కారించాలని డిమాండ్ చేశారు.

## ఎస్సీ స్టడీ సర్కిల్‌కు చెందిన ఇద్దరు సివిల్ సర్వీస్‌కు ఎంపిక

హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త: తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్‌లో శిక్షణ పొందిన అభ్యర్థుల్లో ఇద్దరు సివిల్ సర్వీసెస్‌కు ఎంపికయ్యారు. ఈ మేరకు ఈ విషయాన్ని ఎస్సీ అభివృద్ధి శాఖ కమిషనర్ క్షితిజ ఒక ప్రకటనలో తెలిపారు. యుపిఎస్సీ ప్రకటించిన సివిల్స్ సర్వీసెస్ పరీక్షల్లో గోకమల్ల ఆంజనేయులు (934 మార్కులు), రాంటెంకి సుధాకర్ (949 మార్కులు) సాధించారని, వీరు ఇద్దరు ఐఆర్ఎస్ పొందే అవకాశం ఉందన్నారు. అదే విధంగా ఇటీవల తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించిన గ్రూప్1 ఫలితాల్లో తమ స్టడీ సర్కిల్ విద్యార్థులు జనరల్ స్టేట్ ర్యాంకుల్లో సత్తా చాటి అగ్రస్థానంలో నిలిచారని తెలిపారు. బి. వనజ (38వ ర్యాంక్) ఆర్. మేరీగోల్డ్ (56వ ర్యాంక్), ఎం. రవి తేజ (66వ ర్యాంక్), కిషన్ పటేల్ (72వ ర్యాంక్), ఈ రాకేశ్ (78వ ర్యాంక్) బీ. శ్రావణ్ (84వ ర్యాంక్), డి. ప్రవీణ్ (105వ ర్యాంక్), అలాగే రాష్ట్ర ర్యాంకులలో ఎస్సీ కేటగిరిలో 2వ, 3వ, 4వ, 10వ ర్యాంకు సాధించారని తెలిపారు. అలాగే ఎస్టీ కేటగిరిలో 2వ ర్యాంకు, బీసీ డీ కేటగిరిలో 10 వ ర్యాంకు సాధించారన్నారు. మొత్తం మీద దాదాపు 35 నుండి 40 మంది స్టడీ సర్కిల్విద్యార్థులకు గ్రూప్ 1లో ఎంపికయ్యే అవకాశం ఉందని తెలిపారు.



## వీరబల్లిలో 8 మంది స్మగ్లర్లు అరెస్టు

### 12 ఎర్రచందనం దుంగలు, మోటారుబైక్ స్వాధీనం

రాయచోటి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త: అన్నమయ్య జిల్లా వీరబల్లి అటవీ పరిధిలో 8 మంది ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్టుచేసి వారి నుంచి 12 ఎర్రచందనం దుంగలతోపాటు మోటారు సైకిల్‌ను టాస్క్‌ఫోర్స్ పోలీసులు శుక్రవారం స్వాదీ. నం చేసుకున్నారు. ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్‌ఫోర్స్ (ఆర్ఎస్ ఏఎస్టీఎఫ్) హెడ్ ఎల్.సుబ్బారాయుడు ఆదేశాల మేరకు, టాస్క్‌ఫోర్స్ ఎస్పీ పి శ్రీనివాస్ ఆధ్వర్యంలో డిఎస్పీ జి.బాలిరెడ్డి మార్గనిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్‌కు చెందిన ఆర్ఎస్ ఐ విశ్వనాథ్ టీమ్ స్థానిక ఎఫ్బీఓ అనిల్ కుమార్‌తో కలసి గురువారం నుంచి అన్నమయ్య జిల్లా వీరబల్లి అటవీ ప్రాం తంలో కూంబింగ్ చేపట్టారు. శుక్రవారం ఉదయం క్వారీ పాయింట్ వద్ద కొంత మంది వ్యక్తులు, మోటారుసైకిల్‌తో కనిపించారు. వారిని పోలీసులు సమీపిం చేసరికి వాళ్లు పారిపోవడానికి ప్రయత్నించారు. దీంతో అప్రమత్తమైన టాస్క్ ఫోర్స్ పోలీసులు వారిని చుట్టుముట్టి పటు ్టకున్నారు. చుట్టుపక్కల వెతకగా సమీపంలోని 12 ఎర్రచందనం దుంగలు లభించాయి. పట్టిబడిన వారిని తమిళనాడుకు చెందినవారుగా గుర్తించారు. వారిని తిరుపతి టాస్క్‌ఫోర్స్ పోలీ సుస్టేషన్‌కు తరలించగా వారిని డిఎస్పీలు శ్రీనివాసులురెడ్డి, షరీఫ్ విచా రించారు. ఎస్ఐ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పంచాయతీ పాలన పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి సీతక్క

హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త: తెలంగాణ సచివాలయంలో గ్రామ పం చాయతీ పాలన పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి సీతక్క రైల్వే రిటైర్డ్ అధికారి కె.వి. రావు రచించిన గ్రామ పంచాయతీ పాలన పుస్తకాన్ని పంచా యతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క సచివా లయంలోని తన చాంబర్లో శుక్రవారం ఆవి ష్కరిం చారు. భారత దేశంలో పంచాయతీరాజ్ చరిత్ర మొదల ుకొని తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం, గ్రామ సభలు, సర్పంచ్, ఉప సర్పంచ్ ఎన్నికలు, అర్హతలు, సర్పంచ్, సెక్రెటరీ నిధులు విధులు, గ్రామపంచాయతీలో పన్నులు నిధుల వినియోగం, గ్రామ పంచాయతీ ట్రిబ్యు నల్, గ్రామ ప్రగతి ప్రణాళికలు.. ఇలా సమగ్ర విషయాలను క్రోడీకరించి పుస్తకాన్ని రూపొం దించిన రచయిత కె.వి.రావును ఈ సందర్భంగా మంత్రి సీతక్క అభినందించారు. గ్రామ పంచాయతీ పాలన పై అవగాహన పెంచుకు నేందుకు ఈ పుస్తకం ఎంతగానో దోహద పడుతుం దన్నారు. భారత రాజ్యాంగం 75వ వార్షికోత్సవం జరుపు కుంటున్న వేల, స్థానిక ఎన్నికల కి తెలంగాణ సమాయత్త మవుతున్న సమయంలో ఇలాంటి పుస్తకం రావడం ఎంతో ఉపయోగకరమన్నారు.



## మంత్రి పేరిట వసూళ్లు.. ఇద్దరు అరెస్ట్

### అధికారాన్ని దుర్వినియోగపరిస్తే కఠిన చర్యలే: మంత్రి పొంగులేటి

హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త: రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీని వాసరెడ్డి పర్సనల్ అసిస్టెంట్ (పిఎ)లమని చెప్పి అమాయకులను మోసగి స్తున్న ఇద్దరు వ్యక్తులను నాగోల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన బుస్సా వెంకటరెడ్డి (34), మచ్చ సురేష్ (30) హైదరాబాద్ నాగోల్‌లో నివాసముంటున్నారు. వీరు మంత్రిగారి పిఎల మంటూ రెవెన్యూ అధికారులు, పోలీసులకు ఫోన్లుచేసి వసూళ్లకు పాల్పడు తున్నారు. ఈ విష యాన్ని మంత్రిగారి దృష్టికి వచ్చిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరిపిన పోలీసులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఇద్దరిని అరెస్ట్ చేశారు. ఇక నుండి తన పిఎలమంటూ ఎవ రైనా ఫోన్ చేస్తే, ఎలాంటి చిన్న అనుమానం కలిగినా సచివాలయంలోని తన కార్యాలయం 04023451072 /04023451073 నెంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రజలకు సూచిం చారు. ఎవరైనా ఇలా అధికారాన్ని దుర్వినియోగపరిస్తే కఠిన చర్యలు తప్ప వని హెచ్చరించారు.

## మొదటి రోజు ఒయు పిహెచ్‌డి ఎంట్రన్స్ పరీక్షలకు 81 శాతం హాజరు

హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త: రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనూ ప్రత్యేకమైన గుర్తింపు ఉన్న ఉస్మానియా విశ్వవిద్యాలయంలో వివిధ సబ్జెక్టుల్లో పిహెచ్‌డి అడ్మిషన్ల కోసం శుక్రవారం జరిగిన పరీక్షలకు 81.43 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. మొదటి రోజు 17 సబ్జెక్టులకు సంబంధించి పరీక్షలు జరుగగా అందుకోసం 3448 మంది దరఖాస్తు చేసుకుంటే వారిలో 2808 మంది పరీక్షలకు హాజరైనట్టు ఉస్మానియా యూనివర్సిటీ అడ్మిషన్స్ డైరక్టర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27 వరకు ప్రవేశ పరీక్షలను నిర్వహించనున్నారు. ప్రతి రోజూ మూడు సెషన్‌లలో నిర్వహించనున్నటు తెలిపారు. మొత్తం 49 సబ్జెక్టుల్లో పిహెచ్‌డి అడ్మిషన్లను తీసుకోనున్నట్టు తెలిపారు. పిహెచ్‌డి అడ్మిషన్ల కోసం 9747 మంది దరఖాస్తు చేసుకున్నట్టు తెలిపారు. కంప్యూటర్ బేస్డ్ విధానం(సబిటి)లో పరీక్షలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మూడు సెషన్‌లలో భాగంగా ఉదయం సెషన్ 9.30 గంటల నుంచి 11 గంటల వరకు.. రెండో సెషన్ మధ్యాహ్నం 12.30 గంటగల నుంచి 2 గంటల వరకు.. మూడో సెషన్‌ను మధ్యాహ్నం 3.30 గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహించనున్నారు.

## రేపు మోడల్ స్కూల్ ప్రవేశపరీక్ష

### 40,332 మంది దరఖాస్తు

హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త: రాష్ట్రంలోని మోడల్ స్కూల్స్‌లో అడ్మిషన్ల కోసం నిర్వహించే .. మోడల్ స్కూల్ అడ్మిషన్ టెస్ట్-2025ని రేపు (ఆదివారం) నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన హాల్ టికెట్లను సోమవారం నుంచే విద్యార్థులుకి అందుబాటులోకి తెచ్చినట్టు అధికారులు తెలిపారు. మోడల్ స్కూల్స్‌లో 2025-26 విద్యా సంవత్సరంలో 6వ తరగతిలో చేరే వారికి ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షను నిర్వహించనున్నారు. ఇందుకోసం 23,945 మంది దరఖాస్తు చేసుకున్నట్టు మోడల్ స్కూల్స్ అడిషనల్ డైరక్టర్ శ్రీనివాసాచారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే 7 నుంచి 10వ తరగతి వరకు మిగిలిన సీట్లలో ప్రవేశాల కోసం 27న మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పరీక్షను నిర్వహించనున్నట్టు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని మోడల్ స్కూల్స్‌లోనూ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులందరూ పరీక్షకు హాజరు కావాలని సూచించారు. 7వ తరగతిలో అడ్మిషన్ల కోసం 6793 మంది, 8వ తరగతిలో అడ్మిషన్లకి 5249 మంది దరఖాస్తు చేసుకోగా.. 9వ తరగతిలో అడ్మిషన్ల కోసం 3436 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇక 10వ తరగతిలో చేరడం కోసం 909 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని.. మొత్తం 40,332 మంది మోడల్ స్కూల్ ఎంట్రన్స్ పరీక్ష కోసం దరఖాస్తు చేసుకున్నారని అడిషనల్ డైరెక్టర్ తెలిపారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు కెసిఆర్ కుటుంబానికి ఎటిఎం

### లక్ష కోట్ల కుంభకోణానికి పాల్పడిన వారిపై కఠినంగా శిక్షించాలి

### బిజెపి ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, పాల్వాయి హరీష్

హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త: కాళేశ్వరం ప్రాజెక్టు కెసిఆర్ కుటుంబానికి ఏటిఎంగా మారిం దని, మేం చేసిన విమర్శలు అక్షర సత్యాలని నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్‌డిఎస్ఎ) నివేదిక స్పష్టం చేస్తుందని బిజెపి ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, పాల్వాయి హరీష్ అన్నారు. ఎన్‌డిఎస్ఎ నివేదికపై బిజెపి ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, పాల్వాయి హరీష్, కార్యదర్శులు కాసం వెంకటే శ్వర్లు, ఎన్ ప్రకాష్‌రెడ్డిలు వేరువేరుగా ఒక ప్రకటన విడుదల చేశారు లక్ష కోట్ల రూపాయల వెచ్చించి కట్టిన ఈ ప్రాజెక్టు వల్ల రైతుల పొలాల్లో నీళ్ల పారలేదు కానీ, కమిషన్ల రూపంలో అవినీతి సొమ్ము కెసిఆర్ కుటుంబంలో ఏరులై పారిందన్నారు. మేడిగడ్డ ఏడో బ్లాకు మరమ్మత్తుకు కూడా పనికిరాకుండా దెబ్బతిన్నదని నివేదికలో చెప్పిందంటే ఈ ప్రాజెక్టు పేరిట ఎంత ప్రజాధనం దుర్వినియోగం అయ్యిందో అర్థం చేసుకోవచ్చునన్నారు. మేడిగడ్డ మాత్రమే కాదు, సుందిళ్ల, అన్నారం బ్యారేజ్ లు సైతం నాణ్యతా రాహిత్యంగా, లోపభూయిష్టంగా ఉన్నాయంటే అవినీతి ఏ స్థాయిలో జరిగిందో ఊహించుకుంటేనే భయంగొల్పుతుందన్నారు. ఈ ప్రాజెక్టుల్లో జరుగుతున్న అవకతవకలు, అవినీతి, అక్రమాలపై మేం అనేక సార్లు కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ, కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశామని, దాని ఫలితంగా నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ విచారణ జరిపి, ఈ ప్రాజెక్టులోని లోపాలను వివరిస్తూ నివేదిక సమర్పించింది. కెసిఆర్ లక్షల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారని, అధికారంలోకి వచ్చాక జైల్లో వేస్తామని హామీ ఇచ్చిన రేవంత్ సిఎం సీటులో కూర్చున్నాక ఆ విషయం మర్చిపోయారన్నారు. ఈ ప్రాజెక్టు అవినీతి నుంచి కెసిఆర్ కుటుంబంను తప్పించేందుకే ప్రయత్నిస్తున్నారన్నారు. కమిటీలు, కమిషన్ల నియామకంతోనే సరిపెట్టుకుంటూ అసలు దోషులను వదిలేస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వానికి, సిఎం రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి, అక్రమాల బండారం పూర్తిగా బయటపడాలంటే సిబిఐ దర్యాప్తు కోరాలి. లక్ష కోట్ల రూపాయల అవినీతికి పాల్పడిన ఈ కుంభకోణం వెనుక ఉన్నది ఎంతటివారైనా వారికి తగిన శిక్ష పడాలి. లేకుంటే ప్రజల్లో నిరాశా నిస్పృహలు ఆవరిస్తాయి.

## జెఇఇ మెయిన్ ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థుల విజయభేరీ

### ఓపెన్ కేటగిరిలో ఆలిండియా ఫస్ట్ ర్యాంక్ హైదరాబాద్ విద్యార్థిదే

### 100లోపు 10 ర్యాంకులు కూడా భాగ్యనగర్ విదార్థులవే

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 25: లక్షలాది మంది విద్యార్థులు రాసిన జెఈఈ-మెయిన్ 2025 పరీక్షలో దేశం గర్వించేలా టాప్ ర్యాంకులు సాధించి శ్రీచైతన్య హైదరాబాద్ విద్యార్థులు సంచలన రికార్డ్ సాధించారు. ఒక్క హైదరాబాద్ నుంచే 300కి 300 మార్కులుతో ఓపెన్ కేటగిరీలో ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ సాధించిన వంగా అజయ్‌రెడ్డి శ్రీచైతన్య విద్యార్థే. అంతేగాక ఓపెన్ కేటగిరిలో ఆలిండియా టాప్ 100లోపు 10 ర్యాంకులు,ఓపెన్ కేటగిరీలో ఆలిండియా టాప్ 500లోపు 31 ర్యాంకులు సాధించింది ఒక్క శ్రీచైతన్య హైదరాబాద్ విద్యార్థులే. అదే విధంగా వివిధ కేటగిరీల్లో 100లోపు 46 ర్యాంకులు ఒక్క శ్రీచైతన్య హైదరాబాద్ విద్యార్థులే సాధించారు. భారత దేశంలోనే తెలంగాణను ఉన్నత శిఖరంలో నిలిపింది మన శ్రీచైతన్య హైదరాబాద్ విద్యార్థులేనని శ్రీచైతన్య విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మశ్రీ తెలియజేశారు. గత మూడు సంవత్సరాలుగా జెఈఈ మెయిన్‌లో 300/300 మార్కులతో ఓపెన్ కేటగిరిలో ఆలిండియా నంబర్ వన్ ర్యాంకులు సాధిస్తూ తిరుగులేని అధిపత్యాన్ని కొనసాగిస్తున్న శ్రీచైతన్య హైదరాబాద్ విద్యార్థులు తెలంగాణ ఖ్యాతిని దశదిశలా చాటుతున్నారని ఆమె అన్నారు. శ్రీచైతన్య హైదరాబాద్ విద్యార్థులు ఇంతటి ఘన విజయాలు సాధించడానికి కారణమైన శ్రీచైతన్య అనితర సాధ్యమైన ప్రోగ్రాములు,మైక్రో షెడ్యూల్స్,ఇంటర్నల్ ఎగ్జామ్స్, ర్యాంకింగ్ సిస్టమ్,ఇన్ఫినిటీ లెర్న్,ఆన్‌లైన్ యాప్‌చ,దేశంలో నిరంతరం శ్రమించే టాప్ ఫ్యాకల్టీ వల్లే ఇంతటి ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. శ్రీచైతన్య హైదరాబాద్ రెసిడెన్షియల్ విద్యార్థులు తమకు పోటీయే లేదని జెఈఈ మెయిన్-2025 ఫలితాలతో మరోసారి నిరూపించారని ఆమె హర్షం వ్యక్తం చేశారు.



## సింగరేణికి బకాయిల భారం

### రాష్ట్ర ప్రభుత్వాల నుండి రూ.40 వేల కోట్లు పెండింగ్

హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త: సింగరేణికి వేల కోట్ల రూపాయలు బకాయిలు పెండింగ్‌లో పడ్డాయి. విద్యుత్ ఉత్పత్తి సంస్థలు తదితర వాటికి బొగ్గును సరఫరా చేసినందుకుగాను బిల్లులు చెల్లించడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. వివిధ ప్రాంతాల్లోని విద్యుత్ ప్లాంట్లకు, ఇతర సంస్థలకు బొగ్గు, విద్యుత్ సరఫరా చేసిన బిల్లులు రూ. 40 వేల కోట్ల వరకు పెండింగులో ఉన్నట్లు అధికవర్గాద్వారా తెలియవచ్చింది. ప్రధానంగా దక్షిణ భారతదేశంలోని పలు పరిశ్రమలకు కూడా సింగరేణి బొగ్గు, విద్యుత్‌ను వి నియోగిస్తున్నాయి. దీని నిమిత్తం ఆయా సంస్థలు సింగరేణికి చెల్లించాల్సి న బిల్లులను పెండింగ్‌లో పెట్టాయి. ముఖ్యంగా కర్నాటక, తమిళనాడు, కేరళ నుంచి కూడా విద్యుత్ సంస్థలకు బొగ్గు సరఫరా చేసిన డబ్బు సింగరేణికి రావాల్సి ఉండగా, అది కూడా నిలిచి పోయినట్లు సమాచారం. గత నాలుగేళ్లుగా సింగరేణి ఉత్పత్తి చేసిన విద్యుత్‌ని జెన్‌కో, ట్రాన్స్‌కోలకు విక్రయిస్తోంది. అయితే వాటికి సంబంధించి బిల్లులను అవి సకాలంలో చెల్లించకపోవడంతో వేల కోట్ల రూపాయల మేర పేరుకుపోయాయి. ఇలా గత రాష్ట్ర ప్రభుత్వ హయంలో సింగరేణికి దాదాపు రూ. 27 వేల కోట్ల మేర బకాయిలు పడింది. ఇక వీటితో పాటు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనూ మరో రూ.13 వేల కోట్ల మేర బకాయిలు చెల్లించాల్సి ఉన్నట్లు తెలియవచ్చింది. ఇలా ప్రభుత్వాల వద్ద వేల కోట్లు పెండింగులో ఉండటంతో సంస్థ బొగ్గు తవ్వకాల కోసం ఉపయోగించే భారీ వాహనాలైన షావల్, డో జర్, తదితర వాహనాలను కొనుగోలు చేయలేక ఓసీ ల్లో ఉత్పత్తిని ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తోంది. కాంట్రాక్టీకరణ వల్ల కూడా సంస్థపై ఆర్థిక భారం పడు తున్నట్లు కార్మికులు చెబుతున్నారు.

## సింధు జలాల ఒప్పందం రద్దుకు అసదుద్దీన్ ఒవైసీ మద్దతు

### ఉగ్రదాడికి నిరసనగా నల్లరిబ్బన్లు ధరించి మసీదుల్లో ప్రార్థనలు

హైదరాబాద్ (చార్మినార్), ఏప్రిల్ 25, ప్రభాతవార్త : పాకిస్తాన్‌తో సింధు జలాల ఒప్పందాన్ని ప్రభుత్వం రద్దు చేయలన్న నిర్ణయానికి ఎఐఎంఐఎం అధ్య క్షుడు, హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ ఒవైసీ స్వాగతం పలికారు.జమ్ము కాశ్మీర్‌లోని పహల్‌గామ్ ఉగ్రదాడికి నిరసనగా శుక్రవారం శాస్త్రిపురంలో ఎంపి అసదుద్దీన్ ఒవైసీ మసీదులో ప్రార్దనలు చేయటానికి వెళ్తున్న ముస్లింలకు నల్ల రిబ్బన్లు పంపిణి చేశారు.ఎంపి అసదుద్దీన్ ఒవైసీ నల్ల రిబ్బన్ ధరించి శాస్త్రిపురంలోని మసీదులో ప్రార్దనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాకిస్తాన్‌తో సింధు జలాల ఒప్పందాన్ని ప్రభుత్వం రద్దు చేయలన్న నిర్ణ యాన్ని సమర్ధిస్తున్నానని తెలిపారు. ఉగ్రవాదులు అమాయకుల ప్రాణాలను తీశారని, ఉగ్రదాడిపై ఒవైసీ తీవ్ర విమర్శలు చేశారు.కాగా ఎంఐఎం శాసన పక్ష నాయకులు చాంద్రాయణ గుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ ఉగ్రదాడిని నిరసి స్తూ నల్ల రిబ్బన్ ధరించి పాతబస్తీ కంచన్ బాగ్‌లోని మసీదులో ప్రార్దనలు నిర్వహించారు.



ఎంపి అసదుద్దీన్ ఒవైసీ శుక్రవారం ఉగ్రదాడిని నిరసిస్తూ నల్ల రిబ్బన్ ధరించి మసీదులో ప్రార్థనలకు వెళుతున్న దృశ్యం

**పాతనగరంలో పాక్‌కు వ్యతిరేకంగా నినాదాలు**

జమ్మూ కాశ్మీర్‌లోని పహల్‌గామ్ ఉగ్రదాడిని నిరసిస్తూ శుక్రవారం పాతబస్తీకి చెందిన ముస్లింలు హైదరాబాద్ పాతబస్తీలో పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.కాగా ఎఐఎంఐఎం అధ్యక్షులు, హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ ఒవైసీ పిలుపు మేరకు పాతనగరంలోని పలు ప్రాంతాలకు చెందిన ముస్లిం సోదరులు నల్ల రిబ్బన్లు ధరించి శుక్ర వారం చారిత్రక మక్కామసీదులో జరిగిన ప్రార్దనలో పాల్గొన్నారు. మక్కామసీదులో జరిగిన ప్రార్దనలు అనంతరం ముస్లింలు చార్మినార్, మక్కామసీదు, మొగల్‌పుర రహదారి ప్రాంతాలలో పహల్‌గామ్ ఉగ్రదాడికి నిరసనగా పెద్ద ఎత్తున పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.మన దేశానికి చెందిన పర్యాటకులపై దాడి చేసిన ఉగ్రవాదులను గుర్తించి కఠనంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఫత్తర్‌గట్టి డివిజన్ కార్పొరేటర్ సయ్యద్ సోహెల్ ఖాద్రి,ఎంఐఎం మాజీ కార్పొరేటర్లు, ఎంఐఎం నాయకులు, కార్యకర్తలు, ముస్లిం యువకులు పాల్గొన్నారు. కాగా ఉగ్రదాడికి నిరసనగా పాతబస్తీలోని పలు ప్రాంతాలలో ముస్లింలు శుక్రవారం నల్ల రిబ్బన్లు ధరించి ప్రార్దనలు నిర్వహించారు.దక్షిణ మండలం పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.



చార్మినార్ సమీపంలోని మక్కామసీదు రహదారిలో ముస్లింలు పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న దృశ్యం

తెలంగాణ ప్రభుత్వం
పురపాలక సంఘం కార్యాలయము, తెల్లాపూర్, సంగారెడ్డి జిల్లా
ఇ-ప్రొక్యూర్‌మెంట్ నోటీస్ & కొటేషన్ నోటీస్
నోటీసు నెం.ఇ1/2/2025-26, తేది: 24.04.2025
1) తెల్లాపూర్ మున్సిపాలిటీ, సంగారెడ్డి జిల్లా ఇ-ప్రొక్యూర్‌మెంట్ నోటీస్ నం. ఇ1/02/2025-26, తేది: 24.04.2025, రూ.50.00 లక్షలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫారమ్ కింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. టెండరుదారులు ఇ-మార్కెట్ ప్లేస్ అనగా www.tender.telangana.gov.in నుండి టెండర్ షెడ్యూల్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చును మరియు తదుపరి వివరాలను పొందవచ్చును. టెండర్ల స్వీకరణకు చివరి తేది: 01.05.2025 మ.3.30గం. వరకు. 2) తెల్లాపూర్ మున్సిపాలిటీ, సంగారెడ్డి జిల్లా కొటేషన్ నోటీస్ నం. ఇ1/2/2024-25, తేది: 24.04.2025, ద్వారా తెల్లాపూర్ పురపాలక సంఘంలోని 1. ఫంక్షన్ హాల్‌కు మున్సిపల్ ఫంక్షన్ హాల్ తెల్లాపూర్ మున్సిపాలిటీ నేమ్ బోర్డ్స్ 2. ELSR/GLSR ని క్లీనింగ్ చేయుట కొరకు కొటేషన్ కోరబడుతున్నవి. కొటేషన్ స్వీకరణకు చివరి తేది: 28.04.2025, మ.3.30గం.వరకు. అదే విధముగా పూర్తి వివరములకు కమిషనర్ తెల్లాపూర్ 9440019940కు సంప్రదించగలరు.
సం/-.మునిసిపల్ కమిషనర్, తెల్లాపూర్ మున్సిపాలిటీ.
DIPR.NO. 813-PP/CL/ADVT/1/2025-26 తేది: 25.04.2025

వార్త

బలీయమైన విశ్వాసాలకు, నైతిక సూత్రాలకు కట్టుబడని వారు ఏ పార్టీలో ఉన్నా వారికి ఆ పార్టీకి కూడా క్షేమం కలగదు.

-ఆండర్సన్

# అప్రకటిత యుద్ధం?

దాయాది దేశాలు కయ్యానికి కాలు దువ్వుకుంటున్న విషయం భారతదేశ ప్రజలకు ఈ పాటికే అర్థమయ్యింది. పాకిస్థాన్ ఆర్మీచీఫ్ మునీర్ ఈ మధ్యనే ఇచ్చిన స్టేట్మెంట్ ఒకటి పహల్గాం ఊచ కోతను ప్రోత్సహించినట్లుగా ప్రతి భారతీయునికి తెలిసే ఉంటుంది. కశ్మీర్ పాక్ కంఠ రక్తనాళంగా చెపుతూ ఆ ప్రాంతం మీద తమకున్న భ్రమను విశ్లేషిస్తూ ఆయన అన్నమాటలు నిజంగా ముష్కరుల దుశ్చర్యలకు ప్రోత్సహించి ఉంటాయనడంలో సందేహం లేదు. 26 మంది పర్యాటకులను ఒక్కసారిగా బలి తీసుకున్న ఘటనతో తమకేమీ సంబంధం లేదని పాకిస్థాన్ బుకాయిస్తోందన్న మాట తెలిసిందే. భారత దేశం యావత్తు మొన్నటి నరమేధాన్ని ముక్త కంఠంతో ఖండిస్తోంది. దీని వెనుక పాక్ ఆర్మీ అండదండలు ఉండి ఉంటాయని సంపూర్ణంగా నమ్ముతోంది. ఆ దాడిని అన్ని దేశాలు ఖండిస్తున్నాయి. జూన్ నెలలో జరిగే అమర్నాథ్ యాత్రను నిలువరించే పన్నాగం ఇదొక భాగమే. ఈ విపత్కర పరిస్థితిని ఎదుర్కొనేందుకు దేశం సంసిద్ధంగా ఉంది. భారత్, పాకిస్థాన్‌లు ఒకరిపై ఒకరు ఆంక్షలు విధించుకోవడం చూస్తుంటే వారి మధ్య జరుగబోయే భయంకర యుద్ధానికి సంకేతాల వలె అనిపిస్తున్నాయి. దాదాపు వారి మధ్య భయంకర యుద్ధానికి దారితీసే అవకాశమే కనిపిస్తోంది. ఇతర దేశాల రాయబారులకు ఆయా దేశాల మద్దతు కూడగట్టే పనిలో విదేశాంగ శాఖ నిమగ్నమైంది. అంతర్జాతీయ వేదికపై పాక్ దుశ్చర్యను ఎండగట్టి ఒంటరి చేయాలన్న తలంపుతో అమెరికా, రష్యా, బ్రిటన్, ఇటలీ, జర్మనీ, ఆస్ట్రేలియా, యూఏఈ రాయబారులతో భేటీ అయి కాశ్మీర్ నరమేధంలో, పాక్ పాత్ర గురించి వివరించే పనిలో విదేశాంగ శాఖ కృషి చేస్తోంది. పహల్గాం మారణకాండ అనంతరం న్యూఢిల్లీ గాని పాకిస్థాన్ హై కమిషనర్ కార్యాలయంలో సిబ్బంది మిఠాయిలు పంచుకున్నారని తెలియగానే ప్రభుత్వం పాక్ హై కమిషనర్ కార్యాలయంలో నియమితులైన రక్షణ, నావికా దళ, వైమానిక దళ సలహాదారులను 'పర్సన్ నాన్ గ్రాటా' గా ప్రకటించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఆ మేరకు ఆయా అధికారులు వారం రోజుల్లోగా భారతదేశం విడచి వెళ్లాలి. ఇస్లామాబాద్‌లోని భారత్ హై కమిషన్ నుంచి మన ఉద్యోగులను వెనక్కి తిరిగి రప్పిస్తోంది. వాఘా అటారీ చెక్ పోస్ట్‌ను భారత్ తక్షణమే మూసి వేసింది. భారత్ గగన తలాన్ని మూసి వేసింది. అమెరికా, యూరప్ తదితర దేశాలకు తమ గగనతలం మీదుగా వెళ్లే విమానాలను అనుమతించబోమని పాక్ స్పష్టం చేసింది. దీని వలన భారత్ నుంచి ఆయా దేశాలకు చేరడం విమాన ప్రయాణికులకు వ్యయ ప్రయాసలతో కూడుకున్న పని. ఉభయ దేశాల మధ్య వాణిజ్య ఒప్పందాలు కూడా నిలిచిపోయాయి. ఇప్పుడు ఉభయ దేశాల మధ్య సఖ్యత లేదు. సిమ్లా ఒప్పందమూ లేదు, సింధు జలాల వాటా లేదని భారత్ నిర్ద్వంద్వంగా తేల్చిచెప్పింది. ఉన్నట్టుండి ఇరు దేశాలు సరిహద్దుల్లో క్షిపణి పరీక్షలకు దిగాయి. సరిహద్దు గ్రామంలో గన్‌తో తచ్చాడుతున్న సింగ్ అనే జవానును పాక్ రక్షక దళాలు బంధించి ఇంకా విడచి పెట్టనేలేదు. ఈదుర్ఘటన అనంతరం అక్కడ పాక్ భారత సైనిక అధికారుల మధ్య రిట్రీట్‌కు ఏమాత్రం ఆస్కారం లేదు. భారత్ బాగా సీరియస్‌గా ఉంది. పర్యాటకులు దారుణ మరణానికి గురయ్యాక ఉభయ దేశాల సైన్యం మధ్య పలకరింపులు కూడా లేవు. భారత దేశం తమను నమ్మడం లేదని పాకిస్థాన్ గుర్తించి వెంటనే, కొత్త పల్లవి అందుకుంది. అయితే కంటి తుడుపు చర్యగా ఊచకోతను ఖండించింది. దాడికి కుట్రలో తమ దేశపు పాత్రపై కిమ్మనలేదు. వీసా స్కీమ్ కింద భారత్‌లో ఉన్న పాకిస్థానీయులు 48 గంటలలోపు దేశం విడిచి వెళ్లాలి. సార్క్ వీసా మినహాయింపు పథకం కింద పాక్ పౌరులకు కూడా ఇకపై భారత్లో ప్రవేశించే అనుమతి లేదు. దాయాది దేశాల మధ్య ఏనాటి నుంచో అమలులో ఉన్న సింధు జలాలపై హక్కులకు సంబంధించి ఒప్పందాన్ని భారత్ తక్షణమే రద్దు చేసింది. కలలో కూడా ఊహించని రీతిలో ఉగ్రవాదులకు, వారికి మద్దతు నిచ్చిన వారికి బుద్ధి చెబుతామని, ప్రతీకార చర్యలు తీసుకుంటామని ప్రధాని నరేంద్ర మోడీ తీవ్రంగానే హెచ్చరించారు. భారత్ నుంచి ఇది ఊహించని షాక్. పాక్‌లో వ్యవసాయానికి సింధు జలాలె ఆధారం. గతంలోఇలాంటి ఊచకోత ఘటనలు జరిగినా భారత్ జలజగడాల జోలికి పోలేదు. తాజా అంశంలో భారత్ బాగా సీరియస్ అయ్యింది. సింధుజలాల ఒప్పందం రద్దుతో పాకిస్థాన్ ఒక్కసారిగా సంయమనం కోల్పోయింది. భారత్ తొందరపడి ఈ విషయంలో ఇలాంటి నిర్ణయం తీసుకుంటుందని భావించలేదు. సాధారణంగా ఇలాంటి సందర్భాలు జరిగినప్పుడల్లా భారత్ హెచ్చరించి వదిలిపెట్టడమో, ఉగ్రవాదుల ఏరివేత మంత్రంతో సరిపెట్టుకోవడం చేసేది. అవసరమైతే ఈ జలవివాదంపై అంతర్జాతీయ కోర్టుకి న్యాయం కోసం సంప్రదిస్తానని వివరించింది. తాము దేనికైనా రెడీ అనే ధోరణిలో పాకిస్థాన్ నేతలు మాట్లాడుతున్నారు. ఈ సారి సింధు జలాల వాటాలో కోత అనడంతో యుద్ధాన్ని ప్రకటించినట్లేనని పాకిస్థాన్ స్పష్టంచేసింది. సరిహద్దుల్లోకి అత్యాధునిక ఆయుధాలు, క్షిపణులను తరలిస్తోంది. భారత్ కూడా అత్యాధునిక యుద్ధ విమా నాలు, క్షిపణి వాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్, దానికితోడుగా యుద్ధ నౌక సూరత్ పాక్‌వైపుకు తరలి వెళ్తున్నాయి. ఇవన్నీ క్రోడీకరించుకుంటే నేరుగా యుద్ధం ప్రకటిం చకపోయినా సరిహద్దుల్లో యుద్ధ ఛాయలు కనిపిస్తున్నాయి.

నీది కాదని తెలిసిన దాన్ని కూడా నీదనుకోవడం నిజంగా నేరం.



రాగూర్

ప్రయత్నించండి, అపేక్షించండి, అన్వేషించండి కానీ లొంగిపోకండి.



మహాత్మాగాంధీ

## ప్రజావాక్కు



### భగవద్గీతకు యునెస్కో గుర్తింపు

భగవద్గీతను యునెస్కో గుర్తించి మెమరీ ఆఫ్ ద వరల్డ్ రిజిస్టర్‌లో చేర్చినందుకు భారతీయులు, మరీ ముఖ్యంగా హిందువులు గర్విస్తున్నారని వార్తలు అందుతున్నాయి. కుల,మతాలకు అతీతంగాభారతీయులు అందరూ, ప్రపంచ ప్రజలందరూ సంతోషించాల్సిందే. కానీ యునెస్కో భగవద్గీతను గుర్తించినందుకుకాదు, భగవద్గీత గొప్పతనాన్ని గుర్తించే స్థాయికి యునెస్కో ఎదిగినందుకు. భగవద్గీతను గుర్తించి యునెస్కో తనను తాను గౌరవించుకొంది. అది విషయం.ప్రపంచ మేధావులు ఏనాడో భగవద్గీత గొప్పతనాన్ని గుర్తించి వేనోళ్ల చాటి చెప్పారు.

-రాచమడుగు శ్రీనివాసులు, అనంతపురం

### టీచర్లకు బదలీలు నిర్వహించాలి

ఆంధ్రప్రదేశ్‌లోని 164 మోడల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న రెగ్యులర్ ఉపాధ్యాయులకు బదలీల అవకాశాన్ని కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేకదృష్టి సారించాలి. ఇప్పటికే 2018, 2019లో నియమితులైన ఉపాధ్యాయులు ఐదేళ్లకుపైగా సుదూర ప్రాంతాల్లో కొనసాగుతున్నారు. ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్ ఉపాధ్యాయులకు చట్ట పరిధిలో బదలీలు జరిపే సందర్భంలో మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకూ అదేవిధంగా అవకాశమివ్వాలి. ముఖ్యంగా మోడల్ స్కూల్స్ డీఎస్సీ2025 నిర్వహణకు ముందే బదలీలు చేపడితే, మోడల్ స్కూల్స్‌లో సిబ్బంది క్రమబద్ధీకరణ జరిగి, న్యాయం జరిగే అవకాశం ఉంటుంది.

-బి. సురేష్, ఆంధ్రప్రదేశ్

### పెట్రేగిపోతున్న అవినీతి

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ శాఖల్లో అవినీతి పెట్రేగిపోతుంది. ఏ కార్యాలయం వెళ్లినా లంచం ఇవ్వనిదే పని కావడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. ఒక్క జనవరి నెలలోనే ఇరవై మంది ఏ.సి.బి కి చిక్కడం సంచలనం సృష్టించింది.ప్రజలతో నేరుగాసంబంధం ఉండే రెవెన్యూ, మున్సిపల్, విద్యా,ఆర్థిక, పశుసంవర్ధక,పోలీస్, పంచాయతీ రాజ్‌శాఖల్లో అవినీతి ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తుంది. కొంతమంది లంచావతారులు చేతికి మట్టి అంటకుండా ప్రైవేట్‌వారిని నియమించుకుని లంచాలకు మరిగినారు.అవినీతి అధికారులు ఇకనైనా మారండి. ప్రజలకు అవినీతి రహిత సేవలు అందించాలి.

-కె. సతీష్ రెడ్డి జయశంకర్, భూపాలపల్లి జిల్లా

### పనుల వేగం పెరగాలి!

రాష్ట్ర రాజధాని అమరావతికి 57 కిలో మీటర్ల రైలు మార్గం నిర్మాణం పూర్తి కావడానికినాలుగు సంవత్సరాలు పడుతుందని రైల్వే శాఖ ప్రకటించింది. 57 కిలో మీటర్ల మార్గానికి అంత సుదీర్ఘ కాలం పట్టడం ఆశ్చర్యంగా ఉంది! వాస్తవ పరిస్థితి ఇలా ఉంటే ముఖ్యమంత్రి బుల్లెట్ ట్రైన్ అంటూ ప్రకటనలు చేయడం విడ్డూరంగా ఉంది ! నిజానికి ఈ ప్రతిపాదిత మార్గం ఒక రైలు మార్గంనుంచి మరోమార్గానికి అనుసంధానించడమే, అదీ పూర్తిగా మైదానప్రాంతం! ఒక్క కృష్ణానదిపై రైల్వే బ్రిడ్జి తప్పితే మిగిలిన పనులు ఒకటి, రెండుసంవత్సరాల్లో పూర్తి చేయవచ్చు! రైల్వే బ్రిడ్జి కూడా ఇప్పుడు మొదలు పెడితే రెండు సంవత్సరాల్లో పూర్తిచేయవచ్చు?భూసేకరణ ఇప్పటికే ప్రారంభ మైంది. నిర్మాణ పనులను విభజించి టెండర్ల ప్రక్రియ పూర్తి చేయడానికి కాలయాపన చేయడం తగ్గించి పనుల్లో వేగం పెం చితే రెండుసంవత్సరాల్లో పూర్తిచేయవచ్చు. ప్రజా ప్రతినిధులు, రాష్ట్రప్రభుత్వం రైల్వేశాఖపై పనుల వేగానికి ఒత్తిడి పెంచాలి!

-జి. రామ కృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలి

ఈ ఎండాకాలంలో ఎండలు మరింత ఉగ్రరూపం చూపిస్తున్నాయి. ఇలాంటి సమయంలో నీటి సంరక్షణ చర్యలు అత్యవసరమైతే ఆ చర్యలు ప్రస్తుత అవసరాలను తీర్చుకోవడంతోపాటు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సాగాల్సిన అవసరం ఉంది. అయితే ఉపాధి హామీలో చిన్న నీటి కుంటలు, పార్కులేషన్ టాంక్స్ నిర్మాణం పైన గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు దృష్టి సారించాలి. ఇకపోతే రైతులకు కూడా భూగర్భ జలం పెరగడంతోపాటు పశు పక్షాదులకు దాహం తీరే అవకాశం ఉంటుంది.దానివల్ల వేసవిలోకూలీలకు పని దొరకడంతోపాటు ఇంకా నీరుభూమిలోకి ఇంకి జల మట్టం పెరుగుతుంది.

-భారత అవినాష్, జనగామ

### వికలాంగులకు డిప్యుటేషన్ ఆపాలి

తెలంగాణ రాష్ట్రంలోని వివిధ గురుకులాలలో పనిచేస్తున్న వికలాంగులైన లెక్చరర్స్,ఉపాధ్యాయుల డిప్యూటేషన్‌ను రద్దు చేయాలి.జులై2024లోకొత్తగా లెక్చరర్స్‌గా ఉపాధ్యాయులుగా ఉద్యోగాలలో నియామకం జరిగింది. సంవత్సర కాలం కూడా పూర్తికాకముందే ఇప్పుడే డిప్యూటేషన్ వలన చాలా ఇబ్బందులు కలుగుతాయి. నివాసం ఉండడానికి గదులు కిరాయికి తీసుకొని ఉంటున్నారు. వేరే ప్రాంతాలకు వెళ్లడం చాలా ఇబ్బందికరం.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

మనవి: ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# చదువుల యజ్ఞంలో సమిధలు

**తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి లక్షలాది రూపాయలు తల్లిదండ్రులు తమ భవిష్యత్ కోసం ఫీజుల రూపంలో చెల్లించడం, వారు ఆశించిన మేరకు తాము చదవలేకపోవడం, చదివినా మనసుకెక్కపోవడంతో మానసిక సంఘర్షణకు గురై అటు తల్లిదండ్రులకు వాస్తవ పరిస్థితులు చెప్పి ఒప్పించలేక ఈ బోధన చేసే అధ్యాపకులతో మనసువిప్పి తమ బాధలను వివరించలేక మానసిక ఒత్తిడిని తట్టుకోలేక తనువును చాలిస్తున్నారు. అయితే కొందరు అధ్యాపకులకు కొన్ని సందర్భాల్లో అర్థమైనా యాజమాన్యాల వ్యాపార కాంక్షకు వెరసి పెదవి విప్పలేకపోతున్నారు. ఇలా బట్టీపెట్టిన నాలుగు ముక్కలు రాసో,లేక మరో మార్గంలోనో ర్యాంకులు సంపాదించిన కొందరు విద్యార్థులు ఐఐటి లాంటి సంస్థల్లో చేరినా అక్కడ బోధనా పద్ధతుల్లో, విధానాల్లో ఇమడలేకపోతున్నారు. ఇలా ఈ చావులకు ఎన్నో కారణాలున్నాయి.**

దామెర్ల సాయిబాబ

మేధస్సు పంచేవారు మనిషి, మనసును పంచేవారు మహర్షి అన్నారు పెద్దలు.మన విద్యాలయాల్లో అంతో ఇంతో మేధస్సును అందిస్తున్నారు. కానీ మనసును పెంచేవారే కరవైపోతున్నారేమోననిపిస్తున్నది.అందుకే పరిస్థితులు వికటించి భావిభారత పౌరులుగా ఎదిగి ఎంతో ఉజ్వల భవిష్యత్ ఉన్న విద్యార్థుల జీవితాల్లో అంధకారం అల్లుకొని అర్థాంతరంగా బలవన్మరణాల పాలవుతున్నారు. మొన్న ఇంటర్మీడియేట్ పరీక్షా ఫలితాలు వెలువడిన ఒక్క రోజే తెలంగాణ రాష్ట్రంలో ఆరుగురు విద్యార్థులు ఆత్మ హత్యలు చేసుకున్నారు.కొత్త విద్యాసంవత్సరం ప్రారంబమయ్యేనాటికి మరెందరు సమిధలైపోతారో? వైద్య విద్యతోపాటు ఇంజినీరింగ్ ఇతర ప్రవేశపరీక్షల ఫలితాలు వచ్చే వరకు ఇంకెందరు ప్రాణాలు తీసుకుంటారనే ఆందోళన వ్యక్తమవుతున్నది.నిన్న మొన్నటివరకు ఎంతో ఉల్లాసంగాఉన్న భావిభారత పౌరులు పరీక్షా ఫలితాలు రాగానే ఏదో ఒక్క సబ్జెక్టులో తప్పామనో, లేక అనుకున్న మార్కులు రాలేదనో లాంటి చిన్నచిన్న కారణాలతో ప్రాణాలు తీసుకుంటున్నారు. విద్యార్థి దశలోనే అర్థాంతరంగా తనువు చాలిస్తున్న భావిభారత పౌరులను చూసి యావత్ దేశం నివ్వెరపోతున్నది.ఒకరు కాదు, ఇద్దరు కాదు యేటా దేశవ్యాప్తంగా వేలాదిమంది విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడడం సర్వత్రా ఆవేదన వ్యక్తమవుతున్నది. తల్లిదండ్రుల ఆశలను, ఆకాంక్షలను నెరవేరుస్తూ కుటుంబంలో కాంతు లు వెదజల్లే దీపాల్లాంటివారు. భవిష్యత్‌లో దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాల్సిన దివ్వెలు అర్థాంతరంగా ఆకస్మి కంగా ఆరిపోతున్నారు. కని, పెంచిన వారి ఆశలను చిదిమే స్తూ కుటుంబాల్లో అంధకారాన్ని నింపుతూ కనుమరగవు తున్న ఈ విద్యాదీపాల వెనుక ఎన్నోకారణాలు పైకి కన్పిస్తున్నా ఒత్తిడిని తట్టుకోలేకపోవడమే ప్రధాన కారణమనేది కాదనలేని వాస్తవం. కొన్ని సందర్భాల్లో తల్లిదండ్రులు ఆ గర్భశోకాన్ని భరించలేక అనారోగ్యంపాలై తనువులు చాలిస్తుంటే మరికొందరు బలవంతపు చావులకు కూడా వెనుకాడడం లేదు. భారత్‌లో 1995-2019 మధ్య కాలంలో వివిధ కారణాలతో లక్షా డెబ్బైరెండు వేల మంది బలవన్మ రణాలకు పాల్పడినట్లు జాతీయ నేర గణాంకాల విభాగం ఎన్‌సిఆర్‌బి స్పష్టంచేసింది. దేశంలో ప్రతి గంటకు సగటున ఒక విద్యార్థి బలవన్మరణానికి పాల్పడుతున్నాడని ఎన్‌సి ఆర్‌బి గతంలో పార్లమెంటుకే నివేదించింది. పోని పది, ఇంటర్ పరీక్షల్లో మంచి మార్కులతో పాసయి పోటీ పరీక్షల్లో ర్యాంకులు సంపాదించి ప్రతిష్టాకరమైన ఐఐటిల్లోనో, మెడికల్ కాలేజీల్లోనో సీట్లు సంపాదించిన వారు సైతం ఈ చదువుల ఒత్తిడికి బలైపోతున్నారు. ప్రతిష్టాకరంగా ఐఐటిల్లో సీటు వచ్చిందని చేరుతున్న విద్యార్థులు కూడా అర్థాంతరంగా తనువులు చాలిస్తున్నారు. మొన్న ఆ మధ్య హైదరాబాద్ ఐఐటిలో చదువుతున్న విద్యార్థి విశాఖపట్నం వెళ్లి సముద్రంలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. 2019 లోనే ఐఐటిల్లో నే ఏడుగురు విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడ్డారు. ఇప్పటివరకు ఈ మధ్యకాలంలో, కేంద్రీయ యూనివర్సిటీల్లో ఇరవైఐదు మంది, ఎస్‌ఐటిలో మరో ఇరవైఐదు మంది, ఐఐఎంలలో నలుగురు, ట్రిపుల్ ఐటిలో ఇద్దరు ఆత్మహత్యలకు పాల్పడినట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. దేశం లో విద్యార్థులు బలవన్మరణాలు ప్రధాన మంత్రి నరేంద్రమోడీని సైతం కదిలించాయి. పరీక్షలఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలని తెలియచేస్తూ 'ఎగ్జామ్ వారియర్స్'అనే పుస్తకాన్ని ప్రధానమంత్రి స్వయంగా రాశారు.పది, పన్నెండు తరగ తుల విద్యార్థులు పరీక్షలఒత్తిడిని తట్టుకొని జయించాలనే విషయాన్ని ఆ పుస్తకంలో విశ్లేషించారు. మార్కుల కన్నా, తమకు సహజంగా ఉండే నైపుణ్యాలపై విద్యార్థులు

## ఒక్క మాట

దృష్టిసారించాలనే లాంటి సూచనలు ఎన్నోచేశారు. వాస్తవంగా చూస్తే విద్య ఒక వ్యాపారంగా రూపాంతరం చెందినప్పటి నుండి ఈదురదృష్టపు పరిస్థితులు దాపురిస్తున్నాయి. గతం లో ఇంతటి దారుణ పరిస్థితులు లేవని చెప్పొచ్చు. ప్రాచీన భారత విద్యావిధానంలో కళలకు చక్కటి స్థానం ఉండేది. ఆచరణాత్మక పరీక్షా విధానాలు అవలంబించేవారు. నలంద, తక్షశిల విశ్వవిద్యాలయ పరీక్షల్లో పాల్గొనేందుకు విదేశాల నుంచి కూడా విద్యార్థులు తరలివచ్చేవారు. అప్పట్లో తరగ తుల్లో తక్కువ బోధించేవారు. ప్రయోగాత్మక విద్యకు అత్యం త ప్రాధాన్యత ఇచ్చేవారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా ప్రభుత్వ బడులే కానీ, ప్రైవేట్ బడులు అంతగా లేకపోయేవి. ఎక్కడో ఒకటి, రెండుఉన్నా వాటి నిర్వాహకులు లాభాపేక్ష లేకుండా విద్యాబోధనే ధ్యేయంగానడిపేవారు. తెలంగాణలో వాటిని 'కాణిగ' బడులు అనేవారు. ఈబడుల్లో విద్యాభ్యాసం చేసినవారు ఉన్నత చదువులకు ఎదిగి ఎన్నో కీలకమైన పదవులు అలంకరించి సమాజానికి నిరుపమాన సేవలు అందించారు. కానీ రాను రాను విద్యవ్యాపారంగా రూపాంతరం చెందింది.మారుతున్న కాలమాన పరిస్థితులకు అనుగుణంగా తల్లిదండ్రుల ఆకాంక్షను దృష్టిలో ఉంచుకొని అవసరమైన విద్యనుఅందించడంలో ప్రభుత్వపరంగా విఫలమవుతున్నారనే చెప్పొచ్చు.విధానాలు, ఆలోచనలు ఎన్నో ఉన్నాయి. దేశవ్యాప్తంగా లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారు. కానీ ఆశించిన ఫలితాలు రావడంలేదు. అమలులో ఎన్నోలోపాలున్నాయి. ప్రైవేట్ విద్యపై ఆధారపడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. మరొకపక్క పిల్లల చదు వులకై తల్లిదండ్రులకు ఆరాటం, ఆసక్తి అంతకంతకు పెరిగి వారిని చదివించుకోవడం ఒక్కటే జీవిత లక్ష్యంగా మారింది. తల్లిదండ్రులు చేస్తున్న త్యాగాలు చూస్తుంటే విస్తుపోవాల్సి వస్తుంది. పిల్లల చదువుల కోసం పుట్టిపెరిగిన ఊరును,తమ జీవనోపాధిని సైతం లెక్కచేయడానికి కడుపు చేతపట్టు కొని పట్టణాలకు, నగరాలకు, వలసవచ్చి చిన్నా చితక ఉపాధితో జీవనం సాగిస్తున్నారు. వచ్చే కొద్దిపాటి జీతంలో పొదుపుచేసి తలతాకట్టుపెట్టి ఫీజులుకడుతున్నారు. మధ్య తరగతి కుటుంబాల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. కేవలం కార్పొరేట్ కాలేజీల్లో చదువుతేనే తాము కోరుకున్న ప్రొఫెషనల్ కాలేజీల్లో కావాల్సిన కోర్సుల్లో సీటు దొరుకుతుందనే ప్రచారం పెరిగిపోయింది.మరొకపక్క ఇంజినీరింగ్, ఐఐటి, మెడికల్ వంటి ఉన్నతవిద్యను అభ్యసించిన పిల్లలకే వెంటనే ఉద్యోగాలు దొరకడమో, లేక విదేశాల్లో జీవనోపాధి లభించడమో చూస్తున్న తల్లిదండ్రులు తమ పిల్లలు కూడా అలాంటి జీవన సుఖాన్నిపొందాలని ఆరాట పడుతున్నారు. ఈ బలహీనతలను సొమ్ము చేసుకోవడానికి కొన్ని ప్రైవేట్ కాలేజీలు వ్యవహరిస్తున్నతీరు ఆందోళన కలిగిస్తు న్నది. ఎన్ని వేలమంది తమ కాలేజీల్లో చదివితే ఎందరికి ర్యాంకు వస్తాయో చెప్పరు.కేవలం పదుల సంఖ్యలో వచ్చిన ర్యాంకుల గూర్చి పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నారు. తమ కాలేజీల్లో చదివిన వారికే ర్యాంకులు, సీట్లు వస్తాయని భ్రమ లు కల్పిస్తున్నారు. ఈ పోటీలో పిల్లలపై పడుతున్న ఒత్తిడి అంతా ఇంతాకాదు. ఆటపాటల్లో మరో ధ్యాస,వ్యాపకం అవకాశం లేకుండా చదివే లక్ష్యంగా రాత్రింబవళ్లు వారిపై ఒత్తిడిపెంచి చదివిస్తున్నారు. వారుపడుతున్న మానసిక ఒత్తిడి అంతా ఇంతాకాదు. ఈమానసిక ఒత్తిడితో పాటు అశాంతిని భరించలేక,అటు తల్లిదండ్రులను ఒప్పించలేక, తమలో తాము నలిగినలిగి విపరీతమైన టెన్షన్‌కు గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. తలతాకట్టుపెట్టి అప్పోసప్పో చేసి లక్షలాది రూపాయలు తల్లిదండ్రులు తమ భవిష్యత్ కోసం ఫీజుల రూపంలో చెల్లించడం, వారు ఆశించిన మేరకు తాము చదవలేకపోవడం, చదివినా మనసుకెక్కకపోవడంతో మానసిక సంఘర్షణకు గురై అటు తల్లిదండ్రులకు వాస్తవ పరిస్థితులు చెప్పి ఒప్పించలేక ఈ బోధన చేసే అధ్యాపకులతో మనసువిప్పి తమ బాధలను వివరించలేక మానసిక ఒత్తిడిని తట్టుకోలేక తనువును చాలిస్తున్నారు. అయితే కొందరు అధ్యాపకులకు కొన్ని సందర్భాల్లో అర్థమై నా యాజమాన్యాల వ్యాపార కాంక్షకు వెరసి పెదవి విప్పలే కపోతున్నారు. ఇలా బట్టీపెట్టిన నాలుగు ముక్కలు రాసో, లేక మరో మార్గంలోనో ర్యాంకులు సంపాదించిన కొందరు విద్యార్థులు ఐఐటి లాంటి సంస్థల్లో చేరినా అక్కడ బోధనా పద్ధతుల్లో, విధానాల్లో ఇమడలేకపోతున్నారు. ఇలా ఈ చావులకు ఎన్నో కారణాలున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే ఇంకెందరో విద్యాకుసుమాలు రాలిపోకతప్పదు. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఒత్తిడిలేని విద్యావిధానాల రూపకల్పన దిశగామేధావులు అధ్యయనం చేయాలి. విద్యార్థిలోకాన్ని బలవంతపు చావుల నుంచి బయటపడేసేందుకు ప్రభుత్వాలు యుద్ధప్రాతిపదికపై చర్యలు చేపట్టాల్సిన తరుణమిది.ఇందులో ఎలాంటినిర్లక్ష్యం చేసినా దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాల్సిన ఉజ్వల భవిష్యత్ ఉన్న విద్యార్థులను దేశంకోల్పోతుంది. అంతేకాదు తల్లితండ్రుల వైఖరిలో మార్పురావాలి. ఏ కోణంలో చూసినా చదువుల పేరుతో ఆ లేత మనసులను బలిపీఠం ఎక్కించడం ఏమాత్రం సమంజసం కాదు. •

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలేవి?


తరిగోపుల నారాయణ స్వామి

ప్రతి సంవత్సరం భారతదేశంలో సుమారు 1.5 లక్షల మంది రోడ్ యాక్సిడెంట్ల వల్ల మరణిస్తున్నారని నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో నివేదిక చెబుతోంది. అనేకమంది శారీరక వైకల్యాలతో బాధపడుతూ, జీవితాంతం బాధపడుతున్నారు. అజాగ్రత్త గమనాలు, రోడ్డుపరిస్థితులు వాహన దారుల నిర్లక్ష్యం, ఈ ప్రమాదాలకు దారితీస్తున్నాయి. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు వేగంగా వాహనం నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడం, నిద్రలేని, అలసటతో వాహనం నడపడం, నిబంధనలకు విరుద్ధంగా ఓవర్ లోడింగ్ చేయడం, రహదారి మరమ్మతుల లోపం, అశుభ్రమైన రహదారులు కారణాలుగా చెప్పవచ్చు. భారత ప్రభుత్వం రోడ్డు భద్రత కోసం కొన్ని ముఖ్యమైన చట్టాలు, పథకాలను అమలు చేస్తోంది. మోటార్ వాహనాల సవరణ చట్టం - 2019 ప్రకారం జాగ్రత్తగా డ్రైవింగ్ చేయని వారిపై భారీ జరిమానాలు విధించడం ద్వారా భద్రతను పెంచేందుకు చట్టం సవరించబడింది. నేషనల్ రోడ్ సేఫ్టీ పాలసీ ,ఈ పాలసీ ప్రకారం విద్యార్థుల నుంచి డ్రైవర్ల వరకూ ప్రత్యేక శిక్షణలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. డ్రైవింగ్ లైసెన్స్ కఠిన నియమాలు, ప్రతి వాహనాన్ని సమయానికి పరీక్షించడం, డ్రైవింగ్ పరీక్షలను కఠినతరం చేయడం ద్వారా అర్హులకే లైసెన్స్ ఇవ్వడం జరుగుతోంది. రోడ్ ప్రమాదం జరిగినప్పుడు 108కు కాల్ చేసి అంబులెన్స్ రప్పించండి. ట్రాఫిక్‌ను నియంత్రించి ఇతర ప్రమాదాలను నివారించండి. ఫస్ట్ ఎయిడ్ ఇవ్వగలిగితే ఇవ్వండి. ఆసుపత్రికి వెళ్లే వరకు బాధితునికి ధైర్యం చెప్పండి,గుడ్ సమారిటన్ చట్టం ప్రమాదానికి గురైన వ్యక్తికి సహాయం చేసినవారిని ప్రభుత్వం గౌరవిస్తుంది, విచారణ చేయదు. ఇది సహాయపడేందుకు ప్రజలలో భయం లేకుండా చేస్తుంది. ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకం ద్వారా గుర్తింపు పొందిన ఆసుపత్రుల్లో ప్రమాద బాధితులకు ప్రాథమిక వైద్యం ఉచితంగా లభిస్తుంది. ముఖ్యంగా,రూ. 25,000 వరకూ నగదు లేని వైద్యం. ప్రభుత్వ ట్రామా ఆసుపత్రులు ఈ సేవ అందిస్తాయి. బాధితుడి ఆదాయ స్థాయి సంబంధం లేకుండా ఈ సేవ లభిస్తుంది. ఇది ట్రాఫిక్ పోలీస్ లేదా ఆసుపత్రి స్టాఫ్ సహాయంతో నమోదు చేయవచ్చు. చాలా రాష్ట్రాల్లో, ఈ సేవ కోసం ప్రత్యేకమైన అంబులెన్స్‌లు కూడా ఉన్నాయి. సమాజం బాధ్యత, ప్రతి పౌరుడు ట్రాఫిక్ నిబంధనలు గౌరవించాలి. ఇతరులకు అవగాహన కల్పించాలి. స్కూళ్లు, కాలేజీల్లో ప్రచార కార్యక్రమాలు చేపట్టాలి. ప్రమాద సమయంలో బాధితులకు సహాయం చేయాలి. సోషల్ మీడియాలో రోడ్‌సేఫ్టీపై సందేశాలు షేర్ చేయాలి. తుదిగా మన ప్రాణం మన బాధ్యత అని ప్రతి వాహనదారుడు గుర్తించాలి. మనం పాటించే ఒక్క ట్రాఫిక్ నియమం, ఒక్క హెల్మెట్, ఒక్క సీటుబెల్ట్ మన ప్రాణాన్ని కాపాడగలవు. అలాగే ఇతరుల ప్రాణాలను కూడా కాపాడగలవు. మన భద్రత మన చేతుల్లో ఉంది. ఒక్క బాధ్యతాయుత నిర్ణయం వేల జీవితాలను కాపాడగలదు. ఇలా ప్రతి వాహనదారుడు ,రోడ్డు నియమ నిబంధనలు పాటిస్తూ, తన ప్రాణాలను కాపాడుకుంటూ, ఇతరుల ప్రాణాలను రక్షించడంలో కూడా కాపాడడంలో కూడా బాధ్యత వహించాలి. అతివేగం అనర్థదాయకం. •

# మేధోసంపత్తితోనే భవిష్యత్ ఆర్థికాభివృద్ధి!

డాక్టర్. పిఎస్. చారి

మేధోసంపత్తి హక్కులు అనేది ఆవిష్కరణలు, సాహిత్యం, కళాత్మక రచనలు, వాణిజ్యంలో ఉపయోగించే చిహ్నాలు వంటి సృష్టిని రక్షించే చట్టపరమైన హక్కులు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఆవిష్కరణ ఆధారిత వృద్ధివైపు మారుతున్నందున మేధోసంపత్తి హక్కులు గత కొన్ని దశాబ్దాలుగా గణనీయమైన దృష్టిని ఆకర్షించాయి. ఈహక్కులు ఆవిష్కర్తలు తమపనిని ఎలా ఉపయోగించాలో నియంత్రిం చడానికి ప్రయోజనం పొందడానికి సహాయం చేస్తాయి. ఈ హక్కుల ప్రధాన రకాల్లో పేటెంట్లు, కాపీరైట్‌లు, ట్రేడ్ మార్క్‌లు, వాణిజ్య రహస్యాలు, పారిశ్రామిక డిజైన్‌లు, భౌగోళిక సూచనలున్నాయి. ఈ హక్కుల సృష్టికర్తలకు ఒక నిర్దిష్టకాలానికి వారి సృష్టిపై ప్రత్యేక నియంత్రణను ఇస్తాయి. ప్రపంచమేధోసంపత్తి దినోత్సవాన్ని ఏటా ఏప్రిల్ 26న పేటెంట్లు, కాపీరైట్, ట్రేడ్‌మార్క్‌లు, డిజైన్‌లు రోజువారీ జీవితంపై ఎలాప్రభావం చూపుతాయో అవగాహన పెంచ డానికి జరుపుకుంటారు. 2000లో ప్రపంచ మేధో సంపత్తి సంస్థ ఏప్రిల్ 26ని ప్రపంచ మేధోసంపత్తి దినోత్సవంగా ఎంపిక చేసింది.ఈ 2025 సంవత్సర వేడుక మేధోసంపత్తి సంగీతంపై దృష్టిపెడుతుంది. సంగీత పరిశ్రమలో హక్కులు, ఆవిష్కరణ విధానాలు సృష్టికర్తలు, వ్యవస్థాపకులు సంగీత పరిశ్రమకు తాజా ఆలోచనలను తీసుకురావడానికి, పాటల రచయితలు, స్వరకర్తలు, ప్రదర్శకుల పనిని రక్షించడానికి ఎలా శక్తినిస్తాయో అన్వేషించడం లక్ష్యంగా ఉన్నాయి. మేధోసంపత్తి వ్యక్తులు, వ్యాపారాలు సమాజానికి చట్టపరమైనరక్షణ, పోటీప్రయోజనం, ఆదాయ అవకాశాలు, పెట్టు బడులను ఆకర్షించడం,ఆవిష్కరణ, సృజనాత్మకతను ప్రోత్స హించడం, ఆర్థికవృద్ధి, ప్రపంచగుర్తింపు, విస్తరణ, వ్యక్తిగత గుర్తింపు మొదలైన అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ముఖ్యంగా పేటెంట్గ్రాంట్లు, దరఖాస్తుల సంఖ్యను పరిగణన లోకి తీసుకున్నప్పుడు 2023లోచైనా అత్యధిక మేధోసం పత్తిని కలిగి అత్యధిక సంఖ్యలో పేటెంట్లను జారీచేసి, యునైటెడ్స్టేట్స్ నఅంతర్జాతీయ మేధోసంపత్తి సూచికలో, యునైటెడ్స్టేట్స్ 95.48శాతం స్కోరుతో సూచికలో ముం దుంది. తరువాత యునైటెడ్ కింగ్‌డమ్, ఫ్రాన్స్ ఉన్నాయి. అభివృద్ధిచెందిన దేశాలు మేధోసంపత్తిహక్కులను పొందడం లో ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. వారి సంపత్తి హక్కుల ఆధిపత్యాన్ని కొనసాగించడానికి ప్రపంచ మేధోసంపత్తి హక్కులసంస్థ ప్రపంచ వాణిజ్యసంస్థ,వాణిజ్యమేధో సంపత్తి హక్కులు ఒప్పందం ద్వారా ప్రపంచ మేధోసంపత్తి నియ మాలపై విధాన ప్రభావంతోపాటు బలమైన పరిశోధన అభి వృద్ధి, పెట్టుబడి, అధునాతన విద్య, ఆవిష్కరణ వ్యవస్థలు, బలమైన, చట్టపరమైన మేధోసంపత్తి మౌలికసదుపాయాలు, జ్ఞాన ఆధారిత ఆర్థికవ్యవస్థ, వనరులు ప్రపంచ వ్యాపార




వ్యూహం ఉన్నాయి. భారతదేశం పనితీరును చూసినప్పుడు, భారతదేశం 38.64శాతం స్కోరుతో 42వ స్థానంలో స్థిరంగా ఉంది. ఇది స్థిరమైన మేధోసంపత్తి చట్రాన్ని సూచిస్తుంది. 64,480 దరఖాస్తులతో భారతదేశం పేటెంట్ దఖలులో ప్రపంచవ్యాప్తంగా 6వస్థానంలోఉంది. ట్రేడ్‌మార్క్‌లో భారతదేశం ప్రపంచ వ్యాప్తంగా 4వస్థానంలో ఉంది. గత సంవత్సరంతో పోలిస్తే 6.1శాతం పెరుగుదల. ఇది భారత దేశం బ్రాండ్‌పై పెరుగుతున్న ప్రాధాన్యతను సూచిస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో, భారత పేటెంట్ కార్యాలయం 1 లక్షకుపైగా పేటెంట్లను మంజూరు చేసింది. ఇది మునుపటి సంవత్సరంకంటే గణనీయమైన పెరుగుదల. ఇప్పటికీ భారతదేశంలో మేధోసంపత్తి హక్కులు చారిత్రాత్మకంగా ఆర్థిక, చట్టపరమైన, విద్యా,సాంస్కృతిక కారణాలవల్ల అభివృద్ధి చెందినదేశాల కంటే వెనుకబడిఉన్నాయి. భారతదేశం తన స్థూలదేశీయోత్పత్తిలో సాపేక్షంగా తక్కువ శాతాన్నిపరిశోధన అభివృద్ధిలో 0.7శాతం పెట్టుబడి పెడుతుంది.ఇది అభివృద్ధిచెందిన దేశాలలో దాదాపు 2-3శాతం. భారతదేశంలో అగ్రశ్రేణిసంస్థలు ఉన్నప్పటికీ, ఆవిష్కరణ మేధోసంపత్తి హక్కుల అవగాహన కోసం మొత్తం పర్యావరణవ్యవస్థ అసమానంగా ఉంది. భారతదేశంలో మేధోసంపత్తి హక్కుల దాఖలు అమలు ప్రక్రియ సంక్లిష్టంగా, తక్కువ వనరులతో కూడుకున్నది. పేటెంట్ ఆమోదాల కోసం ఎక్కువసేపు వేచి ఉండటం బలహీనమైన అమలు మేధోసంపత్తి హక్కులదాఖలు చేయడానికి ప్రేరణను తగ్గిస్తుంది. మేధోసంపత్తిహక్కుల నమోదు ముఖ్యంగా పేటెంట్ల అంతర్జాతీయ దాఖలు ఖరీదైనది. విద్యార్థులు, నిపుణులలో కూడా మేధోసంపత్తి హక్కుల విలువ గురించి అవగాహన లేకపోవడం ఒక లోపమే. భారతదేశ ఆర్థికవ్యవస్థ హైటెక్ ఉత్పత్తి ఆవిష్కరణల కంటేసేవల ద్వారా ఎక్కువగా నడపబడుతోంది. భారతదేశం దానిమేధో సంపత్తి విధానాలపై అంతర్జాతీయంగా, ముఖ్యంగా అమెరికా వంటి దేశాల నుండి విమర్శలను ఎదుర్కొంది. దేశంలో మేధోసంపత్తి పర్యావరణ వ్యవస్థను పెంపొందించడానికి, భారత ప్రభుత్వం 2016లో అన్ని మేధోసంపత్తి హక్కులను ఒకే దార్శనిక పత్రంలోకి చేర్చి, మేధోసంపత్తి హక్కుల చట్టాల అమలు, పర్యవేక్షణ సమీక్షకోసం ఒక సంస్థాగత యంత్రాంగాన్ని ఏర్పాటు చేసింది. స్టార్టప్‌లు తమ పేటెంట్, డిజైన్ ట్రేడ్‌మార్క్ అప్లికేషన్‌లను దాఖలు చేయడానికి, ప్రాసెస్ చేయడానికి 2016లోస్టార్టప్‌ల మేధోసంపత్తి రక్షణపథకం వంటి కొన్ని కీలక చర్యలు ప్రారంభించబడ్డాయి. నేషనల్ భారతదేశంలో ప్రభావవంతమైన మేధోసంపత్తి హక్కుల అమలును గుర్తించడానికి ప్రోత్సహించడానికి 13 విభాగాలలో జాతీయ మేధోసంపత్తి అవార్డులను ఏటా ప్రదానం చేస్తారు. పేటెంట్ సముపార్జనను సులభతరం చేయడానికి పేటెంట్స్ (సవరణ) నియమాలు, 2024ను నోటిఫైచేశారు. మేధోసంపత్తి హక్కుల పర్యావరణ వ్యవస్థను మెరుగుపరచడానికి, స్టార్టప్‌లు తమ ఐపీని రక్షించుకోవడానికి ప్రోత్సహించడానికి ఫీజు రాయితీలు ఇవ్వబడ్డాయి. స్టార్టప్‌లు చిన్నసంస్థలకు పేటెంట్లలో 80శాతం వరకు, ట్రేడ్‌మార్క్‌లలో 50శాతం డిజైన్లలో 75శాతంవరకు ఫీజురాయితీ ఇవ్వబడుతోంది. మేధోసంపత్తి దేశ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుంది కాబట్టి, దీర్ఘకాలిక వ్యూహంతో మరిన్ని మేధోసంపత్తి హక్కులని సాధించాలి. •

## పిఒకెలో హమాస్ వచ్చాకే
# పహాల్గాంలో ఉగ్రదాడి

### ఇజ్రాయెల్ రాయబారి రెవెన్ అజర్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిపై ఇజ్రాయెల్ రాయబారి రెవెన్ అజర్ మాట్లాడుతూ అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై హమాస్ జరిపిన దాడిగా పోల్చారు. ఈ రెండు దాడులు పౌరులనే లక్ష్యంగా చేసుకుని జరిగాయని, ఉగ్రవాద గ్రూపుల మధ్య సమన్వయం పెరుగుతోందని హెచ్చరించారు. ఉగ్రవాదులు అన్ని స్థాయిల్లో పరస్పరం సహకరించుకుంటున్నారు. అందుకోసం వారు ఒకరికొకరు అనుకరించడానికి ప్రయత్నిస్తున్నారు. దురదృష్టవశాత్తు ఉగ్రవాద సంస్థలు ఒకరిని ఒకరు ప్రేరేపించుకుంటున్నాయని మనం అంగీకరించాలి. పహల్గాం ఉగ్రదాడికి, 2023 అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై హమాస్ జరిపిన దాడికి మధ్య చాలా పోలికలు ఉన్నాయి. పహల్గాంలో ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్న అమాయకులైన పర్యాటకులపై దాడి జరిగితే,



ఇజ్రాయెల్ ప్రజలు సంగీత వేడుక జరుపుకుంటున్నప్పుడు ఈ దాడులు జరిగాయి. పహల్గాం దాడి జరగక ముందు ఇటీవల హమాస్ నాయకులు పాక్ ఆక్రమిత్ కశ్మీర్ (పీఓకే)లో పర్యటించారు. అక్కడ వారు జైషే మహ్మద్ కార్యకర్తలతో సమావేశమైనట్టు సమాచారం. దీనికి పహల్గాం దాడి మధ్య సంబంధం ఉండొచ్చు అని రెవెన్ అజర్ అనుమానం వ్యక్తం చేశారు.

పహల్గాం దాడిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించిన విధానాన్ని, ముఖ్యంగా బీహార్‌లోని మధుబని సభలో ఆయన చేసిన ప్రసంగాన్ని రెవెన్ అజర్ ప్రశంసించారు. భారత ప్రభుత్వం తీవ్రంగా ఖండించడం తీసుకున్న కఠినమైన చర్యలు, హెచ్చరికలు నాకు ఎంతో ధైర్యం కలిగించాయి. ఉగ్రవాదులకు మద్దతిస్తున్న దేశాలను ప్రపంచం బహిష్కరించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఉగ్రవాదాన్ని దేశాలు నిధులు, ఇంటెలిజెన్స్ సమాచారం, ఆయుధాల రూపంలో మద్దతు ఇస్తున్నాయి. ఇది ఆమోదయోగ్యం కాదు అని రెవెన్ అజర్ స్పష్టం చేశారు. మరోవైపు ఈ పహల్గాం ఉగ్రదాడి, పాకిస్థాన్ చర్యల గురించి భారత్ జీ 20 దేశాలకు సమాచారం అందించింది. గురువారం దిల్లీలో ఉన్న జీ20 దేశాల రాయబారులతో పాటు వ్యూహాత్మక భాగస్వాములతో సమావేశమైన భారత్ కార్యకదర్శి విక్రం మిస్రీ ఈ మేరకు వివరించారు. అలాగే, ఉగ్రవాదంపై భారత్ అనుసరిస్తున్న విధానాన్ని గురించి కూడా తెలిపారు.

# ఇద్దరు ఉగ్రవాదుల ఇళ్లల్లో భారీ పేలుడు

## ఆర్మీ టార్గెట్‌గా లష్కరే ఉగ్రవాదుల కుట్రలు

**శ్రీనగర్, ఏప్రిల్ 25:** పహల్గాం ఉగ్రదాడిలో హస్తం ఉందని భావిస్తున్న లష్కరే తోయిబాకు చెందిన ఇద్దరు ఉగ్రవాదుల ఇళ్లల్లో పేలుడు సంభవించింది. ఆసిఫ్ ఫౌజీ అలియాస్ ఆసిఫ్ షేక్, ఆదిల్ హుస్సేన్‌థోకర్ అలియాస్ ఆదిల్ గురి అనే ఇద్దరు ఉగ్రవాదులు ఇళ్లు ధ్వంసమయ్యాయి. అయితే భద్రతా దళాలు సోదాలు నిర్వహిస్తున్న సమయంలోనే ఈ పేలుళ్లు సంభవించాయని, త్రుటిలో తప్పించుకున్నారని అధికారులు వెల్లడించారు. అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం, పహల్గాం దాడి తర్వాత ఉగ్రవాదుల నివాసాల్లో భద్రతా దళాలు తనిఖీలు నిర్వహించింది. ఈ క్రమంలోనే దక్షిణ కశ్మీర్‌లోని త్రాల్‌కు చెందిన ఆసిఫ్ షేక్ ఇంటికి వెళ్లగా, అక్కడ పేలుడు పదార్థాలు ఉన్నాయని గుర్తించారు. అయితే అవి యాక్టివేట్ అయినట్లు తెలియడం వల్ల అప్రమత్తమైన సిబ్బంది బయటకు వచ్చేశారు. కాసేపటికే భారీగా పేలుళ్లు సంభవించాయి. ఇదే విధంగా అనంత్‌నాగ్ జిల్లాలోని బిజ్‌బెహారా బ్లాక్‌లోని గురి గ్రామానికి చెందిన ఆదిల్ గురి నివాసంలోనూ పేలుడు సంభవించింది. గాలింపు చర్యలకు వచ్చిన సమయంలో ఆర్మీ జవాన్లకు హాని కలిగించాలనే ఉద్దేశంతోనే ఉగ్రవాదులు ముందుగానే తమ ఇళ్లల్లో పేలుడు పదార్థాలు అమర్చి ఉంటారని అధికారులు భావిస్తున్నారు. కావాలనే ఈ నివాసాల సమాచారం భద్రతా దళాలకు అందేలా ప్లాన్ చేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆదిల్ గురి 2018లో చట్టబద్ధంగా పాకిస్థాన్ వెళ్లి, గతేడాది జమ్ముకశ్మీర్‌కు తిరిగి వచ్చాడని అధికారులు తెలిపారు. జమ్ముకు రాకముందు అక్కడ ఉగ్రవాద శిబిరాల్లో శిక్షణ పొందాడని వెల్లడించారు. పహల్గాం ఉగ్రదాడిలో పాల్గొన్న ముగ్గురు టెర్రరిస్టుల స్కెచ్‌లను దర్యాప్తు బృందాలు విడుదల చేశాయి. వీరిని ఆసిఫ్ ఫౌజి, సులేమాన్ షా, అబు తాలాగా గుర్తించారు. మూసా, యూనిస్, ఆసిఫ్ అనే కోడ్‌నేమ్‌లు కూడా ఉన్నట్లు తెలిపింది.



ఆదిల్ థోకర్ అనే మరో ఉగ్రవాదికి కూడా వీరితో సంబంధం ఉందని దర్యాప్తు బృందాలు తెలిపాయి. వీరందరూ జమ్ముకశ్మీర్ కేంద్రంగా పనిచేసే ది రెసిస్టెన్స్ ఫ్రంట్‌లో సభ్యులని చెప్పాయి. ఉగ్రదాడి నుంచి బయటపడిన ప్రత్యక్ష సాక్షులు చెప్పిన వివరాల ఆధారంగా ఈ ఊహా చిత్రాలను గీసినట్లు పేర్కొన్నాయి.

## బీహార్‌లో నీట్ పేపర్ లీకేజీ కేసు..
# ప్రధాన నిందితుడు అరెస్టు



**పాట్నా, ఏప్రిల్ 25:** 'నీట్ యుజి-2024' ప్రవేశ పరీక్ష పేపర్ లీకేజీ కేసులో ప్రధాన నిందితుడైన సంజీవ్ ముఖియాను ఆర్థికనేర విభాగం బృందం చేసింది. గురువారం రాత్రి అతడిని బీహార్ రాజధాని పాట్నాలో అరెస్టు చేశామని ఇఒయు అధికారి నయ్యర్ హుస్సేన్ ఖాన్ వెల్లడించారు. నీట్ పేపర్ లీకేజీ కేసులో సంజీవ్ ముఖియా ప్రధాన నిందితుడు. పేపర్ లీకేజీ అంశం బయటపడగానే అతడు పరారయ్యాడు. అతడిని పట్టుకునేందుకు బీహార్ ప్రభుత్వం ఇటీవల సంజీవ్‌పై రూ.3 లక్షల నజరానా ప్రకటించింది. ఈ క్రమంలోనే అతడు పాట్నాలోని ఒక అపార్టుమెంట్‌లో ఉన్నట్లు సమాచారం అందడంతో అధికారులు అక్కడికి వెళ్లి అతడిని అరెస్టు చేశారు. ముఖియా అరెస్టుతో పేపర్ లీకేజీతో సంబంధం ఉన్న మరింత మంది వ్యక్తుల పేర్లు బయటకు వచ్చే అవకాశం ఉంది. బీహార్‌లోని నలందా జిల్లా నాగర్‌సోనా ప్రాం తానికి చెందిన సంజీవ్ తొలుత సాబూర్ అగ్రికల్చర్ కాలేజీలో పనిచేసేవాడు. అక్కడ పేపర్ లీక్ చేసినట్లు ఆరోపణలు రావడంతో 2016లో అతడిపై వేటు వేశారు. ఆ కేసులో కొన్నాళ్లపాటు జైలుశిక్ష కూడా అనుభవించాడు. అనంతరం నలందా కాలేజీ నూర్‌సరయ్ బ్రాంచ్‌లో టెక్నికల్ అసిస్టెంట్‌గా చేరాడు. నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై మధ్యవర్తులు, విద్యార్థులు సహా 14 మందిని బీహార్ పోలీసులు అరెస్టు చేసి విచారించగా సంజీవ్ ముఖియా పేరు ప్రధానంగా బయటకొచ్చింది.

కాగా సంజీవ్ కుమారుడు శివ్‌కుమార్‌కూ ఈ వ్యవహారంలో ప్రమేయం ఉన్నట్లు తేలింది. అతడు బీహార్ ఉపాధ్యాయ నియామక పరీక్ష పేపర్ లీక్ కేసులో అరెస్టయి ప్రస్తుతం జైలులో ఉన్నాడు. వీరిద్దరూ 'ముఖియా సాల్వర్ గ్యాంగ్' పేరుతో ఓ ముఠాను ఏర్పాటు చేసినట్లు తెలిసింది.

# భారత మూలాలు మరవని ఉషా వాన్స్




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:** జేడీ వాన్స్ కుటుంబం మూడు రోజుల పాటు భారత్‌లో పర్యటించారు. అయితే, భారత సంతతి మూలాలు ఉన్న ఆయన భార్య ఉషా వాన్స్ పైనే అందరి దృష్టి నెలకొంది. భారత మూలాలను మర్చిపోని ఆమె, వారి పిల్లలను భారతీయ సంప్రదాయ దుస్తులు కనువిందు చేశారు. ఈ క్రమంలోనే షాపింగ్ చేసిన ఆమె, పలు వస్తువులును కొనుగోలు చేశారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా సోమవారం భారత్‌కు వచ్చిన జేడీ వాన్స్ కుటుంబం దేశంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. తొలుత దిల్లీలో దిగిన వాన్స్ కుటుంబానికి ఘన స్వాగతం పలికారు. ఆ తర్వతా అక్షర్‌ధామ్ ఆలయానికి వెళ్లి పూజలు చేశారు. అనంతరం జన్‌పథ్‌లో ఉన్న సెంట్రల్ కాటేజ్ ఇండస్ట్రీస్ ఎంపోరియంలో భారత హస్తకళల ఉత్పత్తుల దుకాణానికి వెళ్లి పలు ఉత్పత్తులు కొనుగోలు చేశారు. ఇందులో ముఖ్యంగా తేయాకుతో పాటు అనేక రకాల ఉత్పత్తులను కొనుగొలు చేసినట్లు అక్కడి మేనేజర్ మీటు వజిరాని తెలిపారు. ఇక్కడ జమ్ము కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఉన్న హస్త కళా ఉత్పత్తులు లభిస్తాయి. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఆయన భార్య ఉషా వాన్స్ ఇక్కడికి రావడం చాలా సంతోషంగా ఉంది. వారు ఇక్కడ చాలా సమయం గడిపారు. ప్రతి వస్తువును పరిశీలిస్తూ కొన్నింటిని కొనుగోలు చేశారు. జమ్ము కశ్మీర్‌కు చెందిన కళాకారులు మట్టితో చేసిన ఉత్పత్తులు కొన్నారు. ఉషా మాత్రం తేయాకుతో పాటు తేనెను తీసుకున్నారు. కొన్ని కారణాల వల్ల ధర, బ్రాండ్‌కు సంబంధించిన వివరాలు వెల్లడించలేమని మేనేజర్ తెలిపింది. మూడు రోజుల పాటు సాగిన అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి. వాన్స్ భారత పర్యటన గురువారం ముగిసింది. ఆయన తన భార్య ఉషా వాన్స్, ముగ్గురు పిల్లలతో కలిసి గురువారం ప్రత్యేక విమానంలో అమెరికాకు తిరిగి వెళ్లారు. అంతకుముందు సోమ వారం రాత్రి దిల్లీకి చేరుకున్న వాన్స్ కుటుంబం అక్కడి నుంచి జైపుర్ వెళ్లింది. మంగళవారం జైపుర్‌లోని అంబర్ కోటతో పాటు ప్రపంచ ప్రసిద్ధ తాజ్‌మహల్ కూడా సందర్శించారు.

# అమెరికా కోసమే అన్ని తప్పులు చేశాం..

### పాక్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్

**కరాచి, ఏప్రిల్ 25:** ఉగ్రవాద సంస్థలకు పాకిస్థాన్ మద్దతు ఇస్తున్నట్లు స్వయంగా ఆదేశ రక్షణ మంత్రే అంగీకరించారు. ఉగ్ర సంస్థలకు నిధులు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. పహల్గాం దాడి తర్వాత భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తతలపై పాక్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ మాట్లాడుతూ ఉగ్ర సంస్థలకు నిధులు, ఉగ్రవాదులకు శిక్షణ, మద్దతు వంటివి పాకిస్థాన్ చాలాకాలంగా చేస్తోందన్నది మీరు ఒప్పుకుంటారా అని ప్రశ్నిస్తూ దీనిపై మీ స్పందన ఏంటీ అన్న ప్రశ్నలు రావడంతో ఖవాజా సమాధానమిస్తూ అమెరికా, బ్రిటన్ సహా పశ్చిమదేశాల కోసం మూడు దశాబ్దాల పాటు మేం ఈ చెత్త పనులు అన్నీ చేస్తున్నాం. అయితే అది పెద్ద తప్పు అని మాకు అర్థమైంది. దానివల్ల పాక్ చాలా ఇబ్బందులు



ఎదుర్కొవాల్సి వచ్చింది. అందుకే మీరు ఇప్పుడు నన్ను ఇలా ప్రశ్నిస్తున్నారు. సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా జరిగిన యుద్ధంలో, 9/11 తర్వాత జరిగి దాడుల్లో మేం పాల్గొనకపోయి ఉంటే పాక్‌కు తిరుగులేని ట్రాక్ రికార్డ్ ఉండేదని ఖవాజా అన్నారు. ఇదే ఇంటర్వ్యూలో లష్కరే తోయిబా గురించి ప్రస్తావిస్తూ, అది పాత పేరు అని, ఇప్పుడు తమ దేశంలో దాని ఉనికిలేదని తెలిపారు. అంతేకాకుండా భారతదేశంతో పూర్తి స్థాయిలో యుద్ధం జరగవచ్చని ఆసిఫ్ అన్నారు. ఉగ్రదాడి ప్రతిస్పందనగా చర్యలు పహల్గాంలో ఏప్రిల్ 22న పర్యటకులపై జరిపిన ఉగ్రవాదులు దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనతో భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. కేంద్ర భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సీసీఎస్) సమావేశమై ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత ప్రభుత్వం తీసుకున్న చర్యలు తీసుకుంటుంది. పాక్‌దౌత్యవేత్తకు సమన్లు జారీ చేయడం, సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపి వేయడం, పాకిస్థాన్‌కు సంబంధించి అన్నీ వీసాలపై వేటు, అంతేకాకుండా దాయాది పౌరులను తక్షణమే40 గంటల్లో భారత్ విడిచివెళ్లాలని ఆదేశించింది. అంతేకాకుండా ఇరుదేశాల రాయబార కార్యాలయాల్లో ఉన్న అధికారుల సంఖ్య తగ్గించడం వంటి చర్యలు తీసుకుంది.

## పాక్ ఆర్మీ అదుపులో
# భారత్ జవాన్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:** భారత్ పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితుల వేళ పొరపాటున సరిహద్దు దాటిని జవాన్‌ను దాయాది అదుపులోకి తీసుకుంది. బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ కు చెందిన పీకే సాహును పాకిస్థాన్ రేజంర్లు అదుపులో తీసుకున్నారు. ఈ క్రమంలోనే భారత జవాన్ పీఎస్ సాహూ కుటుంబంతో పాటు స్నేహితులు



ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆయన రాక కోసం ఎదురు చూస్తున్నామని సాహూ తండ్రి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుమారుడి కమాండిగ్ ఆఫీసర్ గురువారంరాత్రి తనకు కాల్ చేసి మాట్లాడారని చెప్పారు. సాహూను సురక్షితంగా విడుదల చేసేందుకు పాకిస్థాన్, భారత్ అధికారుల మధ్య సమావేశం ఉంటుందని చెప్పినట్లు వివరించారు. తన కుమారుడు దేశం కోసం పనిచేస్తున్నాడని, ఆయన సురక్షితంగా విడుదల చేసేందుకు అన్ని రకాల ప్రయత్నాలు జరుగుతాయని ఆశిస్తున్నట్లు వెల్లడించారు. తన కుమారుడు హోలీ పండగకు ఇంటికి వచ్చుడని, మూడువారాల కిందటే తిరిగి వెళ్లాడని వివరించారు. కాగా, సాహూకు భార్య రజినితో పాటు ఏడేళ్ల కుమారుడు ఉన్నాడు. మంగళవారం రాత్రి ఆయనతో మాట్లాడినట్లు భార్య రజిని వాపోయారు. వీలైనంత త్వరగా ఆయన తిరిగి రావాలని కోరుకుటుంటున్నట్లు చెప్పారు. అందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. జవాన్ పీఎస్ సాహూ బంగాల్‌లోని హరిసభ ప్రాంతానికి చెందిన పీకే సాహూ, ప్రస్తుతం బీఎస్ఎఫ్ 182వ బెటాలియన్‌లో పంజాబ్ ఫిరోజ్ పూర్ సరిహద్దు వద్ద విధులు నిర్వర్తిస్తున్నారు. బుధవారం విధులు నిర్వర్తిస్తున్న క్రమంలోనే పొరపాటున సరిహద్దు దాటగా పాకిస్థాన్ రేంజర్లు అదుపులోకి తీసుకున్నారు. అధికారుల సమాచారం ప్రకారం అదుపులోకి తీసుకున్న సమయంలో సాహూ యూనిఫారం ధరించి సర్వీస్ రైఫిల్‌తో ఉన్నాడని చెబుతున్నారు. సరిహద్దు సమీపంలోని చెట్టు కింద కొంతసేపు విశ్రాంతి తీసుకునేందుకు వెళ్లగా అదుపులోకి తీసుకున్నట్లు వివరిస్తున్నారు. అయితే, పీకే సాహూను తిరిగి రప్పించేందుకు బీఎస్ఎఫ్ ఫ్లాగ్ మీటింగ్‌ను ఏర్పాటు చేసినట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి. ఇరుదేశాల మధ్య ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతాయని వెల్లడించారు. కానీ, ఇటీవలె జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలోనే పీకేసాహూను పాక్ అదుపులోకి తీసుకోవడంతో అందరిలోనీ భయం నెలకొంది.

# ఆ పిటిషన్లన్నింటినీ కొట్టివేయాలి..

## సుప్రీంలో కేంద్రం 1330 పేజీలతో అఫిడవిట్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:** వక్ఫ్ సవరణ చట్టంను సమర్థిస్తూ కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు లో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసింది. వక్ఫ్ చట్టం 2025 చట్టబద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లకు సమాధానంగా కేంద్రం కౌంటర్ అఫిడవిట్ వేసింది. ఈ చట్టం చెల్లుబాటును



సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను కొట్టివేయాలని సర్వోన్నత న్యాయస్థానాన్ని కోరింది. ఈ చట్టంలో చేసిన పలు సవరణలు మత స్వేచ్ఛకు సంబంధించిన ప్రాథమిక హక్కులను హరిస్తాయనే తప్పుడు ప్రాతిపదికపై పిటిషన్లు ఉన్నాయని ఆరోపించింది. ఆర్టికల్ 32 ప్రకారం ఒక చట్టాన్ని సుప్రీంకోర్టు సమీక్షించవచ్చని తెలిపింది. కాకపోతే పార్లమెంటరీ ప్యానెల్ ద్వారా సమగ్రమైన, లోతైన, విశ్లేషణాత్మక అధ్యయనం అనంతరమే వక్ఫ్ చట్టానికి సవరణలు చేశామని తెలిపింది. గతంలో ఉన్న నిబంధనలతో ప్రైవేట్, ప్రభుత్వ ఆస్తుల దుర్వినియోగం జరిగిందని ఈ సందర్భంగా సుప్రీంకోర్టుకు కేంద్రం తెలిపింది. ఈ మేరకు 1332 పేజీలతో దాఖలు చేసిన ప్రాథమిక కౌంటర్ అఫిడవిట్‌లో ఈ చట్ట సవరణలను సమర్థించుకుంది. 2013 తర్వాత ఆశ్చర్యకరంగా వక్ఫ్ భూమి భారీగా పెరిగిందని పేర్కొంటూ మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రెటరీ షేర్షా సీ షేక్ మొహిద్దీన్ అఫిడవిట్ దాఖలు చేశారు. వక్ఫ్ చట్టం రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ 72 పిటిషన్లు దాఖలు కాగా వాటిపై ఏప్రిల్ 17న సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ఈ నేపథ్యంలో మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చే ముందు దీనిపై సమాధానం ఇచ్చేందుకు కేంద్రం వారం గడువు కోరగా న్యాయస్థానం అందుకు అంగీకరించింది. ఈ నేపథ్యంలో తాజాగా కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసింది. తదుపరి విచారణ వరకు వక్ఫ్ ఆస్తులను డీనోటీఫై చేయబోమని కేంద్రం కోర్టుకు తెలిపింది. అయితే అప్పటివరకు వక్ఫ్ కౌన్సిల్‌లో ముస్లిమేతరులను సభ్యులుగా నియమించవద్దని సుప్రీంకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను మే 5కు వాయిదా వేసింది.




# మోడీ ఉండగా భారత్‌ను ఏమీ చేయలేరు!

### ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్

**ఉదగమండలం(తమిళనాడు), ఏప్రిల్ 25:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదులు చేసిన దాడిని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఖండించారు. ఉగ్రవాదంతో ప్రపంచానికి ముప్పు పొంచి ఉందని పేర్కొన్నారు. ఈ మేరకు తమిళనాడులోని ఉదగమండలంలోని రాజ్‌భవన్‌లో తమిళ రాష్ట్ర, కేంద్ర, ప్రైవేట్ విశ్వవిద్యాలయాల వైస్‌ఛాన్సలర్ల సమావేశంలో పాల్గొన్న ఆయన, పహల్గాం ఉగ్రదాడి బాధితుల కోసం 2 నిమిషాలు మౌనం పాటించారు. నేను పాజిటివిటీని నమ్ముతాను. అలాగే మనమంతా సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలి. పహల్గాంలో ఉగ్రవాదులు దాడి చేసి అమాయకుల ప్రాణాలు బలిగొన్నారు. దీనిపై దేశంతోపాటు నేను కూడా తీవ్రమైన దుఃఖంతో, ఆగ్రహంతో ఉన్నాను. ఈ ఘటన ఉగ్రవాదం ప్రపంచానికి ముప్పు అనేది తెలియజేస్తుంది. ప్రపంచంలో శాంతిని ప్రేమించే దేశాల్లో భారతదేశం మొదటిది. మూడోసారి ప్రధానిగా ఉన్న మోదీ తన దార్శనిక నాయకత్వంతో అంతర్గతంగా, బాహ్యంగా ఎలాంటి పరిస్థితి ఎదురైనా, దేశాభివృద్ధికి ఆటంకం కలగకుండా చూసుకుంటారనే హామీ ఉంది. ప్రజలు వ్యక్తిగత, రాజకీయ, ఇతర ప్రయోజ నాలకు అతీతంగా జాతీయ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వాలని రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ విజ్ఞప్తి చేశారు. జాతీయ విద్యా విధానం ఒక గేమ్ ఛేంజర్ పాలసీ అని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ అన్నారు. ఈ జాతీయ విద్యా విధానం (ఎన్‌ఈపీ) మన దేశ నాగరితక విలు వలకు అనుగుణంగా ఉంది. ఇది భారతీయ భాషలకు ప్రాధాన్యత ఇస్తుంది. అలాగే ఇది బహుళవిభాగాల అభ్యాసాన్ని ప్రోత్సహిస్తుంది. అందించే విద్య ఉద్యోగ అవకాశాలు మాత్రమే కాదు, వ్యక్తి అభ్యున్నతికి కూడా దోహదం చేస్తుంది. అన్నింటకంటే ముఖ్యంగా ఈ నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ అనేది విద్యార్థులు తమ మాతృభాషలో చదువుకోవడానికి వీలు కల్పిస్తుంది. ఇది మనల్ని వలసపాలన నుంచి బయటకు తీసుకువస్తుంది. ఇది కచ్చితంగా ఒక గేమ్ ఛేంజర్. కానీ సమస్య ఏమిటంటే, విద్యాసంస్థల్లో ఉన్న చాలా మందికి ఈ విధానంగురించి పూర్తిగా తెలియదు. మన భాషలు మనకు గర్వకారణం. అవి మనకు వారసత్వంగా వచ్చాయి. సంస్కృతం, తమిళం, తెలుగు, కన్నడ, హిందీ, బంగ్లా మొదలైన భాషలన్నీ సాహిత్యానికి, జ్ఞానిని బంగారు గనుల్లాంటివి అని ఉపరాష్ట్ర పతి అన్నారు.

## హెచ్-1బి వీసా మోసం కేసు..
# భారతీయుడికి యేడాదికిపైగా శిక్ష

**వాషింగ్టన్, ఏప్రిల్ 25:** అమెరికాలో హెచ్-1బి వీసా మోసం కేసులో భారత సంతతి వ్యక్తి కిశోర్‌కు 14 నెలల జైలుశిక్ష పడింది. దీంతోపాటు నిబంధనలను ఉల్లంఘించినందుకుగానూ 1.25 లక్షల డాలర్లు, ఇతర కారణాల కింద 7,500 డాలర్ల జరిమానా, ప్రత్యేక రుసుము కింద మరో 1,100 డాలర్లు వసూలు చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. నానోసెమోంటిక్స్ సంస్థ సహవ్యవస్థాపకుడిగా ఉన్న కిశోర్‌పై అక్రమ మార్గాల్లో వీసాలు పొందేందుకు ప్రయత్నించినట్లు అభియోగాలు రాగా.. అవి నిజమని దర్యాప్తులో తేలింది. ఇందుకు సంబంధించి గత యేడాదిలోనే నిందితుడు నేరం అంగీకరించగా ఇటీవల శిక్ష ఖరారైంది.
కాలిఫోర్నియాకు చెందిన కిశోర్.. బే ఏరియా టెక్ కంపెనీల కోసం నానోసెమాంటిక్స్ సంస్థ




ద్వారా నైపుణ్యం కలిగిన ఉద్యోగులను సరఫరా చేసి కమీషన్ పొందుతుండేవాడు. ఈ క్రమంలో 2019లో అక్కడ ఉద్యోగాలు అందుబాటులో లేకముందే వీసాలు పొందే చర్యలకు పాల్పడ్డారనే ఆరోపణలు వచ్చాయి. ఇలా హెచ్-1బి వీసాల్లో అక్రమాలకు పాల్పడుతున్నారని గుర్తించిన పోలీసులు కిశోర్‌తోపాటు మరో ఇద్దరిపై వీసా మోసం, కుట్ర కేసులు నమోదు చేశారు.

# పరువు నష్టం కేసులో మేధా పాట్కర్ అరెస్టు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:** పరువునష్టంకేసులో సామాజిక కార్యకర్త నర్మదా బచావో ఆందోళన్ ఉద్యమకారిణి మేధా పాట్కర్‌ను ఢిల్లీపోలీసులు అరెస్టుచేసారు. 2000నాటి ఈ కేసును ప్రస్తుత ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఉన్న వికె సక్సేనా దాఖలుచేసారు. దీనిపై ఇటీవల విచారణజరిపిన న్యాయస్థానం ఆమెకు నాన్‌బెయిలబుల్ వారంట్ జారీచేసింది. ఈ క్రమంలోనే శుక్రవారం పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆమెను కోర్టుముందు హాజరుపరచనున్నారు. మేధా పాట్కర్, వికెసక్సేనాల మధ్య 2000వ సంవత్సరంనుంచి న్యాయపోరాటం కొనసాగుతోంది. నర్మదా బచావో ఆందోళన్‌కు వ్యతిరేకంగా ప్రకటనలు ప్రచురించారనే ఆరోపణలపై వికె సక్సేనాపై ఆమె అప్పట్లో కేసు వేసారు. ఆ సమయంలో ఆయన అహ్మదాబాద్ కేంద్రంగా ఉన్న నేషనల్ కౌన్సిల్‌ఫర్ సివిల్ లిబర్టీస్ అనే ఎన్జీవోకు చీఫ్‌గా ఉన్నారు. మరోవైపు ఒక టివిఛానెల్ ఇంటర్వ్యూలో తనను కించపరిచేలా వ్యాఖ్యలు చేసారని, పరువునష్టం కలిగించేలా పత్రికా ప్రకటనలు జారీ చేసారని ఆరోపిస్తూ పాట్కర్‌పై వికె సక్సేనా సైతం రెండు కేసులు దాఖలు చేసారు.

# పోప్ చివరి దర్శనం కోసం లక్షల మంది

## పరిశుభ్రతకు గంట మాత్రమే చర్చి మూత

**వాటికన్, ఏప్రిల్ 25:** ప్రజా సందర్శన కోసం సెయింట్ పీటర్స్ బసిలికా చర్చిలో ఉంచిన పోప్ ఫ్రాన్సిస్ పార్థివదేహానికి నివాళు లర్పించడానికి ప్రపంచం నలు మూలల నుంచి లక్షలాది మంది తరలి వస్తున్నారు. అనుకున్న దానికంటే ఎక్కువ మంది భక్తులు, అభిమానులు చివరి దర్శనం కోసం బారులు తీరుతుండటంతో సెయింట్ బసిలికా చర్చిని రాత్రంతా తెరచే ఉంచారు. గురువారం ఉదయం ఒక గంట మాత్రమే చర్చిని పరిశుభ్రం చేయడం కోసం మూసి ఉంచినట్లు వాటికన్ వర్గాలు తెలిపాయి. గత సోమవారం స్ట్రోక్ కారణంగా మరణించిన 88 యేళ్ల పోప్ ఫ్రాన్సిస్ చివరి చూపు కోసం గంటల తరబడి మౌనంగా క్యూలో నిలబడ్డ భక్తులు తమకు ఆయనపై ఉన్న ప్రేమాభిమా నాలను చాటుతున్నారు. వాటికన్ నగరంలోని కన్సిలియాజోన్ నుంచి సెయింట్ పీటర్స్ స్క్వేర్ మీదుగా బసిలికాకు చేరడానికి అనేక గంటలు పట్టినా ఖాతరు చేయకుండా నెమ్మదిగా ముం దుకు సాగుతున్నారు. బుధవారం అర్ధరాత్రి నుంచి గురువారం తెల్లవారుజాము వరకూ లైన్ లోనే నిలుచున్నా ఎమిలియానో ఫెర్నాండెజ్ 'ఇక్కడ ఎంతసేపు వేచి ఉన్నానన్నది సమస్యే కాదు. ఎందుకంటే ఆయన పట్ల నా అభిమానాన్ని చూప`డానికి ఇదే చివరి అవకాశం' అన్నారు.



**ప్రపంచం ఆనందభరిత ప్రదేశం కావాలన్నదే పోప్ సందేశం:** సాదాసీదా శవపేటికలో ఉంచిన పోప్ ఫ్రాన్సిస్ పార్థివదేహాన్ని ప్రజా దర్శనం కోసం బుధవారం సెయింట్ పీటర్స్ బసిలికా చర్చికి తీసుకొచ్చారు. ఆయన అంత్యక్రియలు శనివారం జరగనున్నాయి. '12 సంవత్సరాల పాటు పోప్ పీఠంపై ఉన్న ఫ్రాన్సిస్ పేదల పట్ల అవ్యాజమైన ప్రేమ కురిపించడంతోపాటు అన్ని వర్గాలనూ కలుపుకొని వెళ్లేలా పనిచేశారు. ఆ కారణంగా ఆయన ఛాందస వర్గాల నుంచి విమర్శలకు గురయ్యారు కూడా. ప్రపంచాన్ని ఆనందభరిత ప్రదేశంగా మార్చాలన్నదే ఆయన సందేశం'

**జాతీయ జెండా అవనతం:** పోప్ ఫ్రాన్సిస్ పట్ల గౌరవ సూచకంగా ఆయన అంత్యక్రియలు జరిగే శనివారం నాడు భారత్‌లో దేశవ్యాప్తంగా అన్ని భవనాలపై జాతీయ జెండాను అవనతం చేస్తారు. ఆరోజు అధికారికంగా ఎలాంటి వినోద కార్యక్రమం నిర్వహించబోమని కేంద్రం గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. తనువు చాలించిన పోప్ ఫ్రాన్సిస్ పట్ల గౌరవం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం మూడు రోజులు అధికారిక సంతాప దినాలుగా ప్రకటించిన విషయం విదితమే. దేశంలో ఈ నెల 22, 23 తేదీల్లో సంతాపదినాలు పాటించారు. అంత్యక్రియలు జరిగే శనివారం చివరి సంతాప దినం పాటిస్తారు. పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము హాజరుకానున్నారు.



# హైదరాబాద్‌లో అట్టహాసంగా భారత్ సమ్మిట్ ప్రారంభం

### 100కుపైగా దేశాల ప్రతినిధులతో హెచ్ఐసిసి వేదికగా భారీ సమావేశం

### హైదరాబాద్ డిక్లరేషన్ నేటికి వాయిదా, నేడు రాహుల్, ఖర్గే వచ్చే అవకాశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 25:** పెట్టుబడులు, న్యాయం, ప్రపంచ శాంతి, అహింస అనే మహత్తర లక్ష్యాలతో ప్రతిష్ఠాత్మక భారత్ సమ్మిట్-2025 శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. నగరంలోని హైటెక్స్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్(హెచ్ఐసిసి)లో రెండు రోజుల పాటు ఈ సమ్మిట్ జరగనుంది. ఈ అంతర్జాతీయ సదస్సుకు 100కు పైగా దేశాల నుంచి 450 మందికి పైగా ప్రతినిధులు హాజరయ్యారు. భారత్ సమ్మిట్‌కు విచ్చేసిన వివిధ దేశాల ప్రతినిధులకు తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా అపూర్వ స్వాగతం లభించనుంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు సాంప్రదాయబద్ధమైన బోనాలు, డప్పు చప్పుళ్లతో వారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను తెలియజేసే ప్రత్యేక స్టాల్‌ను ఏర్పాటు చేశారు. ఈ స్టాల్ సందర్శకులకు రాష్ట్ర ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాలపై సమగ్ర అవగాహన కల్పించనుంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారులను ఆకర్షించడం, అంతర్జాతీయ స్థాయిలో న్యాయం, శాంతిని నెలకొల్పడం, అహింసా మార్గాన్ని ప్రోత్సహించడం ఈ సమ్మిట్ ప్రధాన ఉద్దేశాలు. ఈ సమ్మిట్ ప్రపంచ వేదికపై భారత దేశ ప్రాముఖ్యతను మరింతగా చాటిచెబుతుందని భావిస్తున్నారు. ఈ అత్యంత ముఖ్యమైన సమ్మిట్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొననున్నారు. శనివారం రోజు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ)కి చెందిన అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్ వంటి ప్రముఖులు కూడా ఈ సదస్సులో పాల్గొని తమ విలువైన అభిప్రాయాలను పంచుకోనున్నారు.

రెండు రోజుల్లో వివిధ దేశాల ప్రతినిధులు పెట్టుబడుల అవకాశాలు, అంతర్జాతీయ సంబంధాలు, శాంతి స్థాపన వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చలు జరపనున్నారు. భారత్ సమ్మిట్ -2025లో మొదటి రోజు కార్యక్రమంలో షేపింగ్ న్యూ మల్టీలేటరిజం అనే అంశంపై జరిగిన డెలిగేట్స్ సదస్సులో పాల్గొన్న ఐటీ, ఇండస్ట్రీస్ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కేంద్ర మాజీ మంత్రి పల్లంరాజు, వివిధ దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. జరుగుతున్న భారత్ సమ్మిట్-2025లో ఫ్యాక్ట్ వర్సెస్ ఫిక్షన్-కౌంటరింగ్ డిస్ఇన్‌ఫర్మేషన్ అనే అంశంపై జరిగిన డెలిగేట్స్ సదస్సులో సమాచార పౌర సంబంధాలు, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వివిధ దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఫ్యాక్ట్ వర్సెస్ ఫిక్షన్ అంశంపై చర్చలో కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ తప్పుడు సమాచారం సమాజంలో అశాంతికి కారణం అవుతుందని అభిప్రాయపడ్డారు. ఒక హక్కుగా డిజిటల్ లిటరసీ కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. గ్రామ స్థాయిలో ట్రూత్ కమిటీలు వేయాలని కోరారు. సచ్ బతావో దేశ్‌కో అనే నినాదంతో జాతీయ స్థాయిలో ఉద్యమం చేస్తామని అన్నారు. ఏదైనా సమాచారం షేర్ చేసే ముందు ఆలోచించు అనే సందేశం ఇస్తాం. బాధ్యతాయుతమైన మీడియాను బలపరుస్తామని ప్రకటించారు. ఈ సదస్సుకు కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్‌సింగ్, సల్మాన్ ఖుర్షీద్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టిపిసిసి ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. కాగా, కేంద్రం శుక్రవారం సంతాప దినంగా ప్రకటించడంతో భారత్ సమ్మిట్‌లో పలు కార్యక్రమాలు శనివారం నాటికి వాయిదా పడ్డాయి. సిఎం రేవంత్‌రెడ్డి భారత్ సమ్మిట్‌కు వెళ్లే కార్యక్రమాన్ని రద్దు చేసుకుని సాయంత్రం నెక్లెస్ రోడ్‌లో క్యాండిల్ ర్యాలీకి వెళ్ళారు. దీంతో భారత్ సమ్మిట్ వేదికగా జరగాల్సిన హైదరాబాద్ డిక్లరేషన్ ప్రకటన కార్యక్రమం శనివారం నాటికి వాయిదా పడింది. భారత్ సమ్మిట్ శనివారం సాయంత్రం ముగియనుంది.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతు ప్రత్యక్షంగా ఇస్తే..పరోక్షంగా బిఆర్ఎస్ ఇచ్చింది

### బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ఎంఐఎం, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు మూడు వేర్వేరు పేర్లతో ఉన్నా, అంతర్గతంగా ఆ పార్టీల ఆలోచన ఒక్కటేనని, ఆ పార్టీల కార్యాలయాలు వేర్వేరుగా ఉండొచ్చు కానీ, లోపల మాత్రం అవి ఒకే పార్టీలా నడుస్తున్నాయని బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. శుక్రవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్‌లో జరిగిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ నేతలు, ఎంఐఎం వేరు అని చెప్పారు, కానీ అదే సమయంలో ఎంఐఎం నేతలు ఎవ్వరితోనూ మైత్రి లేదన్నారు. కానీ చివరికి అసలు స్వరూపం బయటపడిందన్నారు. 15 నిమిషాలు పోలీసులను పక్కన పెడితే హిందువులను నామరూపాలు లేకుండా చేస్తామన్న ఎంఐఎం పార్టీకి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలిపిందన్నారు. ప్రత్యక్షంగా కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు ఇస్తే, పరోక్షంగా బిఆర్ఎస్ పార్టీ ఎంఐఎంకు ఈ ఎన్నికల్లో మద్దతిచ్చిందన్నారు. హిందువులకు వ్యతిరేకంగా మాట్లాడినవాళ్లకు తాము రాజకీయంగా మద్దతిచ్చినా తమకేం కాదనే రీతిలో కాంగ్రెస్, బిబీఆర్ఎస్ పార్టీలు వ్యవహారం నడుపుతున్నా యన్నారు. కేవలం మూడే నియోజకవర్గాల్లో పరిమితమైన ఎంఐఎం పార్టీకి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల కారణంగా ఈరోజు ఏడుగురు శాసనసభ్యులకు చేరిందన్నారు.



ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న సిఎం ప్రజావాణి స్టేట్ నోడల్ ఆఫీసర్ దివ్యదేవరాజన్.

## ప్రజావాణికి అందిన దరఖాస్తులు 291

**హైదరాబాద్ (బేగంపేట) ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 291 దరఖాస్తులు అందాయి. వీటిలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సం బంధించి 123, విద్యుత్ శాఖకు సంబంధించి 17, రెవెన్యూ శాఖకు సంబం ధించి 38, ఇందిరమ్మ ఇళ్ల కోసం 61 దరఖాస్తులు వచ్చాయి. ప్రవాసీ ప్రజావాణికి 1, ఇతర శాఖలకు సంబంధించి 51 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న మహిళలు, గిరిజన శాఖ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజా భవన్‌కు తరలివచ్చారు. వారి సమస్యలను విన్న దివ్య దేవరాజన్ ప్రత్యే కంగా వారి సమస్యను విన్నారు. ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి వారి సమస్యలు తెల్సుకుని అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించారు.

# బ్యారేజీ నిర్మాణంలో లోపించిన నాణ్యత

### సికెంట్ పైల్స్ లోపభూయిష్ఠ నిర్మాణంతో మేడిగడ్డ కుంగుబాటు

### డిజైన్లు, నిర్మాణం, పర్యవేక్షణ అంతా లోపభూయిష్టం

### అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో సైతం ఇదే తరహాలో లోపాలు

### బ్యారేజీలపై అధ్యయనం చేయాలి.. ఎన్డీఎస్ తుది నివేదికలో స్పష్టీకరణ

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** సికెంట్ పైల్ లోపభూయిష్ఠ నిర్మాణంతోనే మేడిగడ్డ కుంగుబాటు జరిగిందని, అన్నారం, సుందిళ్ల బ్యారేజిలు ప్రతిపా దించిన స్థలంలో కూడా మేడిగడ్డ తరహాలోనే భూభౌతిక స్థితిపై సరైన పరిశోధనలు చేయలేదని దీనితో పునాదుల కింద నేల కోతకు గురై నీటి ప్రవాహ ఉధృతిలో కయ్యలు కొట్టి పెద్దపెద్ద గోతులు ఏర్పడే ప్రమాదం ఇంకా పొంచి ఉందని కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌పై జాతీయ ఆనకట్టలభద్రతా ప్రాధికార సంస్థ ఇచ్చిన నివేదికలో పేర్కొంది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజిల నిర్మాణంలో నాణ్యత పాటించకపోవడం, బ్యారేజి రూపురేఖలు తయారీలో లోపాల కారణంగా బ్యారేజి ఆకృతిలో అనేక లోపాలు పొడసూపుతున్నాయని ఎన్‌డిఎస్ఎ నిపుణులు అభిప్రాయపడ్డారు. మేడిగడ్డ బ్యారేజ్ ఏడవ బ్లాక్ పూర్తిగా తొలగించి కట్టాలని సూచించారు. మేడిగడ్డ వద్ద తెలంగాణ నీటిపారుదలశాఖ అత్యుత్సాహంతో అధ్యయన పరీక్షలకు ముందే గ్రౌటింగ్తో బుంగలను మూసివేయడంతో వైఫల్యానికి కారణాలు తెలిపే ప్రాథమిక వైపరిత్య దృశ్యం అంచనా వేయకుండా ఆ ప్రదేశంలో చేసిన మార్పుల వల్ల నష్టం జరిగిందని జాతీయ ఆనకట్టల భద్రతా ప్రాధికార సంస్థ అభిప్రాయపడింది. మేడిగడ్డ కుంగుబాటు విశ్లేంచడానికి 22 బోర్ రంధ్రాలు చేసి జియోటెక్నికల్ పరీక్షలను నిర్వహించాలని ఎన్డీఎస్ఏ ప్రతిపాదించగా, కేవలం 9 రంధ్రాలు చేసి పరీక్షలు చేశారని, మేడిగడ్డ బరాజ్ డిజైన్ల తయారీ, నిర్మాణం కోసం నిర్వహించిన జియోటెక్నికల్ పరీక్షలు పునాదుల కింద భూగర్భంలోని వైవిధ్యాన్ని తెలుసుకోవడానికి ఏ మాత్రం సరిపోవు నీటిపారుదలశాఖ అధి కారుల ఉదాసీ నతపై కూడా నివేదికలో పే ర్కొంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగ మైన మేడిగడ్డ బరాజ్ నిర్మాణంలో నాణ్య పర్యవేక్షణ కొరవడటం కూడా ఏడవ బ్లాక్ కుంగిపోయిందని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నిపుణుల కమిటీ తేల్చింది.

బరాజ్ పునాదుల కోసం వేసిన సికెంట్ పైల్స్ మేల్ ఫిమేల్ నీటిని, బురదను నిలువరించేలా నిర్మించకపోవడతో విఫలమైనట్టు నిర్ధారించింది. దీంతో ఇసుక భారీగా కొట్టుకుపోయి పునాదుల కింద పెద్దపరిమాణంలో బుంగలు ఏర్పడ్డాయని నిర్ధారించింది. మేడిగడ్డ బ్యారేజి ఎగువన 20, 21 పియర్ల మధ్య ఏర్పడిన భారీ గుంత, 17వ పియర్‌కు దిగువన ఏర్పడిన గుంతలే దీనికి సంకేతమని స్పష్టం చేసింది. సికెంట్ పైల్స్ విఫలం కావడంతోనే మేడిగడ్డ బరాజ్ కుంగిందని పేర్కొంది. బరాజ్లో ఇలాంటి బుంగలు మరిన్ని ఉండటానికి ఆస్కారముందని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు మళ్లీ జరగవచ్చని హెచ్చరించింది. అన్నారం, సుందిళ్ల బరాజ్ సికెంట్ పైల్స్ నిర్మాణంలో సైతం ఇదే తరహా వైఫల్యాలున్నట్టు గుర్తించింది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్ల వైఫల్యాలపై సుదీర్ఘ అధ్యయనం అనంతరం కమిటీ రూపొందించిన తుది నివేదికలో ఈ విషయాన్ని స్పష్టం చేసింది. మేడిగడ్డ బరాజ్ డిజైన్లు, నిర్మాణాన్ని పరీక్షించాక ఎన్నో లోపాలను గుర్తించినట్టు కమిటీ తెలిపింది. నిర్మాణానికి ముందు నిర్వహించిన సైట్ పరిశోధనలు, మోడల్ స్టడీస్, హైడ్రాలిక్, స్ట్రక్చరల్ అండ్ జియో టెక్నికల్ డిజైన్, నిర్మాణం, నాణ్యత పర్యవేక్షణ, నిర్వ హణ, పర్యవేక్షణతోపాటు బరాజ్ రక్షణకి సంబంధించిన అం శాలలో లోపాలు ఉన్నట్లు నిర్ధారణ చేశారు. బ్యారేజిల ప్రతిపాదిత స్థలంలో ముందుగానే ఏలాంటి భూభౌతిక పరిస్థితిపై పరిశోధనలు నిర్వహించకుండానే నిర్మాణం చేయడానికి పూనుకోవడం కూడా ఆక్షేపణ చేశారు. అన్నారం, సుందిళ్ల బరాజ్ లోకేషన్లు మార్చాలని హైపవర్ కమిటీ నిర్ణయం తీసుకుందని నిపుణుల కమిటీ తప్పుబట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల మూడు బ్యారేజీలు పెను ప్రమాదంలో ఉన్నాయని జాతీయ ఆనకట్టల భద్రతా ప్రాదికారసంస్థ నివేదికను కేంద్రంకు అందజేసింది. కాళేశ్వరం నిరుపయోగం ఏడవ బ్లాక్ మళ్ళీ నిర్మించినా పొరుగున ఉన్న ఇతర బ్లాకుల్లో కూడా ఇదే తరహాలో సీకెంట్‌కటాఫ్ వాల్ దెబ్బతినలేదని నిర్థారించలేమని మళ్ళీ బ్యారేజి రీడిజైన్ చేయాలని పేర్కొంది. నిర్మాణ లోపాలు, డిజైన్ లోపాలు, నాణ్యత తనిఖీ లేకపోవడం, నీటి ఒత్తిడి ఎంత అన్నదానిపై తప్పుడు అంచనాలు... అన్నీ కలిసి సీకెంట్ ఫైల్స్ నుంచి నీటి లీకేజి జరిగిందని పేర్కొన్నారు. బ్యారేజ్ ఎగువ, దిగువల్లో రంధ్రాలు పడ్డాయని తేల్చింది. మూడు బ్యారేజీలకు విస్తృత, పెను నష్టం జరిగిందని పేర్కొంది. ఈ నష్టం ఇక్కడితోనే ఆగదని, నీటి ఒత్తిడి ఎక్కువైతే మొత్తం పూర్తి బ్యారేజీలకే ప్రమాదమని పేర్కొంది. మూడు బ్యారేజీల్లోని ప్రతి ఒక్కటి ఈ ప్రమాదపుటంచులో ఉంటాయని తెలిపింది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు దెబ్బతిన్న నేపథ్యంలో ఏం చేయాలన్న దానిపై ఎన్‌డీఎసఏను నివేదిక ఇవ్వాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం గతంలో కోరిన సంగతి తెలిసిందే. పలు పరీక్షలు చేసిన అనంతరం, దాదాపు 14 నెలల అధ్యయనం తర్వాత ఎన్‌డీఎసఏ తన నివేదికను గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి పంపించింది. నివేదికలో అనేక కీలక సిఫార్సులు చేసింది. సమగ్ర పునర్ నిర్మాణ డిజైన్ చేయాలని, జియో ఫిజికల్ పరీక్షలు, జియో టెక్నికల్ పరీక్షలు చేసి, నీటి ప్రవాహ త్వరణం నిర్ణారణ చేసే పరిశోధక పనిముట్టును ఉపయోగించి ఈ పునర్ నిర్మాణ రీడిజైన్ చేయాలని చెప్పింది. బ్యారేజీ నిర్మాణంలో షీట్‌పైల్స్ వినియోగించాలి దానికి భిన్నంగా సీకెంట్ పైల్స్ వాడారని అక్కడి భూభౌతిక పరిస్తితికి అది సరిపడదని క్రమంగా పిల్లర్ల కింది నుంచి ఇసుక జారి,

## హైదరాబాద్ 'స్థానిక' ఎన్నికల్లో మజ్లిస్ గెలుపు

### మీర్జారియాజ్ ఉల్‌హాసన్ విజేత

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా మీర్జా రియాజ్‌ఉల్ హసన్ ఎఫెండి ఎన్నికయ్యారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని పన్వర్



గెలుపొందిన మీర్జా రియాజ్ ఉల్‌హాసన్ ఎఫెండికి ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న ఆర్ఒ అనురాగ్ జయంతి

హాల్‌లో నిర్వహించిన కౌంటింగ్‌లో ఎఫెండి గెలిపొందినట్లు ఎన్నికల అధికారి అనురాజ్ జయంతి ప్రకటించారు. శుక్రవారం ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఓట్ల లెక్కింపు ఉదయం 10 గంటల లోపు ముగిసింది. ఈఎన్నికల్లో 88 ఓట్లు పోల్ కాగా అందులో ఏ.ఐ.ఎం.ఐ.ఎం అభ్యర్థి మీర్జా రియాజ్ ఉల్ హసన్ ఎఫెండి 63 ఓట్లు రాగా, బిజెపి అభ్యర్థి డా.ఎన్.గౌతమ్‌రావు 25 ఓట్లు కు పోలయ్యాయని తెలిపారు. గెలుపొందిన అభ్యర్థికి రిటర్నింగ్ అధికారి అనురాగ్ జయంతి డిక్లరేషన్ సర్టిఫికెట్ ను అందజేశారు. అలాగే ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని, పోలింగ్, కౌంటింగ్ నిర్వహణలో ఏవిధమైన సమస్యలు తలెత్తకుండా ప్రశాంతంగా ముగిశాయని తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడంలో సహకరించిన ఎన్నికల విభాగపు అధికారులు, సిబ్బంది, ఎన్నికల విధుల్లో పాల్గొన్న సిబ్బందికి, పోలీస్ యంత్రాంగం, మీడియా ప్రతినిధులకు రిటర్నింగ్ అధికారి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సిగా ఎన్నికైన ఎఫెండీ మాట్లాడుతూ హైదరాబాద్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తనకు ఎమ్మెల్సీ అవకాశం కల్పించిన ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసి, అక్బరుద్దీన్ ఒవైసిలకు కృతజ్ఞతలు తెలిపారు.

అంతకుముందు బిజెపి అభ్యర్థి గౌతంరావు మాట్లాడుతూ ఎంఎల్‌సి ఎన్నిక ద్వారా బిఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎంలు ఒక్కటేనని తేటతెల్లమైందని నగర ప్రజలకు ఆపార్టీలను నమ్మొద్దన్నారు. భవిష్యత్‌లో జరిగే ఎన్నికల్లో ప్రజలకు బిజెపికి అండగా నిలవాలని కోరారు.

## స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాల్లో బిజెపిదే నైతిక విజయం

### బిజెపి అభ్యర్థి గౌతంరావు

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాల్లో నైతిక విజయం తమదేనని బిజెపి అభ్యర్థి డాక్టర్ గౌతంరావు అన్నారు. శుక్రవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో సమావేశంలో మాట్లాడారు. ఈ ఎన్నికలు హైదరాబాద్ ప్రజలను అవమానించే విధంగా జరిగాయన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఎంఐఎం అడుగుజాడల్లో పనిచేస్తున్నా యనేది మరోసారి బట్టబయలైందన్నారు. ఎంఐఎంకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ ఉన్నదని, గత ఎన్నికల్లో కూడా ఎంఐఎంతో కాంగ్రెస్ అంటకాగుతున్న విషయం తెలిసిందేనన్నారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి లేకున్నా ఎంఐఎంకు మద్దతు తెలిపిందన్నారు. అదేవిధంగా ఎంఐఎం గెలుపు కోసం పరోక్షంగా బిఆర్ఎస్ సహకరించిందని, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ఎంఐఎం కనుసన్నల్లో పనిచేస్తున్న పార్టీలేనని అర్థమైందన్నారు. రెండు పార్టీలు నాటకాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. పాతబస్తీ నుంచి ఎంఐఎం మిగతా ప్రాంతాలకూ విస్తరించి నట్లయితే ఎంఐఎం నాయకుల ఆగడాలు మరింత మితిమీరిపోయే ప్రమాదం ఉందన్నారు. ఇదే జరిగితే ప్రజలు వారి ఆస్తులను సైతం వదులుకొని వలసవెళ్లే పరిస్థితి ఎదురవుతుంది. బిఆర్ఎస్ పార్టీ ఈ ఎన్నికలను బహిష్కరించాలని పిలుపు నివ్వడం అప్రజస్వా మికంగా, రాజ్యాంగ వ్యతిరేకంగా మాట్లాడినవిగానే మేం పరిగణిస్తూ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశామన్నారు.

## ఎంఐఎంకు మద్దతుగా దొంగచాటుగా ఓటేసిన కాంగ్రెస్

### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీకి జాతీయ పార్టీగా చెప్పుకునే అర్హతను లేదని, ఒక దొంగల ముఠా, దోపిడీ ముఠాలా మారి పోయిందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాల ద్వారా ఎంఐఎం, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల అపవిత్ర కలయిక ఏ విధంగా ఉంటుందో తేటతెల్లమైందన్నారు. ఎంఐఎంకు మద్దతిస్తున్నామని బాహాటంగా చెప్పుకోలేని హీనస్థితికి కాంగ్రెస్ పార్టీ చేరిందన్నారు. ఎంఐఎంకు మద్దతుగా దొంగచాటుగా ఓటేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు.

బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో కార్పొరేటర్లను ఓటు వేయొద్దని నియంత్రించి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు వ్యతిరేకంగా పనిచేసిన మతోన్మాద ఎంఐఎం పార్టీకి బిఆర్ఎస్ ఇచ్చిన పరోక్ష మద్దతు ప్రజల్ని అవమానపరచడమే అన్నారు.



సహాయక చర్యలు కొనసాగుతున్న దృశ్యం

## చివరి దశకు చేరుకున్న సహాయక చర్యలు

**నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** నాగర్ కర్నూల్ జిల్లాలోని శ్రీశైలం ఎడమ గట్టు ఎస్ఎల్‌బిసి సొరంగంలో కొనసాగుతున్న సహాయక చర్యలు చివరి దశకు చేరుకున్నాయి. సొరంగంలో చిక్కుకున్న ఆరుగురి కోసం 62 రోజులుగా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. మట్టి, బురద తొలగింపు దాదాపు పూర్తి అయినప్పటికీ డేంజర్ జోన్ సమీపంలో మాత్రం సహాయక చర్యలు ప్రారంభించలేదు. ప్రభుత్వం ఈ విషయంపై ఈరోజు ఏదో ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఆ తర్వాత సహాయక చర్యలు కొనసాగే అవకాశం ఉంది.

## చర్లపల్లి స్టేషన్‌కు వెళ్లాలంటే జంకుతున్న ప్రయాణికులు

### రవాణా సదుపాయాన్ని మరిచిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**హైదరాబాద్ (తార్నాక), ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** ఎంతో ఆర్భాటంగా కేంద్ర ప్రభుత్వం చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభించింది కాని ప్రయాణికులకు సరైన రవాణా సదుపాయాలు కల్పించడంలో విఫలమైందని రైల్వే ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రైల్వే ప్రయాణ ఖర్చులకన్న వివిధ ప్రాంతాల నుంచి స్టేషన్‌కు చేరుకోవాలంటే అధనంగా భారం పడుతోందంటున్నారు ప్రయాణికులు. సరైన రోడ్డు సదుపాయం ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్వయంగా సీఎంకు లేఖరాసినా సమస్య పరిష్కారం కావడంలేదు. దీనికి తోడు సికింద్రాబాద్ స్టేషన్ పునరాభివృద్ధిలో భాగంగా అనేక రైళ్లను చర్లపల్లి, కాచిగూడ, నాంపల్లికి మళ్లించారు. ఏ రైలును ఎటు మళ్లించారో తెలియక ప్రయాణికుల్లో గందరగోళం నెలకొంటోంది. చర్లపల్లికి చేరుకునేందుకు ఆపసోపాలు పడాల్సి వస్తోంది. కొన్ని ఎంఎంటీఎస్ లు ఆర్టీసీ బస్సులు నడుస్తున్నప్పటికి అవి సమయానికి చేరుకోలేకపోతున్నామని ప్రయాణికులు వాపోతున్నారు. రాత్రివేళ చర్లపల్లి నుంచి ఇళ్లకు చేరుకునేందుకూ అనేక అవస్థలు పడాల్సి వస్తుందని గగ్గోలు పెడుతున్నారు. ఉప్పల్ నుంచి హబ్సిగూడకు వచ్చి అక్కడి నుంచి చర్లపల్లికి వెళ్లాలంటే బస్సులు సమయానికి రావడంలేదు. క్యాబ్‌లు బుక్ చేయాలను కుంటే అవి సమయానికి బుక్ కావడంలేదంటున్నారు. ఆటోవాలాలు ఇదే అదునుగా భావించి రూ.600 డిమాండ్ చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.



స్టేషన్‌కు సరైన రవాణా సదుపాయం లేక తీవ్రఇబ్బందులు పడుతున్న రైలుప్రయాణికులు

సికింద్రాబాద్ స్టేషన్ లో నిత్యం 250 జతల రైళ్లు రాకపోకలు సాగిస్తుంటాయి. నిర్మాణ పనుల దృష్ట్యా వీటిలో ఇప్పటికే 6 జతల రైళ్లను చర్లపల్లి టెర్మినల్ కు మళ్లించారు. మరో 26 జతల రైళ్లను తాత్కాలిక పద్ధతిలో ఇతర స్టేషన్ల మీదుగా నడుపుతున్నారు. 113 రోజుల పాటు అధిక సంఖ్యలో ప్లాట్ ఫామ్ లు మూసేస్తుండటంతో 60 జతల రైళ్లు బయలుదేరే టెర్మినళ్లను మార్చుతున్నారు.
తొలుత 5, 6 ప్లాట్ ఫేమ్ ఆ తర్వాత రెండేసి చొప్పున మూసేసి పనులు కొనసాగించాలని దక్షిణ మధ్య రైల్వే భావిస్తోంది. ఇందులో భాగంగా చర్లపల్లి టెర్మినల్ కు 20, మల్కాజిగిరికి 4, నాంపల్లి (హైదరాబాద్)కు 2, కాచిగూడకు 2, ఉందానగర్‌కు 2 రైళ్లను మార్చారు. చర్లపల్లికి మళ్లించిన రైళ్లు చర్లపల్లి మీదుగా నిత్యం 17 రైళ్లు, 9 వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించేవారు. తాజాగా మళ్లించిన రైళ్లతో ప్రయాణికుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. తిరుపతి ఆదిలాబాద్, లింగంపల్లి, కాకినాడ టౌన్, కాజీపేట హదాప్సర్, లింగంపల్లి విశాఖపట్టణం, సంబల్ పూర్, నాందేడ్, విశాఖపట్టణం నాందేడ్, నర్సాపూర్, నాగర్సోల్, వాస్కోడిగామా జస్‌దిహ్, మచిలీపట్నం సాయి నగర్ షిర్డీ, విశాఖ పట్నం ఎల్.టీ.టీ ముంబయి రైళ్లను మళ్లించారు. వీటితో పాటు చర్లపల్లి రైల్వేస్టేషన్‌ను అదనపు స్టాపేజీగా చేర్చారు. సికింద్రాబాద్ సిర్పూర్ కాగజ్ నగర్, గుంటూరు సికిం దరాబాద్ రైళ్లు చర్లపల్లి రైల్వేస్టేషన్లోనే ఆగుతాయి. దీంతో 30వేల వరకు ప్రయాణికులు వచ్చే అవకాశం ఉంది. చర్లపల్లి టెర్మినల్ ప్రారంభమై నెలలు గడుస్తున్నా.. పూర్తిస్థాయి అప్రోచ్ రోడ్లు సిద్ధం కాలేదు. మల్లాపూర్ మార్గంలో ఆర్టీసీ బస్సులు నడుస్తున్నా అవి ప్రయాణికులకు అనుగునంగా ఏర్పాటు చేయడంలేదు. స్టేషన్ చేరుకోవాలంటే చుట్టూ తిరిగి రావాల్సి వస్తోందని ప్రయాణికులు వాపోతున్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో రవాణ సదుపాయాన్ని కల్పించాలని ముక్త కంఠంతో కోరుకుంటున్నారు.



కెసిఆర్‌కు బహిరంగ లేఖను విడుదల చేసిన జాజుల శ్రీనివాస్‌గౌడ్

## బిఆర్ఎస్ రజతోత్సవ సభలో అధ్యక్ష పదవి బిసిలకు ప్రకటించాలి

### కెసిఆర్‌కు జాజుల శ్రీనివాస్‌గౌడ్ బహిరంగ లేఖ

**హైదరాబాద్ (సైఫాబాద్), ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ వరంగల్‌లో రజతోత్సవాలు జరుపుకుంటున్న నేపథ్యంలో సభలో పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవిని బిసిలకు, అలాగే బిసిల రాజకీయ పాలసీని ప్రకటించాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాజీ సిఎం కెసిఆర్‌ను డిమాండ్ చేశారు. రెండున్నర దశాబ్దాల పాటు టిఆర్ఎస్, బిఆర్ఎస్ జెండాలను మోసింది ఎస్సీ, ఎస్టీ, బిసిలేనని కాని పదవులు అనుభవించింది ఒక్క కెసిఆర్ కుటుంబమేనని ఆరోపించారు. ఈ మేరకు శక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కెసిఆర్‌కు బహిరంగ లేఖను విడుదల చేసి సవాల్ విసిరారు. 10 ఎళ్ళు అధికారంలో ఉన్నప్పుడు, 16 నెలల పాటు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎప్పుడు కూడా కెసిఆర్ ప్రజల సమస్యలు పట్టించుకోకుండా ఉన్నారని, వరంగల్ సభకు బిసి, ఎస్సీ, ఎస్టీలు ఎందుకు రావాలని ఆయన ప్రశ్నించారు. ఈ సభలో దళితులను సిఎం చేస్తారా? లేక బిసిలను సిఎం చేస్తారా? ప్రకటించాలని లేకపోతే ఆ సభకు ఘోరి కడతామని ఆయన హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమకారులు ఆచార్య జయశంకర్, కొండా లక్ష్మణ్‌బాపూజీ, ఆలే నరేంద్ర, విజయశాంతి, ఈటెల రాజేందర్‌ను తీవ్రంగా అవమానించి పార్టీ నుంచి బహిష్కరించిన చరిత్ర కెసిఆర్‌దేనని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిల రిజ్వేషన్‌ల శాతాన్ని కోత కోసింది కూడా కెసిఆర్‌యేనని, వీటికి ఆయన బహిరంగ క్షమాపణ చెప్పాలని శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. పార్టీ పదవులు, నియోజకవర్గాల ఇన్‌చార్జీల నియామకాలు, వచ్చే అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో బిసిల జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో బిసి నేతలు బాలగోని బాలరాజ్‌గౌడ్, కుల్కచర్ల శ్రీనివాస్‌గౌడ్, యెలికట్టి విజయ్ కుమార్‌గౌడ్, అయిలి వెంకన్నగౌడ్, శ్యామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి చర్చలకు ముందుకు రావాలి

### బీజాపూర్-తెలంగాణ సరిహద్దుల్లో సైనిక చర్య నిలిపివేయాలి

### మావోయిస్టు నార్త్‌వెస్ట్ సబ్‌జోనల్ బ్యూరో రూపేష్

**చర్ల, ప్రభాతవార్త :** శాంతి చర్చలకు ముందుకు రావాలని, బీజాపూర్ -తెలంగాణ సరి హద్దుల్లో కొనసాగుతున్న ముట్టడి నిర్మూలన సైనిక చర్య తక్షణమే నిలిచి వేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) నార్త్ -వెస్ట్ సబ్‌జోనల్ బ్యూరో రూపేష్ శుక్రవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. శాంతి చర్చల ద్వారా సమస్య పరిష్కారం కావాలని అందరూ కోరుకుంటున్నా రని, శాంతి చర్చలకు మా పార్టీ ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుందని, శాంతి చర్చలకు సంబంధించి మా పార్టీ కేంద్ర కమిటీ లేఖలు కూడా జారీ చేసిందని, విశ్వాస రాహిత్యాన్ని తొలగించేందుకు మా వైపు నుంచి నిరంతర ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. అయితే ప్రభుత్వ ఉద్దేశం వేరేలా కనిపిస్తోందని, శాంతి చర్చల ద్వారా సమస్యను పరిష్కరించే అవకాశం ఉన్నప్పటికీ అణచివేత, హింసాకాండ ద్వారా సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. దీని ఫలితంగా, బీజాపూర్‌తెలంగాణ సరిహద్దులో భారీ సైనిక ఆపరేషన్ ప్రారంభమైందని తెలిపారు. ఈ ప్రచారాన్ని వెంటనే ఆపాలని, బలగాలను ఉపసంహరిం చుకోవాలని, చర్చల ద్వారా సమస్యను పరిష్కరించే మార్గాన్ని అనుసరించి అనుకూల వాతావరణాన్ని కల్పించాలని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నామని కోరారు. ఈ మార్గం సానుకూల ఫలితాలను ఇస్తుందని, తుపాకీతో సమస్యను పరిష్కరించడానికి, ప్రభుత్వం అమలు చేస్తున్న కాగర్ సైనిక్ ప్రచారాన్ని ఒక నెల పాటు వాయిదా వేయాలనే మా విజ్ఞప్తికి ప్రభుత్వం సానుకూల స్పందన కోసం ఆశతో ఎదురుచూస్తామని తెలియజేశారు.

# భార్యను చూసేందుకు నగరానికి పాకిస్తానీ

## అదుపులోకి తీసుకున్న పోలీసులు

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** నగరంలో ఉన్న భార్యను చూసేందుకు దుబాయ్‌లో ఉన్న పాకిస్తానీ యువకుడు హైదరాబాద్‌కు చేరాడు. గుట్టుచప్పుడు కాకుండా పర్యటించడంతో విశ్వసనీయ సమాచారంతో పోలీసులు నిఘాపెట్టి పట్టుకున్నారు. పాకిస్తాన్‌కు చెందిన మహ్మద్ ఫయాజ్ దుబాయ్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. నాల్గు రోజుల క్రితం జమ్ముకశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడితో సదరు దేశ పౌరుల రాకపోకలను నిషేదించింది. అయితే ఈ విషయం తెలుసుకున్న అతను భార్యను కలిసేందుకు జవాన్ల కళ్లుగప్పి నేపాల్ నుంచి దేశంలోకి ప్రవేశించారు. అటూ నుంచి నేరుగా హైదరాబాద్‌కు చేరుకోవడంతో పోలీసులు అప్రమ త్తమయ్యారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు ఆచూకీ ఆరా తీసి అరెస్ట్ చేశారు.

# కృష్ణస్వామి కస్తూరిరంగన్ మృతికి

## సిఎం రేవంత్‌రెడ్డి,కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిల సంతాపం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 25:** ప్రముఖ శాస్త్రవేత్త, ఇస్రో మాజీ చైర్మన్, పద్మ విభూషణ్ డాక్టర్ కృష్ణస్వామి కస్తూరి రంగన్ మృతి పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సంతాపం తెలియజేశారు. భారతీయ అంతరిక్ష పరిశోధనా రంగంలో కస్తూరి రంగన్ విశేష సేవలు అందించారని గుర్తుచేసుకున్నారు. 1994 నుంచి 2003 వరకు ఇస్రో చైర్మన్‌గా, ముఖ్యంగా పీఎస్ఎల్వీ, జీఎస్ఎల్వీ ప్రయోగాల్లో వారు పోషించిన పాత్ర దేశం మరిచిపోదని అన్నారు.రాజ్యసభ సభ్యుడిగా, జేఎన్‌యూ వైస్ ఛాన్సలర్‌గా, కేంద్ర ప్రభుత్వ అంతరిక్ష విభాగం కార్యదర్శిగా, ప్రణాళికా సంఘం సభ్యుడిగా అనేక పదవుల్లో విశేష సేవలు అందించిన డాక్టర్ కస్తూరి రంగన్ మరణం దేశం ఒక గొప్ప ఖగోళ శాస్త్రవేత్తను కోల్పోయిందని పేర్కొన్నారు. భగవంతుడు వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సానుభూతిని తెలియజేశారు. ప్రముఖ సైంటిస్ట్, ఇస్రో మాజీ చైర్మన్ డా.కె.కస్తూరి రంగన్ మృతి పట్ల కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా స్పందించారు.భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మాజీ చైర్మన్ డాక్టర్ కె. కస్తూరి రంగన్ పరమపదించారని తెలిసి తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు.భారతీయ తను ప్రతిబింబిస్తూ, భవిష్యత్ భారతానికి పునాదులు వేసేలా నూతన జాతీయ విద్యావిధానంను రూపొందించిందని తెలిపారు. అంతేగాక భారతదేశ అంతరిక్ష రంగంతోపాటుగా విద్యారంగంలో సంస్కరణల కోసం వారు చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఇక వారి జీవితం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను అంటూ ఓం శాంతి అని ట్వీట్ చేశారు.

# 2003 డిఎస్‌సి ఉపాధ్యాయులకు

## పాత పెన్షన్ వర్తింపచేయాలి

### ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 2003 డిఎస్‌సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింప చేస్తేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నల్గొండ-వరంగల్-ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం 2003 డిఎస్‌సి ద్వారా నియామకమైన ఉపాధ్యాయులు పిఆర్‌టియూటిఎస్ రాష్ట్ర కార్యాలయం, నారాయణగూడలో ఎమ్మెల్సీ తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో సంఘ అధ్యక్షులు గుండు లక్ష్మణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు పేరి వెంకట్ రెడ్డితోపాటు 2003 డిఎస్‌సి బాధ్యులు శశిధర్ శర్మ, ఎడ్ల కిషన్, మోహన్‌రావు, సంతోష్, సబ్బని శ్రీనివాస్, విజయలక్ష్మీ, శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. 2003 డిఎస్‌సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపచేయడానికి ఇటీవల ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందచేశామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 57/4, 57/5 మెమోల ఆధారంగా పాత పెన్షన్ వస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్‌లో పాత పెన్షన్ ఇచ్చి కొత్త పెన్షన్ ద్వారా నియామకమైన ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానాన్ని వర్తింపచేసిందని తెలిపారు. కాబట్టి ముఖ్యమంత్రికి ఈ అంశాన్ని వివరించడం జరిగిందన్నారు. సిఎంకిచ్చిన వినతి పరిశీలన జరుగుతుందని... రాబోయే రెండు, మూడు నెలల్లోనే 2003 డిఎస్‌సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వర్తింపచేయిస్తామని తెలిపారు.

# సారీ నాన్న.. నాకు బతకాలని లేదు

## నా కొడుకు జాగ్రత్త అంటూ అద్దంపై రాసి సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని ఆత్మహత్య

**జగిత్యాల టౌన్, ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా కేంద్రం లోని పోచమ్మ వాడ కు చెందిన టెకీ ప్రసన్న లక్షి ్మ బుధవారం రాత్రి ఆత్మహత్య చేసుకుంది చేసుకుంది. ఆత్మహత్యకు ముందు ప్రసన్న లక్షి ్మ అద్దంపై తనకు



బ్రతకాలని లేదని, తన కొడుకును అత్తమామలకు ఇవ్వకుండా మీరే జాగ్రత్తగా చూసుకోండి నాన్న అంటూ రాసింది. ప్రసన్న లక్షి ్మని వెల్గటూర్ మండలం రాముసూరి గ్రామానికి చెందిన గాంధారి తిరుపతికి 2023 లో వివాహం జరిగింది. భార్యాభర్తలిద్దరూ సాఫ్ట్వేర్ ఉద్యోగులు కాగా సంవత్సరం క్రితం బాబు పుట్టడంతో ప్రసన్నలక్షి ్మ ఉద్యోగం మానేసింది. ఇటీవల కుమారుడి మొదటి పుట్టినరోజు వేడుకలు సైతం ఘనంగా నిర్వహించారు. ఇటీవల జగిత్యాలలోని పుట్టింటికి వచ్చిన ప్రసన్న లక్షి ్మ బుధవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. అయితే గత కొంతకాలంగా భర్తతోపాటు అత్తమామలు ప్రసన్న లక్షి ్మని వేధింపులకు గురి చేస్తున్నట్లు బంధువులు ఆరోపించారు. దైవ దర్శనానికి తిరుపతి వెళ్లాల్సి ఉండగా ప్రసన్నలక్షి ్మ ఆత్మహత్య చేసుకుందని తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మంత్రులు అప్రమత్తంగా ఉండాలి

## రేవంత్‌రెడ్డి ఫోన్లు ట్యాప్ చేయిస్తున్నారు: కెటిఆర్ తీవ్రఆరోపణలు

## కాంగ్రెస్, బిజెపి కలిసి కుట్ర రాజకీయాలు చేస్తున్నాయని విమర్శ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 25:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. స్వయంగా ముఖ్యమంత్రి తమ కేబినెట్‌లోని మంత్రుల ఫోన్లను ట్యాప్ చేయిస్తున్నారని అన్నారు. శుక్రవారం ఒక మీడియా సంస్థ ప్రతినిధితో మాట్లాడుతూ కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోని మంత్రులంతా అప్రమత్తంగా ఉండాలని కేటీఆర్ సూచించారు. సీఎం రేవంత్ రెడ్డికి తన పదవికి ఎక్కడ ముప్పు వాటిల్లుతుందోనన్న భయం పట్టుకుందని, అందుకే నిత్యం భయపడుతూ మంత్రుల ఫోన్లను ట్యాపింగ్ చేయిస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్‌ను అప్రతిష్ఠపాలు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తుంటే, బీజేపీ నేతలు



ఆయనకు మద్దతు పలుకుతున్నారని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీలు కలిసి కుట్రపూరిత రాజకీయాలకు పాల్పడుతున్నాయని ఆయన మండిపడ్డారు. రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్రంలో ఏ ఒక్క గ్రామంలో కూడా వంద శాతం రుణమాఫీ జరగలేదని అన్నారు. రుణమాఫీ చేసినట్లు నిరూపిస్తే తాను రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నానని మరోసారి సవాల్ విసిరారు. ఢిల్లీ అధిష్ఠానాన్ని ప్రసన్నం చేసుకునే హడావిడిలో ముఖ్యమంత్రి ఉంటే, మంత్రులు రాష్ట్రాన్ని ఎలా దోచుకోవాలా అని ఆలోచిస్తున్నారని విమర్శించారు. కొందరు పెద్దల ప్రయోజనాల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ గాలి మాటలేనని, వీటిని నమ్మి ప్రజలు మోసపోయారని అన్నారు. మోసపు హామీలతోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రజలు ఇప్పుడు వాస్తవాన్ని గ్రహించారని, అందుకే కేసీఆర్ సభల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని కేటీఆర్ తెలిపారు.

# ప్రభాకర్‌రావు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ

## ఫోన్‌ట్యాపింగ్ కేసు..

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 25:** ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ఐజీ ప్రభాకర్‌రావు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటీషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. ఆయన తరఫున ప్రముఖ న్యాయవాది సి.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ప్రభాకర్‌రావు ప్రస్తుతం అమెరికాలో ఉన్నారని, ముందస్తు బెయిల్ ఇస్తే వెంటనే హైదరాబాద్‌కు వస్తారని కోర్టుకు వివరించారు. ఆయన 30 ఏళ్లకు పైగా వివిధ హోదాల్లో పని చేశారని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం ఆయన క్యాన్సర్‌తో బాధపడుతున్నారని వివరించారు.

ఇదే కేసులో నిందితుడిగా ఉన్న శ్రవణ్‌రావు ముందస్తు బెయిల్ పొందారని అందువల్ల ప్రభాకర్‌రావుకు కూడా ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. బెయిల్ ఇస్తే దర్యాప్తునకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నారని, రాజకీయ కక్ష సాధింపు చర్యగా ఫోన్ ట్యాపింగ్ కేసు పెట్టారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ సాక్ష్యాలను ధ్వంసం చేశారన్నది నిజం కాదని వాదించారు. పోలీసుల తరఫున లూద్రా వాదనలు వినిపించారు. 65 ఏళ్ల వయస్సు ఉందన్న సాకుతో ప్రభాకర్‌రావు దర్యాప్తు నుంచి తప్పించుకోలేరని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు పూర్తి ఆధారాలు ఉన్నాయని, హార్డ్‌డిస్క్‌లను ధ్వంసం చేసి నీళ్లలో పడేసినట్లు దర్యాప్తులో తేలిందని లూద్రా న్యాయస్థానానికి వివరించారు. ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయొద్దని కోరారు. ఇరువైపు వాదనలు విన్న న్యాయస్థానం తదుపరి విచారణను ఈనెల 29కి వాయిదా వేసింది.

# పహల్గాం ఉగ్ర ఘాతుకంపై భారత్ సమ్మిట్ తీవ్రదిగ్భ్రాంతి

## ఐక్యత.. సామరస్యం, రాజ్యాంగ విలువలపై దాడిగా ప్రకటన

## కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న సమ్మిట్ దేశ, విదేశీ ప్రతినిధులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 25:** పహల్గామ్‌లోజరిగిన అనాగరిక ఉగ్రవాద దాడి పై భారత్ సమ్మిట్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. హైదరాబాద్‌లో శుక్రవారం ప్రారంభమైన సదస్సులో పాల్గొన్న వంద దేశాలకు చెందిన ప్రగతిశీల పార్టీలకు చెందిన ప్రతినిధులు, ప్రముఖులు ఈ మేరకు సం యుక్త ప్రకటన విడుదల చేశారు. 'పహల్గామ్‌లో జరిగిన అనాగరిక ఉగ్రవాద దాడి పట్ల మేం తీవ్ర దిగ్భ్రాంతి చెందుతున్నాం. ఉగ్ర దాడిలో 26 మంది అమాయక పౌరులు మరణించారు, అనేక మంది గాయపడ్డారు.

భారత ప్రజలకు మేం సంఫీుభావాన్ని తెలియజేస్తున్నాం. ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండి స్తున్నాం. శాంతియుత పౌరులపై ఇటువంటి క్రూరమైన చ ర్యలకు స మా జంలో స్థానం లేదు. ఈ క్రూర దాడులు ఐక్య త, శాంతి, సా మరస్యం అనే రాజ్యాంగ విలువలపై చేసిన ప్రత్యక్ష దాడి' అని పేర్కొన్నారు. సాయంత్రం నెక్లెస్ రోడ్‌లో కాం గ్రెస్ పార్టీ నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీలో భారత్ సమ్మిట్‌కు హాజరైన దేశ,విదేశ ప్రతినిధులు పాల్గొని ఉగ్రవాద దాడిపై ఆందోళన వ్యక్తం చేశారు.



# ఎస్సీ గురుకుల అగ్రికల్చర్ కాలేజీకి 100 ఎకరాలు!

> బెజ్జంకిలో స్థలాన్ని పరిశీలించిన సొసైటీ సెక్రటరీ అలగు వర్షిణి
>
> ఈ యేడాదే భవనాల నిర్మాణం పూర్తి
>
> రూ. 100 కోట్లతో కాలేజ్, హాస్టల్ భవనాల నిర్మాణం

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మానకొండూరు నియోజకవర్గంలో ఎస్సీ గురుకుల అగ్రికల్చర్ కాలేజీని ప్రారంభించనున్నారు. ఈ అగ్రికల్చర్ కాలేజీని 100 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు సంబంధించిన స్థలాన్ని ఎస్సీ గురుకుల సొసైటీ కార్యదర్శి డాక్టర్ విఎస్ అలగు వర్షిణి శుక్రవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్‌తో కలిసి పరిశీలించారు. ఎస్సీ గురుకుల సొసైటీ అధ్వర్యంలో 2023లో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం అగ్రికల్చర్ కాలేజీని ఏర్పాటు చేస్తూ జీవో ఎంఎస్ నంబర్ 09ని ఎస్సీ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ద్వారా జారీ చేసింది. జీవో జారీ కాగానే అదే ఏడాది అంటే 2023-24 విద్యా సంవత్సరంలో అడ్మిష న్లను తీసుకు న్నారు. కానీ అగ్రికల్చర్ కాలేజీకి ఎక్కడా స్థలం కేటాయించలేదు. పైగా అందుకు కావల్సిన మౌలిక సదుపాయాలను కేటాయించలేదు. వీటన్నింటికంటే ప్రధానమైన రాష్ట్రంలో కొనసాగుతున్న అగ్రికల్చర్ యూనివర్సిటీ నుంచి గుర్తింపు సైతం లేదు. దీంతో 2023లో అగ్రికల్చర్ యూనివర్సిటీ ఎస్సీ గురుకుల సొసైటీ అగ్రికల్చర్ కాలేజీ విద్యార్థులకు పరీక్షలను సైతం నిర్వహించ లేదు. 2024-25లోనూ అడ్మిషన్లను తీసుకున్నారు. వారిది కూడా అదే పరిస్థితిగా కొనసాగింది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నేపథ్యంలో ఎస్సీ గురుకుల సొసైటీ అధ్వర్యంలో కొనసాగున్న అగ్రికల్చర్ కాలేజీకి ప్రత్యేకంగా స్థలాన్ని కేటాయించాలని కోరుతూ సొసైటీ కార్యదర్శి ప్రభుత్వానికి లేఖ రాశారు. దీంతో స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అగ్రికల్చర్ కాలేజీకి స్థలాన్ని కేటాయించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దీంతో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తన నియోజకవర్గంలోని బెజ్జంకిలో స్థలం ఉన్నట్టుగా చెప్పడంతో.. జిల్లా కలెక్టర్ పరిశీలించారు. దీంతో స్థలాన్ని పరిశీలించడానికి ఎస్సీ గురుకుల సొసైటీ కార్యదర్శి డాక్టర్ విఎస్ అలగు వర్షిణి, జిల్లా కలెక్టర్‌తోపాటు ఇతర రెవిన్యూ అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అలగు వర్షిణి మాట్లాడుతూ ఎస్సీ గురుకుల సొసైటీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన అగ్రికల్చర్ కాలేజీకి ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ అనుబంధ గుర్తింపు లభించడమే కాకుండా.. ఐకార్ గుర్తింపు కూడా లభించిందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాదిలో బెజ్జంకిలో సుమారు 100 ఎకరాల స్థలాన్ని పరిశీలించామని.. అక్కడ అగ్రికల్చర్ కాలేజీని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. భవనాల నిర్మాణాలను ఈ ఏడాది పూర్తి చేయనున్నట్టు తెలిపారు. ఇప్పటికే రూ. 49 కోట్లు అందుబాటులో ఉన్నాయని.. మొత్తంగా సుమారు రూ. 100 కోట్లతో ఇక్కడ కాలేజీ, హాస్టల్, అడ్మినిస్ట్రేషన్ భవనాల నిర్మాణాలను పూర్తి చేయనున్నట్టు తెలిపారు. అగ్రికల్చర్ కాలేజీలో 120 సీట్లు అందుబాటులో ఉండనున్నాయని తెలిపారు. కాలేజీ కో-ఎడ్యుకేషన్ మోడ్‌లో కొనసాగనుందని తెలిపారు. అగ్రికల్చర్ కాలేజీలో 75 శాతం సీట్లను ఎస్సీ విద్యార్థులకు కేటాయించనున్నట్టు తెలిపారు.

# మెరుగైన శిక్షణతో ఉత్తమ సేవకులుగా తీర్చిదిద్దుతాం : ఇఒ శ్యామలరావు

**తిరుమల,ఏప్రిల్ 25ప్రభాతవార్తప్రతినిధి:** ప్రణాళికా బద్దంగా శ్రీవారిసేవకులకు మెరుగైన శిక్షణ ఇచ్చి,అత్యుత్తమ సేవకులుగా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ సిద్దంచేశామని టిటిడి ఇఒ జె.శ్యామలరావు తెలిపారు. ప్రవాసాంధ్రులు కూడా శ్రీవారిసేవ చేసేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని టిటిడి సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవిని ఆదేశించారు. శ్రీవారి సేవపై మెరుగైన శిక్షణను పుట్టపర్తి, ఈశా ఫౌండేషన్, ఆర్ట్ఆఫ్‌లివింగ్ తదితర సంస్థల నుండి అభిప్రాయాలను సేకరించారన్నారు. ఆయా నిపుణుల అభిప్రాయాలను క్రోడీకరించాలని సూచించారు. శుక్రవారం సాయంత్రం తిరుపతి టిటిడి పరిపాలన భవనంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్, డీన్ అల్లాడి రాజ్‌మోహన్, రవాణా జిఎం శేషారెడ్డి, డిప్యూటీ ఇఒ రాజేంద్రకుమార్, డివైసిఎఫ్ శ్రీనివాసులు,క్యాటరింగ్ అధికారి శాస్త్రితో కలసి శ్రీవారిసేవకులకు మెరుగైన శిక్షణ పై సమీక్షించారు. తిరుమలకు దేవుని దర్శనార్థం వచ్చే భక్తులకు శ్రీవారి సేవకులు మరింత మెరుగైన సేవలందించేలా శిక్షణ నివ్వాలన్నారు. ముఖ్యంగా దక్షిణభారతదేశం నుండి శ్రీవారిసేవ చేయడానికి సేవకులు అధికంగా తిరుమలకు వస్తున్నారన్నారు. ప్రణాళికాబద్దంగా వీరికి శిక్షణనిచ్చి ఉత్తమసేవకులుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాస్థాయిలోనూ ,ప్రాంతీయ స్థాయిలోనూ ,తిరుమలలో శిక్షణనిచ్చేందుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు.

# టిటిడి ఆధీనంలోకి శారదాపీఠం మఠం భవనం !

**తిరుమల,ఏప్రిల్ 25ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల గోగర్భమ్‌డ్యామ్ సమీపంలోని విశాఖ శారదాపీఠం మఠంకు చెందిన అక్రమనిర్మాణ భవనాన్ని టిటిడి స్వాధీనం చేసుకునేందుకు చర్యలు చేపడుతోంది. ఇప్పటికే ఈ అక్రమనిర్మాణ భవనంపై హైకోర్టు వెలువరించిన తీర్పు ఆధారంగా టిటిడి నోటీసులు జారీచేసి భవనాన్ని స్వాధీనం చేసుకోనుంది. మఠాలపేరుతో తిరుమలలో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని, గత వైసిపి ప్రభుత్వంలో, గత ట్రస్ట్‌బోర్డు పెద్దలు నిబంధనలకు విరుద్ధంగా పర్యావరణం దెబ్బతినేలా శారదాపీఠంకు స్థలం ఇవ్వడం, నిర్మించిన ఆరు అంతస్థులను తొలగించాలని పలువురు హిందూసంఘం స్వామీజీలు డిమాండ్ చేశారు. విశాఖశారదాపీఠంకు చెందిన మఠం నిర్మాణంలో 4అంతస్థులకు అనుమతినిస్తే ఆరు అంతస్థులు నిర్మించారని ,5 చదరపు గజాలకు అనుమతినిస్తే 10వేల గజాల్లో అక్రమ కట్టడాలను నిర్మించారని స్వామీజిలు హైకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో తిరుమలలోని విశాఖ శారదాపీఠం మఠం ఖాళీ చేయాలంటూ టిటిడి అధికారులు నోటీసులు కూడా ఇచ్చారు. ప్రస్తుత టిటిడి ధర్మకర్తలమండలి తిరుమలలోఅక్రమనిర్మాణాలపై కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అక్రమనిర్మాణాలపై దృష్టి సారించారు.

# ఈ ఏడాది తిరుమలేశునికి సాలకట్ల బ్రహ్మోత్సవాలే !

**తిరుమల,ఏప్రిల్ 25ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి రానున్న సెప్టెంబర్‌నెలలో సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించేలా తిరుమల తిరుపతి దేవస్థానం ముహూర్తం ఖరారుచేసింది. సాధారణంగా అధికమాసం వచ్చినపుడు మాత్రమే ఏడుకొండలపై రెండు సార్లు దేవదేవునికి అంగరంగవైభవంగా సాలకట్ల,నవరాత్రి బ్రహ్మోత్సవాల పేరుతో తొమ్మిదిరోజులు కలియుగవైకుంఠంగానే జరిపిస్తారు. ఈ ఏడాది ఒక బ్రహ్మోత్సవం తొమ్మిదిరోజులు నిర్వహించేందుకు టిటిడి ప్రణాళికలు రూపొందించింది. ఈ ఏడాది సెప్టెంబర్ 24వతేదీ నుండి అక్టోబర్ 2వతేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఆ తొమ్మిదిరోజులు ఉదయం, రాత్రి వాహనసేవలతో తిరుమల మాఢవీధులు భక్తజనంతో నిండిపోతాయి. ఈ ఏడాది ఒక్కటే బ్రహ్మాండనాయకుడి బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. తొమ్మిదిరోజులు ఉదయం పూట వాహనసేవలు 8గంటలకే మొదలవుతాయి. రాత్రి వేళ వాహనసేవలు 7గంటలకు ఆరంభవుతాయి. సెప్టెంబర్ 23వతేదీ మంగళవారం సాయంత్రం అంకురార్పణం జరగనుంది. 24న సాయంత్రం ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవ ఘట్టానికి శ్రీకారంపడుతుంది. తొలివాహనసేవగా 24వతేదీ బుధవారం రాత్రి పెద్దశేషవాహన సేవతో వాహనసేవలు మొదలవుతాయి. తొమ్మిదిరోజుల బ్రహ్మోత్సవాల్లో అత్యంత ప్రాధాన్యత ఉన్న వాహనసేవల్లో సెప్టెంబర్ 24వతేదీ సాయంత్రంధ్వజారోహణం,ఆ రాత్రికి పెద్దశేషవాహనం, ఐదవరోజు సెప్టెంబర్ 28వతేదీ ఆదివారం రాత్రికి గరుడవాహనసేవ, 29న సాయంత్రం స్వర్ణరథం, అక్టోబర్ 1వతేదీ ఉదయం రథోత్సవం, అక్టోబర్ 2వతేదీ ఉదయం చక్రస్నానం, రాత్రికి ధ్వజావరోహణం ఘట్టాలు ప్రధానమైనవి. బ్రహ్మోత్సవాలకు ఆరంభ సూచికంగా విశేష ఘట్టంగా ధ్వజారోహణం ప్రత్యేకత సంతరించుకుంటుంది.

# వక్ఫ్ సవరణ చట్టంపై పిల్.. సుప్రీంలో తేలాక చూద్దామన్న హైకోర్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 25:** వక్ఫ్ సవరణ చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేయొద్దంటూ దాఖలైన ప్రజాప్రయోజన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. ఆక్ట్ పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఈ పిల్‌ను దాఖలు చేసింది. వక్ఫ్ సవరణ చట్టంలోని పలు సెక్షన్లను పిటిషన్‌లో సవాల్ చసింది. అయితే, వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీంకోర్టులో విచారణ జరుగు తోందని, అక్కడ తేలిన తర్వాత ఈ పిటిషన్‌ను పరిశీలిద్దామని హై కోర్టు తెలిపింది. తదుపరి విచారణను వేసవి సెలవుల తర్వాతకు వాయిదా వేసింది.

# ఆర్‌యుపిపి రాష్ట్ర అధ్యక్షుడుగా శానమోని నరసింహులు ఎన్నిక

## ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గం

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్(ఆర్‌యూపిపి) టీఎస్ అధ్యక్షులుగా శానమోని నరసింహులు, ప్రధాన కార్యదర్శిగా బద్దిరాజు శశి యాదవ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం హైదరాబాద్‌లో మెజారిటీ సభ్యులచే జరిగిన కార్యవర్గం సమావేశంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను ఏక్రగీవంగా ఎన్నికైనట్టు అధ్యక్షులు నరసింహులు తెలిపారు. శుక్రవారం ఉదయం నాగోల్ బండ్లగూడ శ్రీచైతన్య హైస్కూల్‌లో జరిగిన రాష్ట్ర సర్వ సభ్య సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులుగా శానమొని నరసింహులు ప్రధాన కార్యదర్శిగా బద్దిరాజు శశి యాదవ్ కోశాధికారిగా లెంకల రామ్‌రెడ్డిలను వివిధ జిల్లాల ప్రతినిధులు ఎన్నుకున్నారు. ఎన్నికల్లో సిద్దిపేట, నారాయణపేట, వనపర్తి, మెదక్, సూర్యాపేట, నల్లగొండ, రంగారెడ్డి, నాగర్ కర్నూల్, యాదాద్రి భువనగిరి, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వికారాబాద్, నిర్మల్, సిరిసిల్ల, జగిత్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, పెద్దపల్లి జిల్లాలకు చెందిన రాష్ట్ర, జిల్లా ప్రతినిధులు ప్రత్యక్షంగా పాల్గొని రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారని తెలిపారు. అనంతరం జరిగిన సమావేశంలో సంఘం గౌరవ సలహాదారు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ భాషా పండితుల ప్రమో షన్ల విషయంలో ముఖ్యమంత్రి చొరవ వల్లనే సాధ్యమైందని, ప్రజాస్వామ్య ప్రక్రియను అనుసరించి పండిత పరిషత్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులుగా నరసింహులు ప్రధాన కార్యదర్శిగా శశి యాదవ్ కోశాధికారిగా రామ్ రెడ్డిలను ఎన్నుకోవడం హర్షనీయమన్నారు. ఆర్‌యూపిపి వ్యవస్థాపక ఉపాధ్యక్షురాలు అనురాధ మాట్లాడుతూ పండితుల ప్రమోషన్ల కోసం కృషి చేసిన సంఘంగా నరసింహులు నేతృత్వంలోని కమిటీకి గుర్తింపు ఉందన్నారు.

# సికిందరాబాద్‌లో భారీగా నగదు కలకలం

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** సికింద్రాబాద్‌లోని ఓ గోదాంలో భారీగా నగదు బయటపడడం సంచలనంగా మారింది. సుమారు రూ.8కోట్ల కట్టలను చూసి పోలీసులు కంగుతిన్నారు. హవాలా డబ్బు అని భావించి తరలించేందుకు ఇక్కడ నిల్వ ఉంచినట్లు తొలుత అనుమానించారు. లోతుగా విచారించగా బ్యాంకుల ఏటీఎంల్లో నగదు నింపే ఓ ప్రైవేటు ఏజన్సీకి చెందినదని గుర్తించారు.

# వ్యవసాయంలో ఎఐ వినియోగంపై బిట్స్ పిలానీతో టైఅప్

## ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయాల మధ్య అవగాహన ఒప్పందం

**హైదరాబాద్ (అత్తాపూర్) ఏప్రిల్ 24, ప్రభాతవార్త :** వ్యవసాయంలో కృత్రిమ మేధ వినియోగంపై ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, బిట్స్ పిలాని ల మధ్య శుక్రవారం ఒక అవగాహన ఒప్పందం కుదిరింది. రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం క్యాంపస్ లోని అగ్రి హబ్ లో జరిగిన కార్యక్రమంలో పి జె టీ ఏ యూ ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య, బిట్స్ పిలాని ఉపకులపతి ప్రొఫెసర్ వి. రాంగోపాల్ రావు సమక్షంలో అవగాహన ఒప్పందం పత్రాలపై ఇరుసంస్థల అధికారులు సంతకాలు చేశారు. పరస్పరం ఒప్పంద పత్రాల్ని మార్చుకున్నారు. ఈ రెండు ప్రతిష్టాత్మకమైన సంస్థల మధ్య జరిగిన ఈ అవగాహన ఒప్పందం సంయుక్తంగా పరిశోధన ప్రాజెక్టుల రూపకల్పనకు పి హెచ్ డి విద్యార్థులకు పరిశోధన సలహాలు ఇవ్వడానికి దోహదం చేస్తుందని బిట్స్ పిలాని ఉపకులపతి ప్రొఫెసర్ వి. రాంగోపాల్ రావు అన్నారు. ఇరు సంస్థల శాస్త్రవేత్తలు కలిసి నాణ్యమైన పరిశోధనా పత్రాలు ప్రచురించడానికి కూడా ఉపయోగపడుతుందన్నారు. దుబాయ్ తోపాటు దేశంలోని 4 చోట్ల బిట్స్ క్యాంపస్‌లు ఉన్నాయని, అందులో ప్రతి ఏటా సుమారు 600 మంది పి హెచ్.డి లో ప్రవేశాలు పొందుతున్నారని తెలిపారు. దేశంలోనే మూడవ అత్యంత ప్రతిష్టాత్మకమైన స్టార్టప్ నెట్వర్క్ బిట్స్ పిలానీ సంస్థ కు ఉందని తెలిపారు. ఆధునిక టెక్నాలజీని వినియోగించి రైతులకు మెరుగైన సేవలు అందించడానికి ఈ ఒప్పందం దోహదం చేస్తుందని వివరించారు. పి జె టీ ఏ యూ ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య మాట్లాడుతూ దేశంలోనే అత్యంత ప్రాచీన వ్యవసాయ విశ్వవిద్యాలయాలలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రెండోదని, ఇది అమెరికా ల్యాండ్ గ్రాంట్ మోడల్ లో ఏర్పాటయిందని అని తెలిపారు. గ్రామీణ స్థాయి వరకు అత్యంత పటిష్టమైన పరిశోధన నెట్ వర్క్ కలిగి ఉండడంతోపాటు అనేక వ్యవసాయ విద్య, విస్తరణ సంస్థలు రాష్ట్ర వ్యాప్తంగా కలిగి ఉండి రైతులకు మెరుగైన సేవలు అందించడంలో నిమగ్నమైందని అన్నారు.



ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న ఉపకులపతి ప్రొ. ఆల్దాస్ జానయ్య, ఉపకులపతి ప్రొ. రాంగోపాల్‌రావు

2047 నాటికి మానవ రహిత వ్యవసాయం తీసుకురావాలనే లక్ష్యంతో తాము ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నట్లు వివరించారు. ఇందుకోసం డిజిటల్ అగ్రికల్చర్ కు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని తెలిపారు. బిట్స్ ఫిలానితో జరిగిన ఈ అవగాహన ఒప్పందం వల్ల తాము అనుకున్న మానవ రహిత వ్యవసాయ లక్ష్యాలను సాధించడానికి అవకాశం కలుగుతుందని అన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని వ్యవసాయ పరిజ్ఞానం (హార్డ్ వేర్), బిట్స్ పిలానిలోని సాఫ్ట్ వేర్ కలిస్తే మెరుగైన ఫలితాలు వస్తాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ముందుగా పత్తి, వరి, మొక్కజొన్న, వేరుశనగ పంటల సాగుకి ఉపయోగపడే అగ్రి రోబోల రూపకల్పన జరగాలని జానయ్య ఆకాంక్షించారు. పరిశోధనా సంచాలకులు డాక్టర్ బలరాం అవగాహన ఒప్పందం ముఖ్య లక్ష్యాల గురించి సమావేశంలో వివరించారు. రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ.సీహెచ్. విద్యాసాగర్, బిట్స్ ఫిలాని డీన్ ఆఫ్ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ డాక్టర్ సంకేత్ గోయల్, పీజే టి ఎ యూ అంతర్జాతీయ కార్యక్రమాల సంచాలకులు డాక్టర్ రాములు, డిజిటల్ అగ్రికల్చర్ సంచాలకులు డాక్టర్ బాలాజీ నాయక్, విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు, బిట్స్ పిలానీ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మెగాస్టార్‌గా ఎదిగిన చిరంజీవి: ఎపి సిఎం

డాక్టర్ శరణి రచించిన మైండ్‌సెట్ షిఫ్ట్ పుస్తకావిష్కరణ కార్యక్రమం విజయవాడలోని ఎస్ఎస్ కన్వెన్షన్‌లో జరిగింది. ఆంధ్రప్రదేశ్ గౌరవనీయ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు, పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి మంత్రి పొంగూరు నారాయణ కుమార్తెగా డాక్టర్ శరణికి ఉన్న గుర్తింపు అందరికీ తెలిసిందే. ఆమె రచించిన మైండ్‌సెట్ షిఫ్ట్ పుస్తకావిష్కరణలో



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, సానుకూల ఆలోచన, బలమైన అంకితభావమే విజయాన్ని సాధించడంలో తోడ్పడతాయి.

చిరంజీవి

సినిమా నేపథ్యం లేని సాధారణ కుటుంబం నుండి వచ్చారు. నటుడు కావాలనే ఆయన సంకల్పం, ఆయన మనస్తత్వం ఆయన గొప్ప శిఖరాలకు చేరుకోవడానికి దోహదపడింది. ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత, చిరంజీవిఅవకాశాన్ని ఉపయోగించుకుని, తీవ్ర కృషి, దృఢ సంకల్పంతో ఆ శూన్యాన్ని పూరించడం ద్వారా చిత్ర పరిశ్రమలో ఎదిగారు. సామాజిక సేవ చేయాలన్న గొప్ప ఆలోచనతో ముందుకు వచ్చిన మొదటి నటుడు చిరంజీవి. నేను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, చిరంజీవిని క్రమం తప్పకుండా కలిసేవాడిని. ఆ సమావేశాలలో ఒకదానిలో, బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుకు భూమి కేటాయించమని ఆయన నన్ను కోరారు. సినిమా నటులు సినిమాను దాటి ఆలోచించి ప్రజా సేవపై దృష్టిపెట్టడం చాలా అరుదు. కానీ అలాంటి చొరవ తీసుకున్న మొదటి నటుడిగా చిరంజీవి నిలిచారు అని అన్నారు. మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ, డాక్టర్ శరణి నన్ను ఈ ప్రారంభోత్సవానికి ఆహ్వానించినప్పుడు చాలా ఆనందమేసింది. వ్యక్తిత్వ వికాసంపై పుస్తకాల పట్ల నాకు ఎప్పుడూ ఆసక్తి ఉంటుంది. ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేస్తారు, కానీ తెలివిగా పనిచేయడం, సరైన మనస్తత్వాన్ని పెంపొందించుకోవడం తేడాను కలిగిస్తుంది. ఈపుస్తకం అంతా దాని గురించే. నా గ్రాడ్యుయేషన్ తర్వాత నాకు కెరీర్ మీద ఓ స్పష్టత లేదు. కానీ చిన్న పుటి నుంచి నటన పట్ల నాకున్న మక్కువ నా మార్గాన్ని కనుగొనడంలో నాకు సహాయపడింది. విమర్శలు, ప్రతికూల స్పందనలు ఎదురైనప్పటికీ ఒకే లక్ష్యం, అంకితభావంతో ముందుకు సాగాను. నటనలో కెరీర్‌ను కొనసాగించాలనే నా ప్రణాళికలను నా తల్లిదండ్రులకు వెల్లడించినప్పుడు వారు నా నిర్ణయానికి మద్దతు ఇచ్చారు. అంతేకాకుండా బ్యాకప్‌గా మరొక కోర్సును అనుసరించమని కూడా నాకు సలహా ఇచ్చారు. అప్పుడే నేను ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌తో పాటు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియాలో చేరాను. కొంతకాలం పాటు రెండింటినీ సమతుల్యం చేసుకోగలిగాను. కానీ చివరికి, నటనే నా నిజమైన ప్రేమ అని నేను గ్రహించాను. ఉంటే సినిమా పరిశ్రమలో ఉండాలి లేకుంటే ఎక్కడా ఉండొద్దు అని నిర్ణయించుకున్నాను.

# 'కలియుగమ్ 2064' ట్రైలర్ లాంచ్

జెర్సీ కృష్ణ అండ్ హిజ్ లీల డాకు మహారాజ్ వంటి సూపర్ హిట్ సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన హీరోయిన్ శ్రద్ధా శ్రీనాథ్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన సైన్స్ ఫిక్షన్ అండ్ అడ్వెంచరస్ థ్రిల్లర్ మూవీ కలియుగమ్ 2064. కిషోర్ కీలక పాత్ర పోషించిన ఈ చిత్రాన్ని ఆర్.కె.ఇంటర్నేషనల్ సంస్థపై కె.ఎస్. రామకృష్ణ నిర్మించారు. యంగ్ అండ్ టాలెంటెడ్ ప్రమోద్ సుందర్ దర్శకత్వం వహించారు. ద్విభాషా చిత్రంగా రూపొందిన ఈ సినిమా అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ప్రపంచవ్యాప్తంగా మే 9న తమిళ,తెలుగు భాషల్లో ఏకకాలంలో సమ్మర్ కానుకగా విడుదల కాబోతోంది. తెలుగులో ఈ చిత్రాన్ని టాప్ బ్యానర్ అయిన మైత్రి డిస్ట్రిబ్యూషన్ సంస్థ విడుదల చేస్తుంది. ఇప్పటికే మణిరత్నం లాంచ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌కి విశేషాదరణ లభించింది. ఇక విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ సభ్యులు ప్రచార కార్యక్రమాలు వేగవంతం చేశారు. ఇందులో భాగంగా ట్రైలర్ ను సెన్సేషనల్ దర్శకుడు రాంగోపాల్ వర్మ చేతుల మీదుగా లాంచ్ చేశారు. ట్రైలర్ లాంచ్ అనంతరం దర్శకుడు రాంగోపాల్ వర్మ మాట్లాడుతూ.. ఇప్పుడే కలియుగమ్ 2064 ట్రైలర్ చూశాను. చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. ఆబ్సొల్యూట్లీ ఒక ఫ్యూచరిస్టిక్ ఎక్స్పీరియన్స్ కలిగింది. ఫోటోగ్రఫి,క్యారెక్టర్స్ డిజైన్. ఆర్టిస్టుల పెర్ఫార్మన్స్.. ఇలా అన్నీ ఒక మోడరన్ కైండ్ ఆఫ్ బుక్ చదివిన ఫీలింగ్ ఇచ్చాయి. మే 9న థియేటర్లలో రిలీజ్ అవుతుంది. అందరూ తప్పకుండా చూడండి. ఈ సందర్భంగా చిత్ర బృందానికి నా బెస్ట్ విషెస్ చెబుతున్నాను అంటూ తెలిపారు. ఇక కలియుగమ్ 2064 ట్రైలర్ విషయానికి వస్తే భవిష్యత్తులో ముఖ్యంగా 2064 లో వచ్చే విపత్కర పరిస్థితుల్లో మనుషులు మనుగడ



కోసం చేసే పోరాటాన్ని ప్రధానంగా చూపించారు. ఆహారం, నీరు, మానవత్వం అనేవి కరువైనప్పుడు విచక్షణ జ్ఞానం కోల్పోయి మనుషులు ఎలాంటి ఘోరాలకి పాల్పడ్డారు? అనే థీమ్‌తో కలియుగంలోని పౌరాణిక ఇతివృత్తాలను గుర్తుచేస్తూ ఈ చిత్రాన్ని రూపొందించారు. విజువల్ ఎఫెక్ట్స్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అన్ని ప్రేక్షకులను ఒక కొత్త ప్రపంచంలోకి తీసుకువెళ్ళే విధంగా ఉన్నాయి.ముఖ్యంగా పి.సి.శ్రీరామ్ శిష్యుడు కె.రాంచరణ్ అందించిన సినిమాటోగ్రాఫి టాప్ నాచ్‌లో ఉంది. కచ్చితంగా ఈ సినిమా ప్రేక్షకులకు ఓ కొత్త అనుభూతిని కలిగిస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు చిత్ర యూనిట్ సభ్యులు.

నటీనటులు: శ్రద్ధా శ్రీనాథ్, కిషోర్, ఇనియన్ సుబ్రమణి, హ్యారీ తదితరులు

సాంకేతిక నిపుణులు: బ్యానర్: ఆర్. కె. ఇంటర్నేషనల్, నిర్మాత: కె. యస్. రామకృష్ణ

రచన, దర్శకత్వం: ప్రమోద్ సుందర్

డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ: కె. రామ్ చరణ్

ఎడిటర్: నిమల్, సంగీత దర్శకుడు:డాన్ విన్సెంట్, ఆర్ట్ డైరెక్టర్: శక్తి వెంకట్రాజు

డిజిటల్: బజ్ బాస్కెట్, సౌండ్ డిజైన్: తపస్ నాయక్.

# మే 2వ వారంలో 'ఎర్రచీర'..

ప్రముఖ నటుడు రాజేంద్ర ప్రసాద్ మనవరాలు బేబీ సాయి తేజస్విని ప్రధాన పాత్ర పోషించిన చిత్రం ఎర్రచీర. ది బిగినింగ్ అనేది ట్యాగ్ లైన్. సుమన్ బాబు స్వీయ దర్శకత్వంలో నిర్మించడమే కాకుండా ఇందులో కీలక పాత్రను పోషించారు. మదర్ సెంటిమెంట్, హారర్, యాక్షన్ బ్యాక్ డ్రాప్‌తో రూపుదిద్దుకున్న ఈ సినిమా 25 ఏప్రిల్‌లో రిలీజ్ కావాల్సి ఉంది. అయితే పలు సాంకేతిక కారణాలతో విడుదల వాయిదా పడింది. ఇప్పుడీ సినిమాను వేసవి కానుకగా మే రెండో వారంలో విడుదల చేయబోతున్నట్టు దర్శక నిర్మాత సుమన్ బాబు తెలిపారు. ఆయన మాట్లాడుతూ, ఈ నెల 25న రిలీజ్ కావాల్సిన ఎర్రచీర కొన్ని టెక్నికల్ కారణాలతో వాయిదా పడింది. మే నెలలో ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకుని రావడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నాం. కంటెంట్ మాత్రం ఖతర్నాక్‌గా ఉంటుంది. కామెడీ, హారర్, మదర్ సెంటిమెంట్, యాక్షన్ అన్నీ కలగలిపి ఎక్కడా బోర్ కొట్టకుండా సిద్ధం



చేసుకున్నాం. సినిమా చూసి బయటకు వెళ్లే ప్రేక్షకులు కన్నీళ్లు పెట్టుకుని బయటికి వెళ్తారు అని చెప్పగలను. సెన్సార్ సభ్యులు కూడా సినిమా చూసి అభినందించారు. భలే సినిమా చేశారని అన్నారు. ఈ సినిమాకి ఒక కాంటెస్ట్ అనౌన్స్ చేస్తున్నాం. సినిమా కథ కరెక్ట్‌గా రిలీజ్‌కి ముందు గెస్ చేస్తే ఐదు లక్షలు ప్రైజ్ మనీ ఇస్తాం. 8019246552 నంబర్‌కి కరెక్ట్ కథ చెప్పినవారికి ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ఐదు లక్షలు ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు.

# సుధీర్ అత్తవర్ మూవీ 'కొరగజ్జ'

త్రివిక్రమ సినిమాస్, సక్సెస్ ఫిల్మ్స్ బ్యానర్‌పై సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత సుధీర్ అత్తవర్ దర్శకత్వం వహించిన చిత్రం కొరగజ్జ. కర్ణాటక, కేరళలోని కరావళి (తులునాడు) ప్రాంతంలో, ముంబైలోని కొన్ని ప్రదేశాలలో పూజించబడే ప్రధాన దేవత కొరగజ్జ చుట్టూ ఈ కథ తిరుగుతుంది. సుధీర్ అత్తవర్‌తో కలిసి పనిచేస్తున్న మ్యూజిక్ డైరెక్టర్ గోపీ సుందర్ ఈ ప్రాజెక్ట్‌ను ఓ ప్రత్యేక అనుభవంగా చెబుతున్నారు. ఈ చిత్రంతో తాను మ్యూజిక్‌లో సరికొత్త ప్రయోగాల్ని చేశానని తన వర్క్ ఎక్స్‌పీరియెన్స్ గురించి పంచుకున్నారు. ఈ చిత్రానికి సంగీతం కంపోజ్ చేయడానికి ఎంతో రీసెర్చ్ చేయాల్సి వచ్చింది. సంగీతంలో కొత్త ప్రయోగాల్ని చేయాల్సి వచ్చింది. గత చరిత్రను తెలుసుకోవాల్సి వచ్చింది. అందుకే కాస్త ఎక్కువ సమయం పట్టింది. నాటి ఆచారాలను, సంప్రదాయాల్ని అర్థం చేసుకున్న తర్వాత నాకు ఈ ట్యూన్స్ వచ్చాయి. దర్శకుడికి నా పని నచ్చినందుకు, నేను ఇచ్చిన మ్యూజిక్ నచ్చినందుకు సంతోషంగా ఉంది. కొరగజ్జ కథాంశం కొత్త సంగీతాన్ని అన్వేషించడానికి, కొత్త శైలిని కనిపెట్టడానికి నాకు వీలు కల్పించింది. ఈ చిత్రం నాకు ఎంతో సవాలుగా అనిపించింది అని అన్నారు. ఈ చిత్రంలో ఆరు పాటలు ఉంటాయి, వీటిని వివిధ శైలి, భాషల్లో స్వరపరిచారు. ఈ పాటలకు సుధీర్ అత్తవర్ స్వయంగా సాహిత్యం అందించారు. ఈ చిత్రంలో శ్రేయ ఘోషల్, సునిధి చౌహాన్, శంకర్ మహదేవన్,



జావేద్‌అలీ, స్వరూప్ ఖాన్, అర్మాన్‌మాలిక్ వంటి ప్రతిభావంతులైన గాయకులు పాటలు పాడారు. కాంతార సినిమా కంటే ఎంతో భిన్నంగా ఉంటుందని దర్శకుడు వెల్లడించారు. వేల దేవతలకు నిలయమైన కర్ణాటక, కేరళ గొప్ప సాంస్కృతిక వారసత్వంలో కాంతార ఒకరిని మాత్రమేచూపించింది. దీనిపై ఐపి శ్రీ విద్యాధర్ శెట్టి సహాయంతో దర్శకుడు సుధీర్ అత్తవర్ పరిశోధన చేశారు. కాంతార తర్వాత ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ చిత్రం మల్టీ లాంగ్వేజెస్‌లో విడుదల కానుంది. ఇందులో కబీర్ బేడి, ప్రఖ్యాత కొరియోగ్రాఫర్లు సందీప్ సోపార్కర్, గణేష్ ఆచార్య, దక్షిణాది అగ్ర నటులు భవ్య, శ్రుతి మరెంతో అద్భుతమైన సమిష్టి తారాగణం పని చేసింది. మనోజ్ పిళ్ళై సినిమా టోగ్రఫీ, జిత్ జోషి, విద్యాధర్ శెట్టి ఎడిటింగ్, బిబిన్ దేవ్ సౌండ్ డిజైనింగ్, మూడుసార్లు కేరళ రాష్ట్ర అవార్డు గెలుచుకున్న డిఐ కలరిస్ట్ లిజు ప్రభాకరన్ డిఐ, లవన్ కుషన్ విఎఫ్ఎక్స్ గ్రాఫిక్స్ వంటి అసాధారణ సాంకేతిక బృందం ఈ చిత్రానికి పని చేసింది. ఇక ఈ మూవీ ఆడియో రైట్స్ కోసం భారీ రేటుని చెల్లించేందుకు పెద్ద కంపెనీలు పోటీ పడుతున్నాయి.

# 'ప్రేమంటే' థ్రిల్లింగ్ షెడ్యూల్ పూర్తి

ఎక్సయిటింగ్ లైనప్‌తో అలరిస్తున్న ప్రియదర్శి, రానా దగ్గుబాటి, జాన్వీ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్ రావు క్రేజీ కొలాబరేషన్‌లో చేస్తున్న సినిమా ప్రేమంటే. థ్రిల్‌యూ ప్రాప్తిరస్తు అనేది ట్యాగ్‌లైన్. ట్యాలెంట్ యాక్టర్ ఆనంది, ప్రముఖ యాంకర్ సుమ కనకాల ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ తో నవనీత్ శ్రీరామ్ డైరెక్టర్‌గా డెబ్యూ చేస్తున్నారు. ప్రతిష్టాత్మక టైమ్స్ పవర్ ఉమెన్ 2024 అవార్డు గ్రహీతగా గుర్తింపు పొందిన తర్వాత జాన్వి నారంగ్ ఫస్ట్ ప్రొడక్షన్ వెంచర్ ఇది. తాజాగా ఈ చిత్రం థ్రిల్లింగ్ షెడ్యూల్ పూర్తి చేసుకుంది. ప్రధాన తారాగణం పాల్గొన్న ఈ షెడ్యూల్ చాలా కీలకమైన సన్నివేశాలు చిత్రీకరించారు. నారాయణ్ దాస్ నారంగ్ ఆశీస్సులతో, ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి బ్యానర్ల పై నిర్మిస్తున్నారు, స్పిరిట్ మీడియా దీనిని సమర్పిస్తోంది. ఈ చిత్రం ఎక్సయిటింగ్ సినిమా ఎక్స్ పీరియన్స్ అందించబోతోంది. ట్యాలెంటెడ్ టెక్నిషియన్స్ ఈ చిత్రానికి పని చేస్తున్నారు. విశ్వనాథ్ రెడ్డి సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, లియోన్ జేమ్స్ సంగీతం అందిస్తున్నారు, అన్వర్ అలీ ఎడిటర్.

నటీనటులు: ప్రియదర్శి, ఆనంది, సుమ కనకాల,

సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: నవనీత్ శ్రీరామ్, నిర్మాతలు: జాన్వీ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్ రావు, సమర్పణ: రానా దగ్గుబాటి

బ్యానర్లు: ఎస్‌విసిఎల్‌ఎల్‌పి, స్పిరిట్ మీడియా

పీఆర్వో: వంశీ శేఖర్

మార్కెటింగ్: హ్యాష్‌ట్యాగ్ మీడియా.



# మే 17న 'టామ్ క్రూయిస్ మిషన్:ఇంపాజిబుల్'

పారామౌంట్ పిక్చర్స్ ఇండియా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మిషన్: ఇంపాజిబుల్ ది ఫైనల్ లెక్కింపు ఇప్పుడు మే 17, 2025, శనివారం షెడ్యూల్ కంటే 6 రోజుల ముందుగానే (మే 23) థియేటర్లలోకి వస్తుందని ప్రకటించడంతో, ఐకానిక్ ఫ్రాంచైజీ అభిమానులు ఇప్పుడు ఈథన్ హంట్ యొక్క చివరి మిషన్‌ను పెద్ద స్క్రీన్‌పై చూడటానికి ఎక్కువసేపు వేచి ఉండాల్సిన అవసరం లేదు. ఫ్రాంచైజ్ యొక్క ట్రేడ్‌మార్క్ అడ్రినలిన్ మరియు హృదయంతో, ది ఫైనల్ లెక్కింపు ఒక చివరి మిషన్, ఎపిక్ స్కేల్, భావోద్వేగ పందాలు మరియు ఎడ్జ్ ఆఫ్‌యువర్‌సీట్ థ్రిల్స్‌తో నిండి ఉంటుంది, ఇది మిషన్: ఇంపాజిబుల్ మాత్రమే అందించగలదు. ఇది నిజంగా అభిమానులు ఎదురు చూస్తున్న వీడ్కోలు. పారామౌంట్ పిక్చర్స్ మరియు స్కైడాన్స్ టామ్ క్రూజ్ ప్రొడక్షన్‌లో క్రిస్టోఫర్ మెక్క్వారీ దర్శకత్వం వహించిన మిషన్: ఇంపాసిబుల్ ది ఫైనల్ రికకింగ్. ఈ యాక్షన్ జగ్గర్‌నాట్‌లో హేలీ అట్వెల్, వింగ్ రేమ్స్, సైమన్ పెగ్, ఎసై మోరల్స్, పోమ్ క్లెమెంటిఫ్, హెన్రీ క్జెర్నీ, ఏంజెలా బాసెట్, హోల్ట్ మెక్‌కాలనీ, జానెట్ మెక్‌టీర్, నిక్ ఆఫర్‌మాన్, హన్నా వాడింగ్ హామ్,ట్రామెల్ టిల్‌మాన్, షియా విఘం, గ్రెగ్ టార్జాన్ డేవిస్, చార్లెస్ పార్నెల్, మార్క్ గాటిస్, రోల్ఫ్ సాక్సన్ మరియు లూసీ తులుగార్జుక్ వంటి పవర్ హౌస్ సమిష్టి ఉంది. శనివారం, మే 17, 2025న మిషన్: ఇంపాసిబుల్ ది ఫైనల్ రికనింగ్ ఇంగ్లీష్, హిందీ, తమిళం తెలుగులో విడుదలకు సిద్ధమైంది. ప్రేక్షకులకు చక్కటి ఎడ్వంచర్ ఇవ్వనుంది.



# 'బ్రోమాన్స్' స్ట్రీమింగ్

ఇటీవల థియేటర్స్‌లో విడుదలై ప్రేక్షకాదరణ పొందిన హాస్యభరిత చిత్రం బ్రొమాన్స్ ఇప్పుడు ప్రముఖ ఓటీటీ మాధ్యమం సోనీ లివ్‌లో మే 1 నుంచి సోనీ లివ్‌లో ప్రత్యేకంగా స్ట్రీమింగ్ కానుంది. హాస్యం, యాక్షన్, డ్రామా, స్నేహంపై, హృదయాన్ని హత్తుకునే భావోద్వేగ సన్నివేశాలతో ఈ మలయాళ సినిమా తెరకెక్కింది. థియేటర్స్‌లో ఈ సినిమాను చూడలేక పోయినవారు ఆ మ్యాజిక్‌ను ఇప్పుడు మీ ఇంట్లోనే చూసి ఆస్వాదించవచ్చు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు అరుణ్ డి.జోస్ మాట్లాడుతూ బ్రొమాన్స్ చిత్రాన్ని థియేటర్స్‌లో వీక్షించి తమ ప్రేమాభిమానాలను అందించిన ప్రేక్షకులను ఎప్పటికీ మరచిపోలేను. ఇది అందరి హృదయాలను హత్తుకున్న ఫ్రెండ్ షిప్ స్టోరీ. చక్కటి డ్రామా, సస్పెన్స్ వంటి చాలా ఎలిమెంట్స్‌ను ఇందులో మనంచూడొచ్చు. అందుకనే ప్రేక్షకులకు సినిమా ఎంతగానో నచ్చింది. కనిపించకుండా పోయిన ఓ స్నేహితుడిని వెతికే స్నేహితుల కథ. మే 1నుంచి సోనీ లివ్‌లో స్ట్రీమింగ్ కానుండం ఆనందంగా ఉంది. దీంతో ఈ చిత్రం మరింత మంది ప్రేక్షకుల హృదయాలను ఆకట్టుకుంటుం దనటంలో సందేహం లేదు అన్నారు. అరుణ్ డి.జోస్ దర్శకత్వంలో తెరకెక్కిన బ్రొమాన్స్ చిత్రం బింటో అనే యువకుడి కోణంలో కథ నడుస్తుంది. అతను తన సోదరుడి స్నేహితులతో కలిసి కనిపించకుండా పోయిన తన సోదరుడిని వెతకటానికి ప్రయత్నిస్తాడు. కథంతా ఒరాత్రిలోనే జరుగుతుంది. ఊహించని ట్విస్టులు, మరచిపోలేని జ్ఞాపకాలతో నిండిన ప్రయాణంగా అందరినీ సినిమా మెప్పిస్తుంది. అరుణ్ డి.జోస్, రవీష్ నాథ్, థామస్ పి.సెబాస్టియన్ రాసిన ఈ కథను అషిక్ ఉస్మాన్ నిర్మించారు. ఇందులో అర్జున్ అశోకన్, భరత్ బోపన్న, శ్యామ్ మోహన్, మహిమ నంబియార్, మాథ్యూ థామస్, కలభవన్ షాజోన్ వంటి ప్రతిభావంతులైన నటీనటులు నటించారు.



# ఎక్సలెంట్ క్వాలిటీతో 'చౌర్య పాఠం'

బ్లాక్ బస్టర్ డైరెక్టర్ త్రినాథ రావు నక్కిన తన అప్ కమింగ్ క్రైమ్‌కామెడీ డ్రామా చౌర్య పాఠంతో మూవీ ప్రొడక్షన్ అడుగుపెడుతున్నారు. యంగ్ ట్యాలెంటెడ్ ఇంద్రా రామ్‌ను హీరోగా పరిచయం చేస్తున్నారు. కార్తికేయ 2 మొదలైన చిత్రాలకు చందూ మొండేటి వద్ద అసోసియేట్ డైరెక్టర్‌గా పని చేసిన నిఖిల్ గొల్లమారి ఈ మూవీతో దర్శకునిగా పరిచయం అవుతున్నారు. నక్కిన నెరేటివ్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ మూవీకి వి చూడమణి సహ నిర్మాత. ఈ చిత్రం టీజర్ ట్రైలర్ థ్రిల్లింగ్ క్రైమ్, డార్క్ హ్యూమర్ బ్లెండ్‌తో ఇప్పటికే బజ్ క్రియేట్ చేసింది. సాంగ్స్ సూపర్ హిట్‌అయ్యాయి. సమ్మర్‌లో వన్ ఆఫ్ ది బిగ్గెస్ట్ అట్రాక్షన్‌గా చౌర్య పాఠం ఏప్రిల్ 25న థియేటర్లలోకి రాబోతోంది. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత త్రినాథరావు నక్కిన విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు. **ఈ సినిమాని నిర్మించడానికి ఈ కథలో మిమ్మల్ని ఆకట్టుకున్న అంశాలు ఏమిటి?** కార్తిక్ ఘట్టమనేని ఫాదర్ డిపార్ట్మెంట్‌లో వర్క్ చేశారు. ఆయన సర్వీస్‌లో ఉన్నప్పుడు ఓ చిలిపి దొంగతనం కేసు జరిగింది. ఆ సంఘటన గురించి కార్తిక్ చెప్పినప్పుడు చాలా ఇంట్రెస్టింగ్‌గా అనిపించింది. ఇది సినిమాగా చేయమని కార్తిక్‌ని అడిగాను. తను సరే అన్నాడు. అలా ఈ సినిమా చేయడం జరిగింది. ఆ కేసుని యధావిధిగా తీసుకోలేదు. దాన్ని స్ఫూర్తిగా తీసుకొని పూర్తి సినిమాటిక్‌గా చేయడం జరిగింది. **హైస్ట్ సినిమాలకి బడ్జెట్ ఎక్కువ అవుతుంది కదా?** అవును. మామూలు సినిమాలు కంటే హైస్ట్ సినిమాలు తీయడం ఖర్చుతో కూడుకున్న పని. మేము అనుకున్నదాని కంటే ఒక పదిశాతం బడ్జెట్ పెరిగింది. కంపనీ నుంచి వస్తున్న తొలి సినిమా. ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా మంచి క్యాలిటీతో తీశాం. అందులోనూ కార్తిక్ లాంటి డీవోపీ వున్నప్పుడు టెక్నికల్ గా చాలా యాడ్ ఆన్స్ వుంటాయి. సినిమా అవుట్ పుట్ ఎక్సలెంట్ క్యాలిటీతో వచ్చింది. **హీరో ఇంద్ర రామ్ గురించి?** ఇంద్ర రామ్ కొత్త అబ్బాయి. మొదట్లో నేను కాస్త భయపడ్డాను. వర్క్ షాప్ చేశాం. సెట్స్‌పైకి వెళ్ళిన తర్వాత కూడా చిన్న భయం ఉండింది. అయితే రెండు రోజుల తర్వాత క్యారెక్టర్ పట్టేశాడు. అద్భుతంగా చేశాడు. తనే కాదు ఇందులో ప్రతి ఒక్కరూ చాలా చక్కగా పెర్ఫార్మెన్స్ ఇచ్చారు. ఇందులో క్యారెక్టర్స్ తప్పా ఆర్టిస్టులు కనిపించరు. అంత సహజంగా పాత్రల్లో ఒదిగి పోయారు. **డైరెక్టర్ నిఖిల్ గురించి?** నిఖిల్‌ని కార్తికేయ షూటింగ్‌లో చూశాను. చాలా యాక్టివ్‌గా వర్క్ చేస్తాడు. ఈ సినిమాకి డైరెక్టర్ ఎవరు అనుకున్న సమయంలో కార్తిక్.. నిఖిల్ పేరు చెప్పాడు.



నిర్మాత త్రినాథరావు నక్కిన



# ఖర్చు లెక్కలకు యాప్

పొదుపు చేయాలని ప్రతి ఒక్కరికి ఉంటుంది. ఇంటిపరిస్థితులు, చేసే ఉద్యోగం, వచ్చే జీతం, ఇంట్లో మనుషులు ఇవన్నీ అనుకూలంగా ఉంటే ఎంతో కొంత పక్కనపెట్టవచ్చు. ఏ పరిస్థితి ఎప్పుడు వస్తుందో చెప్పలేని నేటి రోజులలో ఎంతో కొంత దాచి పెట్టుకోవడం ఎంతో మేలు. అనుకోవడం సులభమే ఆచరణలో పెట్టడం కష్టమైన పనే. అయినప్పటికీ చేయాలన్న సంకల్పం ఉండాలి. అందుకు తగిన నిర్ణయాలు తీసుకుని కఠినంగానైనా ఆచరణలో పెడితే మంచిదే. జీతం ఏ రోజు వస్తుందో ఆ రోజే సేవింగ్స్, ఇన్వెస్ట్‌మెంట్లకు ఆటోమేటిక్‌గా డబ్బులు వెళ్లేలా సెట్ చేసుకోవాలి. డబ్బు కనిపిస్తూ, ప్రత్యేకంగా దాచాలి అంటే ఇబ్బందే. అనుకోకుండానే దేనికో ఓ దానికి డబ్బులు పోతుంటాయి. ఉన్నవాటిని చక్కగా ఖర్చుపెట్టుకోవచ్చు. నచ్చినవన్నీ చేసేయాలన్న ఆలోచన మంచిదే కానీ, అనవసరంగా కొనడం వృధానే కదా! అందుకే ఎంత నచ్చినా అప్పటికప్పుడు కొనొద్దు. 24 గంటలు నియమం పెట్టుకోవాలి. ఒకరోజు తరువాత తప్పనిసరి అనిపిస్తేనే కొనాలి. ఈ తీరు ఇంపల్సివ్ స్పెండింగ్‌కి అడ్డుకట్ట వేస్తుంది. ఈ చిన్న బ్రేక్‌లు చాలానే ఆదా చేయగలవు. పెట్టుబడికోసం ముహూర్తాలు చూసు



కూర్చోవద్దు. రోజుకు ఎంతో కొంత చిన్న పొదుపు లేదా ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్స్ చేసుకోవాలి. చిన్న మొత్తాలు, పెద్ద పొదుపు మాట వినే ఉంటారు. తెలియ కుండానే కొంతమొత్తం పక్కన పెట్టినట్లు అవుతుంది. జీతమొచ్చి పది రోజులైనా అవదు. ఖాతా ఖాళీ అవుతుంద నిపిస్తుంది. పైగా ఇప్పుడున్నవన్నీ ఆన్‌లైన్ పేమెంట్లే. కొనడం చకచకా డబ్బులు కట్టేయడం. ఏ రూపాయి ఎటు వెళుతుందో లెక్క ఉండదు. ఈసారి నుంచి ఎక్కడ ఎంత ఖర్చు పెడుతున్నాము అన్నది లెక్కరాసుకోవాలి. లేదా సంబంధిత యాప్‌ను వాడినా సరే. ఎక్కడ ఖర్చు అవుతుందో తెలిస్తే దానికి అడ్డుకట్ట వేయడం సులువవుతుంది. అది కూడా పొదుపు చేసినట్లే. పొదుపు అంటే ఆశలకు కళ్లెం వేయడమే అని భావిస్తారు. అందుకే భవిష్యత్తుపై బెంగ మాని ఈ రోజు కోసమే ఆలోచిస్తున్నారు. బలవంతంగా చేస్తే కదా బెంగ. గిఫ్ట్ ఫ్రీ నగదు పక్కన పెట్టుకోవాలి. దాంతో నచ్చినవన్నీ చేసుకోవచ్చు. అయితే నెలకు ఎంత కేటాయించారో అంత మొత్తంలోనే ఎంజాయ్ చేయాలి మిగతాది పొదుపు చేయాలి. ఇలా ప్లాన్ చేసుకుంటే ఏదీ ఇబ్బందిగా ఉండదు. నచ్చినట్లు జీవించడం అన్నది మంచి విషయం. కానీ భవిష్యత్తుకి అందులో చోటివ్వాలి. అప్పుడే ఆర్థిక భద్రత, జీవితాన్ని ఎంజాయ్ చేయవచ్చు.

ఆధ్యాత్మికం

# వరూధినీ ఏకాదశి

చైత్రశుద్ధ ఏకాదశినే వరూధినీ ఏకాదశి అంటారు. అన్ని ఏకాదశులూ విష్ణువును ఆరాధిస్తే, వరూధినీ ఏకాదశి మాత్రం విష్ణుమూర్తియొక్క అయిదవ అవతారమగు వామనావతారమూర్తిని ఆరాధించడం జరుగుతుంది. వరూధినీ ఏకాదశి మహాత్మ్యం గురించి శ్రీకృష్ణుడు ధర్మరాజుకు వివరించినట్లు భవిష్య పురాణంలో చెప్పబడింది. వెంటాడే మృత్యువు నుంచి కూడా తప్పించగలిగేది, దురదృష్టాన్ని సైతం అదృష్టంగా మార్చి చచ్చుబడిన కాళ్లలో సైతం చైతన్యాన్ని నింపి నడిపించగలిగేంతటి గొప్పరోజని చెప్పబడింది. మహాశివుని శాపమునుంచి ఇక్ష్వాకు రాజైన దుందునారుడు విముక్తిని పొందాడని, ప్రతియొక్క మనిషీ ఈ వ్రత మహాత్మ్యంతో ఈ జన్మకే కాక మరుజన్మలో సైతం పుణ్యఫలితాన్ని కలిగి ఉంటాడని ప్రతీతి. ముందురోజున రోజంతా ఉపవాసముండి లేదా ఒక్కపూట మాత్రము ఫలహారం చేసిగానీ హవిస్సును యజ్ఞమందు సమర్పిస్తారు. దానివల్ల వరూధిని సూచించినట్లు హానికరమైన, దురదృష్టకరమైన కష్టాల నుంచి కుంటూ బయటపడగలిగే మార్గమని భావిస్తారు. ఈ వ్రతం ఎక్కువగా ఉత్తరభారతంలోప్రసిద్ధమైంది. వరూధినీ ఏకాదశిరోజున మాంసాహారం, జూదము, దొంగతనం, చాడీలు, కోపం, నిద్ర, క్షురకం, నూనెతో తలంటుకోవటం లాంటి పనులు నిషిద్ధం. అలాగే శక్తికొద్దీ గుర్రము, ఏనుగు,భూమి, నువ్వులు, గింజధాన్యం, బంగారం, కన్యాదానం, గోదానం, విద్యాదానం వంటివి చేయడం వల్ల విశేషఫలితం పొందగలరు. కొత్త భాషలు నేర్పటమో, కొత్త ఆటలు నేర్పటమో, మంచి సంగీతం, సాహిత్యం, వంటకం, నాట్యం లాంటివి ఏదో ఒక ఉపయోగపడే విషయంలో ధ్యానను మళ్లించేలా పెద్దవాళ్లు ప్రయత్నిస్తే అదీ ఒక విధమైన విద్యనే అవుతుంది. దానివల్ల యజ్ఞయాగాదులు చేయకపోయినా పరిజ్ఞానం మాత్రం వస్తుంది. విజ్ఞానం మీద ఆసక్తి కలిగిన పిల్లలు భావితరానికి ఎంతో అవసరం. విద్యార్జన మరియు విద్యా దానం రెండూ కూడా పవిత్రమైన ఉద్దేశంతో కూడిన యజ్ఞాలే. దానివల్ల పొందే జ్ఞానమే హవిస్సు. అటువంటి హవిస్సును సమాజమంతా విస్తరించిన దైవస్వరూపమగు కార్యములకోసం వినియోగిస్తూ మరింత మందికి మేలు చేకూర్చడం ఫలమే కదా. దానివల్ల వచ్చే కష్ట నష్టములు ఏమీ ఉండవు. ఇంకా జ్ఞానం పెరగటం వల్ల క్లిష్టసమయాలలో తట్టుకునే శక్తి, సామర్థ్యాలు, సమస్యలతో పోరాడి గెలవగల నైపుణ్యం, పరిష్కారమార్గం వంటివి కూడా జరిగి సమస్త ప్రజానీకానికి మంచే జరుగుతుంది. అందువల్ల ఇదో హైందం సంప్రదాయ వ్రతంగా కాకుండా సంక్షేమ సూత్రంగా భావించి ఆచరిస్తే మానసిక ఉల్లాసం కలుగుతుంది.

- దేగల అనితాసూరి

ఆరోగ్య భాగ్యం

# హెపాటిక్ క్షయ(హెచ్‌టిబి)



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

లివర్ అనేది శరీరంలోని అన్ని గ్రంథులకన్నా పెద్దది. ఇది ముఖ్యమైన అవయవం. ఇది ఉదరంలో కుడి వైపున ఉంటుంది. ఇది ఆహారంలో అధిక చక్కరలు లివర్‌లో నిల్వ ఉంచి అది కొంత శక్తిగా, కొంత కొవ్వుగా మార్చుతుంది. ఇది పైత్య రసాన్ని తయారు చేసి పిత్తాశ యంలో కొవ్వుగా మార్చుతుంది. ఇది పైత్యరసాన్ని తయారు చేసి పిత్తాశయంలో నిల్వ చేయబడి జీర్ణక్రియలో తోడ్పడుతుంది. పైత్య రసవాహిక ద్వారా పైత్యరసం ఆంత్ర మూలంకి చేరుతుంది. లివర్‌కి రక్తాన్ని శుద్ధి చేయడమే గాకుండా, శరీరంలో పేరుకున్న వ్యర్థపదార్థాల్ని బైటికి పంపే శక్తి ఉంటుంది. క్షయవ్యాధి ఒక ఏరోబిక్ బాసిల్లస్ వల్ల వస్తుంది. క్షయ ప్రధా నంగా ఊపిరి తిత్తుల్ని ప్రభావితం చేసినప్పటికి ఇది శరీరంలోని ఏ ఇతర అవయవాల్ని కూడా ప్రభావితం చేసే శక్తి ఉండి ఊపిరితిత్తుల్లో ఆక్సిజన్ అధికంగా ఉండే పరిసరాలలో ఇది చాలా విజయవంతంగా పెరుగుతుంది. ఇది ప్రతి 15-20 గంటలకి విభజన చెంది లివర్‌కి వ్యాపిస్తుంది. దీన్నే లివర్ ట్యూబర్ క్యులోసిస్, హాట్‌లివర్, హెచ్‌టిబి, హెపాటిక్ క్షయ అని అంటారు. ఇది 50-80శాతం మందిలో మిలియరీ టిబి వల్ల, ఎక్స్‌ట్రా పల్మోనరీ టిబి వల్ల వస్తుంది. ఇది అడ్వాన్డ్ పల్మోనరీ టిబి ఉన్నవారిలో 50-80శాతం మందిలో వస్తుంది.

హెపాటిక్ క్షయవ్యాధిని మొదట 18.58లో డాక్టర్ జాన్ సెయిర్ బ్రిస్టోవే అనే ఇంగ్లీష్ ఫిజిషియన్ గుర్తించడమైనది. దీంతో 8.7 మిలియన్ ప్రజలు ప్రపంచ వ్యాప్తంగా బాధ పడుతున్నారు. ప్రతి సంవత్సరం 87,000 కొత్త కేసులు నమోదు అవుతున్నా యంటే దీని తీవ్రత అర్థం చేసుకోవచ్చు. గత 30 సంవత్సరాల్లో వీరి సంఖ్య పెరుగుతూనే ఉంది. హెచ్ఐవి కేసులో 17.6, క్షయవ్యాధి, లివర్‌వ్యాధి కేసుల్లో 26 శాతం మందిలో కన్పిస్తుంది. అభివృద్ధి చెందని దేశాలలో ఇది ఒక ప్రధాన ప్రపంచ ఆరోగ్య సమస్యగా తయారైంది. ఇది చాలా అరుదైన ఎక్స్‌ట్రా పల్మోనరీ టి.బి అని చెప్పవచ్చు. ఇది గ్రామీణ ప్రాంతాల వారిలో అపరిశుభ్ర వాతావరణంలో జనసామర్థ్యమున్న మురికి వాడల్లోని ప్రజల్లో కన్పిస్తుంది. ఇది స్త్రీల కన్నా పురుషుల్లో కన్పిస్తుంది. ఇది యుక్త వయస్కుల్లో 22-70 సంవత్సరాల మధ్య వారిలో కన్పిస్తుంది. అంతే గాకుండా 26శాతం నయం కాని హెచ్ ఐవి రోగుల్లో ఎక్కువగా వస్తుంది. ఇది ఎండమిక్ వెరియాలోను, ఇఆర్, ఇండియా, సౌదీ అరేబియా, టర్కీ, ఆఫ్రికా దేశాల్లో ఎక్కువగా కన్పిస్తుంది.

**వ్యాప్తి :** ఇది గాలి, రక్తం, వీర్యం, కలుషిత నీరు, సెక్సువల్ కాంటాక్ట్ ద్వారా, క్షయరోగులతో సన్నిహితంగా ఉండేవారిలో, లింఫాటిక్ వెసల్స్‌ద్వారా, ట్యూబర్ క్యులస్ లింఫ్‌నోడ్ రప్చర్ కావడం ద్వారా ఇన్ఫెక్షన్ పోర్టల్ ట్రాక్ ద్వారా, బొడ్డు తాడు సిర ద్వారా, ఉమ్మనీటి ద్వారా కూడా వ్యాపిస్తుంది. ఒకరు వాడిన సూదులు బ్లేడులు వస్తువుల ద్వారా కూడా వ్యాపించే అవకాశముంది. ముఖ్యంగా ఊపిరితిత్తులు, జీర్ణకోశం ద్వారా, పోర్టల్ సిర, హైపాటిక్ ఆర్టరీ ద్వారా 21శాతం మందిలో వ్యాపిస్తుంది.

**కారణాలు :** ఇది (ఉదర క్షయ) టిబి, మాదక ద్రవ్యాలు వాడే వారిలో, పొగాకు, అల్కహాలిక్స్‌లో వస్తుంది. స్టిరాయిడ్ ట్రీట్‌మెంట్ తీసుకున్న వారిలో, టైప్ -2 డయాబెటిస్ క్రానిక్ రీనల్ ఫెయిల్యూర్, ఎస్ఎల్ఇ, సార్కయిడోసిస్, ఫష్ వ్యాధులు, ఆటో ఇమ్యూన్ వ్యాధులున్న వారిలో ఇది కన్పిస్తుంది.

# వేసవిలో స్నానానికి..

రుతువుల ప్రభావం మన చర్మంపై పడుతూ ఉంటుంది. ముఖ్యంగా వేసవిలో వేడికి చర్మం పొడిబారుపోతుంది. దీని వల్ల కొందరికి చర్మం పగిలిపోతుంది. చెమట పొక్కులు వస్తాయి. ఇలాంటి సమస్యలు రాకుండా ఆయుర్వేద శాస్త్ర ప్రకారం ఔషధగుణాలున్న దినుసులతో పిండిని తయరుచేస్తారు. దీని వల్ల రకరకాల చర్మ సమస్యలు తొలగిపోతాయి. ఆ పిండిని ఎలా తయారు చేయాలో చూద్దాం..



కావల్సిన పదార్థాలు : పెసలు (ఒక కేజీ), గంధకచ్చూరాలు (25 గ్రాములు), బావంచాలు (25 గ్రాములు), వట్టివేళ్లు (25 గ్రాములు) ఉసిరి ఒరుగు( 25 గ్రాములు) కస్తూరి పసుపు (50 గ్రాములు), ముద్ద కర్పూరం (25 గ్రాములు), వేపాకు చూర్ణం (10 గ్రాములు) **తయారీ విధానం :** పెసలను బాగా ఎండబెట్టి పిండి పట్టించాలి. ముద్ద కర్పూరం తప్ప మిగిలిన వాటిని ఎండబెట్టుకోవాలి. వీటిని ఒక సన్నటి కన్నాలు ఉన్న వస్త్రంలో వేసి జల్లెడ పట్టాలి. దానిలో మద్ద కర్పూరాన్ని కలపాలి. ఈ మిశ్రమం పెసర పిండిలో కలపాలి. ఇలా తయారైన మిశ్రమంతో స్నానం చేస్తే చర్మం నిగనిగలాడుతుంది. పై చెప్పిన పదార్థాలన్నీ అన్ని ఆయర్వేద షాపుల్లోను లభిస్తాయి.

# ఎగ్ ప్లాంట్

ఎగ్‌ప్లాంట్ (పెద్ద వంకాయ): ఒకటి, టమాట: ఒకటి, పిజ్జా సాస్: అర కప్పు, తురిమిన చీజ్: అర కప్పు, పార్సిమెన్: పావు కప్పు, ఆలివ్స్: పావు కప్పు, ఆలివ్ ఆయిల్: అర కప్పు, కొత్తిమీర తురుము: కొద్దిగా.

**తయారీ విధానం:** ఎగ్‌ప్లాంట్‌ను కాస్త మందంగా గుండ్రటి ముక్కల్లా కోయాలి. కోసిన ముక్కల్ని ఒక ప్లేట్‌పై పరిచి పైనుంచి ఆలివ్ ఆయిల్ వేసి పదిహేను నిమిషాల పాటు 180 డిగ్రీల వద్ద ఒవెన్‌లో బేక్ చేయాలి. బేక్ అయిన ముక్కలపై పిజ్జా సాస్, చీజ్ తురుము, పార్సిమెన్ వేసి పైనుంచి ముక్కలు చేసిన ఆలివ్స్, సన్నగా, గుండ్రంగా కోసిన టమాట ముక్కలు పెట్టి మరో పదినిమిషాలు బేక్ చేయాలి. చివరగా పైనుంచి కొత్తిమీర చల్లుకుంటే వేడివేడిగా నోరూరించే ఎగ్‌ప్లాంట్ పిజ్జా సిద్ధం.

# వేసవి భత్యం పెంపు లేకపోవడం బాధాకరం

## ముఖ్యమంత్రికి మాజీ మంత్రి జీవన్‌రెడ్డి లేఖ

**హైదరాబాద్,ఏప్రిల్25 ప్రభాతవార్త:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ గ్రామీణ ఉపాధిహామి కూలీలకు వేసవి భత్యం పెంపు విషయంలో ఏ విధమైన నిర్ణయం తీసుకోకపోవడం బాధకరమని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రాసిన లేఖలో పేర్కొన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామి కూలీల వేతనం రూ.400కు పెంచడంతోపాటు ఎండ తీవ్రత దృష్ట్యా ప్రత్యేకంగా వేసవి భత్యం కూడా ఇవ్వాలని ఆయన సూచించారు. మార్చినెలలో 25శాతం, ఏప్రిల్ మే నెలలో 30శాతం భత్యం అదనంగా వేతనంతోపాటు ఇవ్వాల్సి ఉన్నప్పటికి రోజులు గడుస్తున్నా ఇంకా నిర్ణయం వెలువడలేదని అన్నారు. మార్చినెల నుంచి కూలీలకు భత్యం లెక్కించి విడుదల చేయాలని ఆయన సూచించారు. గత ఏడాది తెలంగాణలో ఎన్ఆర్ఇజిఎస్ కూలీలకు 300రూపాయలు వేతనం చెల్లించగా ఈ యేడాది కేవలం ఏడు రుపాయలు మాత్రమే పెంచి 307రూపాయలు చెల్లించారని అన్నారు. వేసవిలో చెల్లించే కరువు భత్యం సైతం చెల్లించకపోవడతో ఉపాధిహామి కూలీలు చాలీచాలని వేతనంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

ఇప్పటికేనా హర్యానా పంజాబ్ రాష్ట్రాల్లో కూలీలకు రోజువారి కూటీ రేటు రూ.400 చెల్లిస్తున్న అంశాన్ని పరిగణలోకి తీసుకొని తెలంగాణలో కూడా చెల్లించాలని ముఖ్యమంత్రి రేవంతర్‌రెడ్డికి ఆసిన లేఖలో ఆయన కోరారు.

# ఉపాధి పనులను పరిశీలించిన విదేశీ ప్రతినిధులు



**సదాశివపేట, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం (ఎంజిఎన్ఆర్ఈజిఎస్) కొనసాగుతున్న తీరును పరిశీలించేందుకు ఆయా దేశాలకు చెందిన 25 మంది విదేశీ ప్రతినిధులు సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండల పరిధిలోని సూరారం గ్రామానికి శుక్రవారం చేరుకున్నారు. రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ కమిషనర్ సృజన, అధికారులతో జిల్లాకు ఏరుకున్న విదేశీ ప్రతినిధులను కలెక్టర్ వల్లూరు క్రాంతి స్వాగతం పలికారు. సూరారం గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామి పనులను విదేశీ ప్రతినిధులు పరిశీలించి ఉపాధి కూలీలతో మాట్లాడి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామి పనులతో గ్రామీణ ప్రాంతా అభివృద్ధి పనులను పరిశీలించి కూలీలతో ముచ్చటించారు. ఉపాధి అవకాశాలు, వేతన చెల్లింపులు, మహిళాల బాగస్వామ్యం లాంటి అంశాలపై సమాచారాన్ని సేకరించారు.పథకం ద్వార గ్రామీణ జీవన విధానంలో చోటుచేసుకున్న మార్పులను గమనించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శృాఖ అధికారులు, జిల్లా కలెక్టర్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు విదేశీ ప్రతినిధుల బృందానికి నీటి సంరక్షణ,పల్లె ప్రగతి కింద చేపడుతున్న పనులపై సమాజిక తనిఖీపై వివరించారు. డిజిటల్ మానిటరింగ్ విధానాలు, పారదర్శక చెల్లింపుల వ్యవస్థలు, మహిళల భాగస్వామ్యం అంశాలను విదేశీ ప్రతినిధులు ప్రశంసించారు. ప్రపంచ వ్యాప్తంగా ఏ దేశంలో లేని ఉపాధి హామి పథకం కేవలం భారత దేశంలో కొనసాగుతుందని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు 100 రోజులు పని కల్పించడం అభినందనీయమన్నారు.

అంతకు ముందు ఉపాధి హామి పథకంలో చేసిన పనులతో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను విదేశీ ప్రతినిధులు తిలకించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్‌లు చంద్రశేఖర్, మాధురి, అడిసనల్ కమిషనర్ శేషు కుమర్, ఎస్‌పిఎం మురళి, పిడి డిఆర్‌డిఏ జ్యోతి, అదనపు డిఆర్‌డిఓలు బాలరాజు, జంగారెడ్డి, ఎన్జీఓ ప్రతినిధులు వర్ధిని పంచాయితీరాజ్, రెవిన్యూ శాఖల అఇకారులు, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పెహాల్గాం ఉగ్రవాదులను కాల్చి చంపాలి! ముస్లింల ఆందోళన

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 25 ప్రభాతవార్త** కాశ్మీర్‌లోని పహల్గావ్ లో అరాచకం సృష్టించి 28 మందిని పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను కాల్చి చంపాలని మైనారిటి ముస్లింలు శుక్రవారం మధ్యాహ్నం నమాజుల తరువాత నల్లజెండాలు,జాతీయ జెండాను చేతపట్టుకొనినిరసన తెలిపారు. పాకిస్తాన్ టెర్రరిస్టులను పట్టుకొని కాల్చి చంపాలని నినాదాలు చేసారు.పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేసారు.శుక్రవారం మధ్యాహ్నం నమాజుల సందర్భంగా ప్రసంగాల్లో జామియామస్‌జిద్‌లో హాఫీజే ఖుర్ ఆన్ రేహాన్ సాహెబ్, నూర్‌ఏమస్‌జిద్‌లో హాఫీజే ఖుర్ ఆన్ మహమ్మద్ అలి దివ్యఖుర్‌ఆన్‌లోని అంశాలను మహమ్మద్ ప్రవక్త సందేశాలను ఉటకిస్తూ ఏ ఒక్కరికి అల్లాహ్ ఇచ్చిన జీవితాన్ని ముగించే హక్కులేదన్నారు. ఒక వేళ ఎవరైనా ఒకరిని వంద మంది చంపితే ఆ వందమందిని చంపెయాలని సూచిస్తుందన్నారు.ఇస్లాం మతం మంచిని కోరుకుంటుంది తప్ప ఉగ్రవాదాన్ని కాదన్నారు. ప్రపంచంలో ముస్లిం మనుగడ ప్రశ్నార్థకంగా మారిందన్నారు.పాలస్తీనాలో శాంతి సౌభా తృత్వం ఉండాలన్నారు. శ్రీకాళహస్తిలోని అన్ని పార్టీలకు చెందిన నాయకులు హాజరు కాగా మైనారిటి ముస్లింలు జామియా మస్‌జిద్ వద్ద సమావేశం అయి సంతాప సూచకంగా నల్లజెండాలను చేతపట్టుకొని మౌన ప్రదర్శన జరిపారు.ఈ సందర్భంగా జామీయా మస్‌జిద్ ముతవల్లి అక్రమ్ సాహెబ్,పేష్ఇమాం రేహాన్ సాహెబ్ వైకాపాకు చెందిన ఇస్మాయిల్,సిఎంపికు చెందిన మస్తాన్ షరీఫ్,అల్తాఫ్,ఉమర్,హమీద్,తాజుద్దీన్,అంజద్‌సాహెబ్,ఫుజయిల్,సుహాయబ్, సుహాయల్‌ల సారథ్యంలో ఆందోళన కార్యక్రమాలు జరిగాయి. పహల్గావ్ వద్దకు పర్యాటకులుగా వెళ్ళిన వారిని నిర్ధాక్షిణ్యంగా,రాక్షసంగా పొట్టన పెట్టుకున్న పాకిస్తాన్ తీవ్రవాదాదులను పట్టి ఉరి తీయాలన్నారు.

# దిక్కు లేని పశు వైద్యం

## పట్టిపీడిస్తున్న మందుల కొరత - శిథిలావస్థలో భవనాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** తెలంగాణలో పశువుల ఆసుపత్రులు దయనీయం పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. తవివిధ జిల్లాల్లో పశువులకు వైద్య సేవలు అంతంత మాత్రంగానే అందుతున్నాయనే విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. నిధులు చాలినన్నినవిడుదల చేయకపోవడంతో ఆసుపత్రులు మొక్కుబడిగా పనిచేస్తున్నాయి. చాలా ఆసుపత్రుల్లో మందుల కొరత తీవ్రంగా ఉంది. ప్రధానంగా వైద్యులు, సిబ్బంది, మందుల కొరత కారణంగా పూర్తి స్థాయిలో చికిత్స అందడం లేదు. ఆవులు, బర్రెలు, మేకలు, గొర్రెలు, ఎద్దులు, గేదెలు తదితర వాటికి ఏదైనా సమస్య వచ్చి వెటర్నరీ ఆసుపత్రులకు తీసుకెళితే అక్కడ మందులు ఉండడం లేదు. హాస్పిటళ్లకు జీవాలను తీసుకెళితే మందులు రాసి బయట కొనుక్కోమని సిబ్బంది చెబుతుండటంతో రైతులపై ఆర్థిక భారం పడుతోంది. అత్యవసర సమయాల్లో సైతం అందచేయాల్సిన మందులు కూడా లేకపోవడంత ప్రైవేటు మెడికల్ షాపులలో కొనుగోలు చేయాల్సిన పరిస్థితులు ఉన్నాయి. కేవలం నట్టల నివారణ మందులు మినహా ఇతర వైద్య సేవలు దాదాపుగా అందుబాటులో లేవని రైతులు చెబుతున్నారు. వివిధ జిల్లాల్లో వెటర్నరీ డాక్టర్లు, ఇతర సిబ్బంది, అటెండర్లు తగినంత మంది లేకపోవడంతో ముఖ్యంగా ఇంటర్నల్ ఏరియాలు, తండాలకు సరైన పశు వైద్యం అందడం లేదని వాపోతున్నారు. రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లాలోని పెద్దపల్లి, గోదావరిఖని, మంథనిలో ఏరియా, 10 ప్రైమరీ, 7 సబ్ సెంటర్లు ఉండగా, 5గురు డాక్టర్ల పోస్టులు ఖాళీగా ఉన్నట్లు సమాచారం. ఈ జిల్లాల్లో 39 వెటర్నరీ హాస్పిటల్స్, సబ్ సెంటర్లు ఉండగా 24 మందే డాక్టర్లు ఉన్నారు. 44 అటెండెంట్ పోస్టులకు 16 మంది మాత్రమే ఉన్నారు. జిల్లాలకు ఏటా అరకొరకగా 17 నుండి 25 లక్షల రూపాయల వరకూ గ్రాంటును ఇస్తున్నా అవి ఏ మూలకూ సరిపోవడం లేదని వైద్యులు అంటున్నారు. జిల్లాలోని చాలా ఆసుపత్రుల్లో యాంటీ బయోటిక్, లివర్ టానిక్‌లు, ఫీడ్ సప్లిమెంట్‌లు, నట్టల నివారణ మందులు దొరకడం లేదని ఆందోళన చెందుతున్నారు. అదేవిధంగా ఆదిలాబాద్ జిల్లాలో 44 పశువుల ఆసుపత్రులు ఉండగా, అందులో 10 వరకూ అసౌకర్యాలతోనే కొట్టుమిట్టాడుతున్నాయి. చాలా చోట్ల ఆసుపత్రులు అద్దె, తాత్కాలిక భవనాల్లో కొనసాగుతున్నాయి. జిల్లా కేంద్రంలోని పశు వైద్యశాల భవనం శిథిలావస్తకు చేరుకుని కూలిపోయే పరిస్థితి నెలకొందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది సొంత భవనం అయినా స్లాబు మూడేళ్ల క్రితం కూలిపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఐదారు సంవత్సరాల క్రితమే భవనం శిథిలావస్థకు చేరుకున్నా నూతన భవన నిర్మాణం గూర్చి పట్టించుకోవడం లేదు. జిల్లా కేంద్రంలోనే ఈ పరిస్థితి ఉంటే ఇక మండలాలు, ఇతర మారుమూల గ్రామాల్లో ఉన్న పశు వైద్య శాలలు మరింత దయనీయంగా ఉన్నాయి. అలాగే తాండూరు మండలంలోని పశు వైద్యశాల భవనం పూరితగా శిథిలావస్థకు చేరుకోగా ఎప్పడు కూలుతుందో తెలియని స్థితి ఉంది. నెన్నెల, కన్నెపల్లి, చెన్నూరు మండలాల్లోని పలు గ్రామాల్లో పశు వైద్యశాలలకు సరైన భవనాలు లేవని చెబుతున్నారు. సిబ్బంది విషయానికి వస్తే అరకొర సిబ్బందే గతవుతున్నారు. జిల్లాలోని పశు వైద్య శాలల్లో దాదాపు 10 ఖాళీలు ఉన్నాయి. ఇక గొర్లు, మేకలు తదితర వాటికి ఏదైనా అనారోగ్యం వస్తే ప్రైవేటు మందుల దుకాణంలో కొనుగోలు చేయాల్సి వస్తోందని అంటున్నారు. కొన్నిసార్లు నట్టల మందులు, గాలి కుంటు వ్యాధి నివారణకు అవసరమైన ఇంజక్షన్లు అందుబాటులో లేవంటున్నారు. ఇదేవిధంగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పశు వైద్య శాలలు అరకొర సౌకర్యాలతో కొట్టుమిట్టాడుతున్నాయని జీవాల యజమానులు వాపోతున్నారు.

# రాష్ట్రం మీదుగా తిరిగే ఎర్నాకులం - పాట్నా

## ప్రత్యేక రైళ్లు మే వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 25,ప్రభాతవార్త** ప్రస్తుత వేసవి సెలవుల సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ ప్రస్తుతం రాష్ట్రం మీదుగా ఎర్నాకులం-పాట్నా-ఎర్నాకులం మధ్య నడుపుతున్న ప్రత్యేక రైలు సర్వీసులను మే ఆఖరు వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఎర్నాకులం నుంచి ప్రతి శుక్రవారాల్లో పాట్నాకు బయలుదేరే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను మే 30వరకు పాట్నా నుంచి ఎర్నాకులంకు ప్రతి సోమవారం బయలుదేరే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ సర్వీసులను 28నుంచి జూన్ 2 వరకు పొడిగించారు. రాష్ట్రంలో ఈ రైళ్లు గూడూరు, నెల్లూరు, గోలు,బాపట్ల, తెనాలి,విజయవాడ, ఏలూరు, తాడేపల్లి గూడెం,రాజమండ్రి, సామర్లకోట, దువ్వాడ, సింహాచలం, పెందుర్తి,కొత్తవలస, విజయనగరం,చీపురుపల్లి,శ్రీకాకుళం,పలస, సోంపేట, ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్లతో పాటు కేరళ, ఝార్ఖండ్, బీహార్ రాష్ట్రాలలోని ముఖ్యమైన స్టేషన్లలో నిలుస్తాయి.

# గిరిజన ప్రాంతాల్లో మలేరియా హాట్ స్పాట్‌లపై ప్రత్యేక దృష్టిపెట్టాలి

## పోస్టర్లను ఆవిష్కరించిన ఆరోగ్య శాఖ స్పెషల్ సియస్ కృష్ణబాబు

**విజయవాడ,ఏప్రిల్25,ప్రభాతవార్తప్రతినిధి:** గిరిజన ప్రాంతాల్లో గుర్తించిన మలేరియా హాట్ స్పాట్‌లపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని వైద్య,ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.టి.కృష్ణబాబు సూచించారు. ఈనెల 25న జరుపుకునే ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా రూపొందించిన పోస్టర్లను ఏపీ సచివాలయంలోని వైద్య,ఆరోగ్య శాఖ కాన్ఫరెన్స్ హాల్లో ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం వంటి గిరిజన ప్రాంతాల్లో గుర్తించిన మలేరియా హాట్ స్పాట్‌లలో మలేరియా కేసులు తగ్గాయా, పెరిగాయా సమాచారం ఆధారంగా తగ్గించడానికి తీసుకోవాల్సిన చర్యలపై భవిష్యత్ ప్రణాళికను సిద్ధం చేయాలని ఆదేశించారు. అవసరమైతే ప్రత్యేక ఏజెన్సీని నియమించడం ద్వారా హాట్ స్పాట్ లలో మలేరియా కేసుల్ని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రపంచ మలేరియా నివేదిక 2022 ప్రకారం 2021లో మలేరియా జ్వరంతో 6,19,000 మంది మరణించినట్లు గణాంకాలు చెబుతున్నాయన్నారు. రాష్ట్రంలో అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, విజయనగరం, అనకాపల్లి, విశాఖపట్నం, మరియు ఏలూరు జిల్లాల్లో మలేరియా కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయన్నారు.

# ఒక్క ఓవర్లో వైడ్స్ హీరోస్


బెర్ట్ వాన్స్ మహ్మద్ సమీ ఆంబ్రోస్ డారిల్ టఫీ స్కాట్ బోస్‌వెల్

## ప్రపంచ క్రికెట్‌లోనే చెత్త బౌలర్లు
## ఈ జాబితాలో టీమిండియా నో

**న్యూఢిల్లీ:** క్రికెట్‌లో బ్యాటర్లు, బౌలర్లు రాణించాలని కోరుకుంటుంటారు. బ్యాటర్లు తుఫాన్ ఇన్నింగ్స్‌లతో సత్తా చాటాలని పట్టుదలను ప్రదర్శిస్తుండగా, బౌలర్లు మాత్రం తక్కువ పరుగులు ఇచ్చి ఎక్కువ వికెట్లు తీయాలని చూస్తుంటారు. కానీ, కొన్నిసార్లు విఫలమవుతుంటారు. లక్ లేకపోవడంతో ఎన్ని మ్యాచ్‌లు ఆడిన సత్తా చాటాలేక జట్టు నుంచి దూరం అవుతుంటారు. ఎంతో దూకుడుగా కెరీర్ ఆరంభించి, నిరుత్సాహంగా కెరీర్ ముగించిన ప్లేయర్లు చాలామందే ఉన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఒకే ఓవర్‌లో అత్యధిక బంతులు వేసిన అటువంటి బౌలర్లూ ఉన్నారు. క్రికెట్ చరిత్రలో ఒకే ఓవర్లో అత్యధిక బంతులు వేసిన ఐదుగురు బౌలర్ల గురించి తెలిస్తే కచ్చితంగా షాక్ అవుడం ఖాయం. ఈ బౌలర్లు తమ ఓవర్లలో వైడ్స్, నో బాల్స్ ఎక్కువగా వేసి, సుధీర్ఘ ఓవర్‌తో చెత్త రికార్డ్ సృష్టించారన్నమాట. ఈ లిస్ట్‌లో పాకిస్తాన్ బౌలర్ కూడా ఉన్నాడు. ఈ అవాంఛనీయ రికార్డు సృష్టించిన ఐదుగురు బౌలర్ల జాబితాలో టీమిండియాకు చెందినవారు మాత్రం చోటు లభించ లేదు. ఈ జాబితాలో న్యూజిలాండ్ మాజీ స్పిన్నర్ బెర్ట్ వాన్స్ పేరు మొదటి స్థానంలో ఉంది. 1990 ఫిబ్రవరి 20న కాంటర్‌బరీతో జరిగిన మ్యాచ్‌లో బెర్ట్ వాన్స్ 1 ఓవర్‌లో 22 బంతులు వేశాడు. అలాగే ఈ జాబితాలో పాకిస్తాన్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సమీ పేరు రెండవ స్థానంలో ఉంది. బంగ్లాదేశ్‌పై మహ్మద్ సమీ 1 ఓవర్‌లో 17 బంతులు బౌలింగ్ చేశాడు. 2004లో మహ్మద్ సమీ ఈ చెత్త రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ఈ ఓవర్లో సమీ 7 వైడ్లు, 4 నో బాల్స్ వేశాడు. అదే విధంగా ఇటువంటి అవాంఛనీయ ప్లేయర్ల జాబితాలో వెస్టిండీస్ బౌలర్ కర్ట్లీ ఆంబ్రోస్ మూడవ స్థానంలో చేరాడు.

ఆంబ్రోస్ 1 ఓవర్లో 15 బంతులు వేశాడు. 1997లో ఆస్ట్రేలియాతో ఆడుతున్న సమయంలో ఆంబ్రోస్ ఈ చెత్త రికార్డును తన పేరు మీద లిఖించుకున్నాడు. ఈ ఓవర్లో ఆంబ్రోస్ 9 నో బాల్స్ వేశాడు. ఇక న్యూజిలాండ్‌కు చెందిన డారిల్ టఫీ నాల్గవ స్థానంలో ఉన్నాడు.

2005లో ఆస్ట్రేలియాతో ఆడుతున్నప్పుడు డారిల్ టఫీ ఒకే ఓవర్‌లో 14 బంతులు వేశాడు. ఈ ఓవర్‌లో డారిల్ టఫీ 4 వైడ్‌లు, 4 నో బాల్స్ వేశాడు. ఇక ఈ జాబితాలో ఇంగ్లాండ్ మాజీ ఫాస్ట్ బౌలర్ స్కాట్ బోస్‌వెల్ చివరి స్థానంలో నిలిచాడు. 2001లో జరిగిన ది బి ట్రోఫీలో స్కాట్ 1 ఓవర్‌లో 14 బంతులు వేశాడు.

## తెలంగాణ అమ్మాయి నిత్యకు రెండో స్వర్ణం
### మధ్యప్రదేశ్ అథ్లెట్ మీనాకు పసిడి



**న్యూఢిల్లీ:** కేరళ వేదికగా జరుగుతున్న జాతీయ ఫెడరేషన్ సీనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ యువ అథ్లెట్ గాదె నిత్య డబుల్ ధమాకాతో అదరగొట్టింది. టోర్నీలో ఇప్పటికే 100మీటర్ల రేసులో పసిడి కొల్లగొట్టిన నిత్య తాజాగా 200మీటర్ల స్ప్రింట్‌లోనూ సత్తాచాటింది. కేరళలోని కొచ్చి వేదికగా జరిగిన రేసును నిత్య 23.68 సెకన్లలో ముగించి రెండో స్వర్ణాన్ని ఖాతాలో వేసుకుంది. ఇదే పోటీలో పాల్గొన్న ఏంజెల్ సిల్వా (23.91సె), సుదీక్ష (24.31సె) వరుసగా రజత, కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. ఆది నుంచే తనదైన జోరు కనబరిచిన నిత్య ప్రత్యర్థులకు దీటైన పోటీనిస్తూ పసిడి కొల్లగొట్టింది. అలాగే మధ్యప్రదేశ్ రాష్ట్ర అథ్లెటిక్స్ అకాడమీకి చెందిన పోల్ వాల్ట్ అథ్లెట్ దేవ్ మీనా 28వ జాతీయ ఫెడరేషన్ సీనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ 2025లో బంగారు పతకాన్ని గెలుచుకున్నాడు. దేవ్ 5.35 మీటర్లు దూకి కొత్త రికార్డును నెలకొల్పాడు. ఈ టోర్నమెంట్ ఏప్రిల్ 21 నుండి 24 వరకు కొచ్చిలో నిర్వహించబడుతోంది. తమిళనాడుకు చెందిన ఎం. గ్వాథమ్ పోల్ వాల్ట్ ఈవెంట్‌లో 5.15 మీటర్లు దూకి రజత పతకాన్ని గెలుచుకున్నాడు. రీగన్ జి. తమిళనాడు పోల్ వాల్ట్ ఈవెంట్‌లో 5.10 మీటర్లు దూకి కాంస్య పతకాన్ని గెలుచుకున్నాడు.



## జాతీయ క్రికెట్ జట్టుకు ఏడుగురు హైదరాబాద్ అమ్మాయిలు

**న్యూఢిల్లీ:** హైదరాబాద్ అమ్మాయిలు రికార్డు సృష్టించారు. జాతీయ క్రికెట్ జట్టులోకి ఒకేసారి ఏడుగురు సెలెక్ట్ అయ్యి రికార్డు సృష్టించారు. బిసిసిఐ అండర్19 జట్టులోకి ఒకేసారి ఏడుగురు సెలెక్ట్ కావడం ఇదే మొదటి సారి కావడం విశేషం. ఎంపికైన వారిలో కే.నిధి, సంధ్య గోరా, కావ్యశ్రీ, జాస్మిన్ గిల్, పివి హంసిక, సిపి పార్వతి, ఇ.శృజన అనే సిటీ క్రికెట్ ప్లేయర్లు ఉన్నారు. త్వరలోనే రాంచీలో జరగనున్న జట్టు ఏ శిబిరంలో నిధి, సంధ్య, కావ్యశ్రీలు శిక్షణకు హాజరవుతారు.అదే సమయంలో టీమ్ డిలో డెహ్రాడూన్‌లో నిర్వహించే శిక్షణకు హంసిక, పార్వతి, సృజన హాజరుకానున్నారు. టీమ్‌బీలో భాగంగా అహ్మదాబాద్‌లో నిర్వహించే శిక్షణ శిబిరానికి జాస్మిన్ గిల్ పాల్గొంటుంది. వీరంతా హైదరాబాద్ నుంచి బిసిసిఐ అండర్ 19 క్రికెట్ శిక్షణ శిబిరాల్లో పాల్గొనున్నారు. ఏప్రిల్ 25నుంచి మే 21వరకు శిక్షణ శిబిరాల్లో పాల్గొనున్నారు. శిక్షణ ముగిసిన తర్వాత జాతీయ స్థాయి వేదికలపై క్రీడా నైపుణాన్ని ప్రదర్శించనున్నారు.

## భారత్, పాకిసాన్‌లను ఒకే గ్రూప్‌లో ఉంచొద్దు
### ఐసిసికి లేఖ రాసిన బిసిసిఐ



**న్యూఢిల్లీ:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన దాడిన తర్వాత బిసిసిఐ రంగంలోకి దిగింది. పహల్గాంలో జరిగిన హృదయ విదారక ఉగ్రదాడి తర్వాత బిసిసిఐ కీలక నిర్ణయం తీసుకుంది. భారత క్రికెట్ నియంత్రణ బోర్డు (బిసిసిఐ) ఐసిసికి లేఖ రాసింది. రాబోయే ఐసిసి టోర్నమెంట్లలో భారత్, పాకిస్థాన్‌లను ఒకే గ్రూప్‌లో ఉంచవద్దని బిసిసిఐ ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) అభ్యర్థించింది. ఐసిసి ఈవెంట్లలో కూడా క్రికెట్ మైదానంలో రెండు దేశాల మధ్య ఘర్షణలను తగ్గించాలని లేదా తొలగించాలని బోర్డు కోరుకుంటోంది. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో ఉగ్రవాదులు 26 మంది అమాయక పర్యాటకులను కాల్చి చంపేశారు. ఈ క్రమంలో ఇక ఐసిసి ఈవెంట్లలో కూడా భారత్, పాకిస్థాన్ మధ్య ఘర్షణలను తగ్గించాలని బిసిసిఐ కోరుకుంటోంది. రాజకీయ సంబంధాలు క్షీణించడం వల్ల ఇప్పటికే రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సిరీస్ చాలా కాలంగా నిలిపివేయబడింది. బిసిసిఐ డిమాండ్‌ను ఐసిసి అంగీకరిస్తే పాకిస్థాన్‌కు పెద్ద ఎదురుదెబ్బ తగలవచ్చు. మరోపక్క ఈ సంవత్సరం ఐసిసి మహిళల వన్డే ప్రపంచ కప్ భారత గడ్డపై జరగనుంది. ఈ టోర్నమెంట్‌లో భారత్, పాకిస్థాన్ తలపడనున్నాయి. ఐసిసి, బిసిసిఐ, పిసిబిల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం పాకిస్థాన్ జట్టు భారత్‌కు రాదు. తటస్థ వేదికలో తన మ్యాచ్‌లను ఆడుతుంది. 2025 సంవత్సరంలో ఆసియా కప్ కూడా నిర్వహించబడుతుంది. ఈ టోర్నమెంట్‌లో భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య మూడు మ్యాచ్‌లు జరగనున్నాయి. అయితే ఇప్పుడు ఆసియా కప్ షెడ్యూల్ ఎలా తయారు చేయబడుతుందో చూడటం ఆసక్తికరంగా ఉంటుంది.

## బాక్సర్ చాంపియన్‌షిప్స్‌లో.. సెమీస్‌కు మరో ఐదుగురు భారత్ బాక్సర్లు



**న్యూఢిల్లీ:** ఏషియన్ అండర్ 15 బాక్సింగ్ చాంపియన్‌షిప్స్‌లో భారత బాక్సర్లు అదరగొడుతున్నారు. ఈ చాంపియన్‌షిప్ మరో ఐదుగురు ఇండియా బాక్సర్లు సెమీస్‌లోకి ప్రవేశించారు. జోర్డాన్‌లోని అమ్మాన్ వేదికగా జరుగుతున్న ఈ టోర్నీలో భారత్ కాలమానం ప్రకారం శుక్రవారం జరిగిన అండర్-15 మెన్స్ 55 కేజీ తొలిరౌండ్లో ఇది వరకే ఆరుగురు భారత బాక్సర్లు సెమీస్ చేరగా తాజాగా మరో ఐదుగురు సెమీఫైనల్స్‌కు అర్హత సాధించారు. సెమీస్ చేరిన వారిలో ఇద్దరు మహిళా బాక్సర్లు ఉన్నారు. నెల్సన్ (55 కిలోలు), అభిజీత్ (61 కిలోలు), లక్ష్య పొగాట్ (64 కిలోలు), ప్రిన్సి (55 కిలోలు), సమృద్ధి సతీశ్ (55 కిలోలు) క్వార్టర్స్ పోరులో ప్రత్యర్థులను చిత్తు చేశారు. ఇక నెల్సన్ ఆర్ఎస్సీ (రిఫరీ స్టాప్ కంటెస్ట్) ద్వారా వాంగ్ షెంగ్‌యాంగ్ (చైనీస్తైపీ)పై గెలిచాడు. 61 కేజీ క్వార్టర్ఫైనల్లో అభిజీత్ 5-0తో ముఖమ్మద్ బుర్హానోవ్ (కిర్గిస్తాన్)పై గెలవగా, 64 కేజీల్లో లక్షయ్ ఫోగట్ 5-0తో లైత్ అజైలత్ (జోర్డాన్)ను ఓడించి సెమీస్లోకి అడుగుపెట్టారు. బాలికల 52 కేజీల్లో ప్రిన్సి 5-0తో యెవా కుబనోవా (ఉక్రెయిన్)పై, 55 కేజీల్లో సమృద్ధి సతీష్ షిండే ఆర్ఎస్సీ ద్వారా క్సేనియా సవినా (ఉక్రెయిన్)పై నెగ్గి సెమీస్కు చేరారు. ఇక మెన్స్ 52 కేజీలో రవి సిహాగ్ 2-3తో ఎల్బాడ్ షకీర్జోనోవ్ (ఉజ్బెకిస్తాన్) చేతిలో, 58 కేజీల్లో నమన్ సైనీ 0-5తో జఖోంగిర్ జాన్ ఉస్మాన్ కులోవ్ (ఉజ్బెకిస్తాన్) చేతిలో పరాజయం చవిచూశారు.

# సెన్సెక్స్, నిఫ్టీలపై టెర్రర్ ఎఫెక్ట్

**ముంబై, ఏప్రిల్ 25:** దేశీయ మార్కెట్ సూచీలు శుక్రవారం భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు ఉన్నప్పటికీ.. దేశీయంగా బ్యాంకింగ్ షేర్లలో కొనుగోళ్ల సూచీలను పడేశాయి. దీనికి తోడు పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపించాయి. దీంతో నేటి ట్రేడింగ్‌లో సూచీల భారీగా పతనమయ్యాయి. చివరకు కాస్త కోలుకున్న ప్పటికీ నష్టాలు తప్పలేదు. సెన్సెక్స్ దాదాపు 600 పాయింట్లు దిగజారగా, నిఫ్టీ 24వేల మార్క్‌ను నిలబెట్టుకోగలిగింది. శుక్రవారం నాటి ట్రేడింగ్‌ను సూచీలు సానుకూలంగానే ప్రారంభించినప్పటికీ.. కాసేపటికే అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. ఈ ఉదయం 79,830 వద్ద ఉత్సాహంగా ప్రారంభమైన సెన్సెక్స్ ఒక దశలో 80వేల మార్క్ పైన కదలాడింది. కానీ.. ఆ ఉత్సాహం ఎంతోసేపు కొనసాగలేదు. మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో ఒత్తిడికి గురైన సూచీ దాదాపు 1200 పాయింట్లు క్షీణించి ఇంట్రాడేలో 78,605 కనిష్ఠ స్థాయికి పడిపోయింది. చివర్లో కాస్త కోలుకున్నప్పటికీ నష్టాలు ఎక్కువగానే ఉన్నాయి. నేటి మార్కెట్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 588.90 పాయింట్లు పతనమై 79,212.53 వద్ద స్థిరపడింది. అటు నిఫ్టీ కూడా 23,84724,365 మధ్య కదలాడింది. చివరకు 207.35 పాయింట్లు దిగజారి 24,039.35 వద్ద ముగిసింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 17 పైసలు క్షీణించి 85.44గా ముగిసింది.



ఐటీ మినహా దాదాపు అన్ని రంగాల షేర్లు నష్టపోయాయి. బ్యాంకింగ్, మీడియా, టెలికాం సూచీలు 23 శాతం మేర కుదేలయ్యాయి. నిఫ్టీలో యాక్సిస్ బ్యాంక్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, శ్రీరామ్ ఫైనాన్స్, అదానీ పోర్ట్స్, ట్రెంట్ షేర్లు భారీగా నష్టపోయాయి. ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, ఇన్ఫోసిస్, టీసీఎస్, టెక్ మహీంద్రా, ఇండస్‌ఇండ్ బ్యాంక్ షేర్లు రాణించాయి. మరోవైపు, తాజా పరిణామాలతో పాక్ స్టాక్ మార్కెట్లు కూడా భారీగా నష్టపోయాయి. కరాచీ స్టాక్ ఎక్స్ఛేంజ్ 100 సూచి గురువారం దాదాపు 2500 పాయింట్లు కుంగింది. ఈ నేపథ్యంలో పాక్ స్టాక్ ఎక్స్ఛేంజీ పోర్టల్ డౌన్ అవ్వడం చర్చనీయాంశమైంది. శుక్రవారం ఉదయం ఆ పేజీ యూజర్లకు అందుబాటులో లేదు. ప్రస్తుతం ఇది మెయింటనెన్స్‌లో ఉందని, త్వరలోనే అందుబాటులోకి వస్తుందనే సందేశం కన్పిస్తోంది.

## అమెరికాలో ఇక 'మేక్ ఇన్ ఇండియా' ఐఫోన్లే..

**వాషింగ్టన్, ఏప్రిల్ 25:** అమెరికా, చైనా భారీ స్థాయిలో పరస్పర సుంకాలు విధించుకోవడంతో ఇరు దేశాల మధ్య వాణిజ్య యుద్ధం రాజుకుంది. ఈ క్రమంలోనే టారిఫ్‌ల నుంచి తప్పించుకునేందుకు దిగ్గజ సంస్థ యాపిల్ ఇప్పుడు ప్రత్యామ్నాయ మార్గాలను వెతుకుతోంది. ఇందులో భాగంగానే అమెరికా మార్కెట్లో విక్రయించే ఐఫోన్ల తయారీ మొత్తాన్ని భారత్‌కు తరలించాలని కంపెనీ యోచిస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. 2026 నాటికి అమెరికా మార్కెట్ కోసం ఐఫోన్ల తయారీ ప్రక్రియ మొత్తం భారత్ కేంద్రంగానే జరిగేలా ఆపిల్ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సదరు కథనాల సారాంశం. ఇప్పటివరకు అమెరికా వెలుపల తయారు చేస్తున్న ఐఫోన్లలో భారత్ వాటా 14% కాగా.. దాదాపు 80 శాతం ఐఫోన్లు చైనాలోనే తయారవుతున్నాయి. ఇప్పుడు సుంకాల నేపథ్యంలో ఆపిల్‌పై అదనపు భారం పడనుంది. చైనా నుంచి అమెరికాలో దిగుమతి చేసుకుంటే, 145% పన్ను కట్టాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో చైనా, భారత్‌లో తయారు చేసే ఐఫోన్ల ధరల మధ్య అమెరికా విపణిలో భారీ వ్యత్యాసం ఉంటోంది. ఈ క్రమంలోనే తయారీని భారత్‌కు మార్చాలని ఆపిల్ యోచిస్తోంది. అదే జరిగితే.. ఇక అగ్రరాజ్య మార్కెట్‌లో మేక్ ఇన్ ఇండియా ఐఫోన్లే కన్పిస్తాయి. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ తొలిసారి ఎన్నికైనప్పుడే చైనాతో వాణిజ్య విరోధం మొదలైంది. ఫలితంగా బలమైన ప్రత్యామ్నాయ తయారీ కేంద్రంగా మరో దేశాన్ని ఎంచుకోవాలని ఆపిల్ సహా పలు బహుళజాతి సంస్థలు భావించాయి. అదే సమయంలో స్మార్ట్‌ఫోన్లపై తయారీ ఆధారిత ప్రోత్సాహకాలు కల్పిస్తామని 2020లో భారత ప్రభుత్వం ప్రకటించింది. దీంతో ఆపిల్ మనదేశంలో ఐఫోన్ల అసెంబ్లింగ్‌ను ప్రారంభించింది. గత ఆర్థిక సంవత్సరంలో ఆపిల్ 22 బిలియన్ డాలర్ల విలువైన ఐఫోన్లను భారత్‌లో తయారు చేసింది.



## వడ్డీరేట్లు తగ్గించిన కెనరా, ఇండియన్ బ్యాంకులు

**ముంబై, ఏప్రిల్ 25:** భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఇటీవలి ఎంపిసి సమావేశంలో కీలక రేట్లను మరో 25 బేసిస్ పాయింట్లు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. ఈనిర్ణయాన్ని అనుసరిస్తూ ఇప్పటికే బ్యాంకులు రుణాల రేట్లను తగ్గించాయి. తాజాగా ప్రభుత్వ రంగ కెనరా బ్యాంకు, ఇండియన్ బ్యాంకులు కూడా రెపో లింక్డ్ లెండింగ్ రేటు (ఆర్ఎల్ఎల్ఆర్) 25 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్లు ప్రకటించాయి. ఈ నిర్ణయం తర్వాత ఇండియన్ బ్యాంకు ఇళ్ల రుణాలపై వడ్డీ రేటు ప్రస్తుతం ఉన్న 8.15 శాతం నుంచి 7.90 శాతానికి, వాహ నాలపై వడ్డీ 8.50 శాతం నుంచి 8.25 శాతానికి దిగిరానుంది. దీంతో పాటు ఇండియన్ బ్యాంకు ప్రాసెసింగ్ ఫీజు, జీరో డాక్యుమెంటేషన్ ఛార్జీల్లో రాయితీ వంటి ప్రయోజనాలను కూడా ప్రకటించింది. ఇక కెనరా బ్యాంకు కూడా ఆర్ఎల్ఎల్ఆర్ తగ్గించడంతో ఇళ్ల రుణాలు 7.90శాతం నుంచి ప్రారంభమవు తాయి. వాహన రుణాలపై వార్షిక వడ్డీ 8.20శాతం నుంచి ప్రారంభమవుతుందని అధికారిక ప్రకటనలో పేర్కొంది.



## డెత్ క్లెయిమ్‌ల కోసం ఎల్ఐసి స్పెషల్ విండో

**వాణిజ్యం**

**శ్రీనగర్, ఏప్రిల్ 25:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాదదాడిలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన తర్వాత బాధితుల కుటుంబాలకు అండగా నిలబడడానికి త్వరితగతిన డెత్ క్లెయిమ్ పరిష్కారాలను అందించడానికి లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ఇండియా ఓ స్పెషల్ విండోను అందుబాటులోకి తీసుకొచ్చింది. పహల్గాంలో అమాయక పౌరుల మరణం పట్ల ఎల్ఐసి ఆఫ్ ఇండియా తీవ్ర విచారం వ్యక్తం చేస్తోంది. మరణజంచిన వారి డెత్ క్లెయిమ్‌ను వీలైనంత త్వరగా పరిష్కరించడానికి ప్రత్యేక రాయితీలను ప్రకటించింది. దుఃఖంలో ఉన్న బాధిత కుటుంబానికి ఎల్ఐసి ఆఫ్ ఇండియా అండగా నిలుస్తుంది అని ఎల్ఐసి మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సిఇఒ సిద్ధార్థ మొహంతి ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. డెత్ క్లెయిమ్ ప్రక్రియ పూర్తిగా ఆఫ్‌లైన్‌లో ఉందని క్లెయిమ్‌దారులు తప్పకుండా గమనించాలి. ఈ ప్రక్రియను ప్రారంభించడానికి, నామినీ అవసరమైన అన్ని పత్రాలను తీసుకొని పాలసీని జారీ చేసిన ఎల్ఐసి శాఖను సంప్రదించాలి. పాలసీ ప్రీమియంలు రెగ్యులర్‌గా చెల్లించి ఉంటే, గ్రేస్ పీరియడ్‌లోపు మరణం సంభవించినట్లయితే క్లెయిమ్ సెటిల్‌మెంట్‌కు అర్హత ఉంటుంది. నామినీ అవసరమైన పత్రాలతో పాలసీ జారీ చేసిన ఎల్ఐసి బ్రాంచ్‌ను సంప్రదించాలి. పాలసీ నంబర్, తేదీ, మరణించడానికి కారణం వంటి వివరాలతో ఎల్ఐసి సర్వీసింగ్ బ్రాంచ్‌కు లిఖితపూర్వకంగా తెలియచేయాలి. నామినీదారునికి, మరణించిన వ్యక్తికి గత సంబంధాన్ని తెలియచేయడానికి ఫారమ్ ఎను సబ్మిట్‌చేయాలి. అధికారిక మరణ ధ్రువీకరణ పత్రంగా, స్థానిక మరణ రిజిస్టర్ నుంచి ధ్రువీకరించిన పత్రాలను సమర్పించాలి. వయస్సు ధ్రువీకరణ కోసం ఆధార్, పాన్‌కార్డు వంటివి ఇవ్వాల్సి ఉంటుంది. మరణ ధృవీకరణ పత్రాలకు బదులుగా, ఉగ్రవాద దాడి కారణంగా పాలసీదారు మరణించినట్లు ప్రభుత్వ రికార్డులలో ఉన్న ఏవైనా ఆధారాలు, కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లించిన ఏదైనా పరిహారం వంటివి పాలసీదారు మరణించినట్లు నిర్ధారించడానికి ఉపయోగపడతాయి.



## రియాల్టీలోకి రూ.2.29 లక్షల కోట్లు

**ముంబై, ఏప్రిల్ 25:** రియల్ ఎస్టేట్ మార్కెట్లో పెట్టుబడుల పట్ల సంస్థాగ ఇన్వెస్టర్లు ఉత్సాహం చూపిస్తున్నారు. ఈ రంగం 2022-24 మధ్య కాలంలో 26.7 బిలియన్ డాలర్లు అంటే రూ.2.29 లక్షల కోట్లు ఈక్విటీ పెట్టుబడులను అందుకున్నట్లు సిఐఐ-సిబిఆర్ఇ సంయుక్త నివేదిక తెలిపింది. ఇందులో పావు శాతం అంటే 6.7 బిలియన్ డాలర్లను అంటే రూ.57,600 కోట్లు ముంబై నగరం ఆకర్షించడం విశేషం. ముంబైతో పాటు ఢిల్లీ-ఎన్‌సిఆర్, బెంగళూరు ఈ మూడు నగరాల నుంచి మార్కెట్లోకి వచ్చిన పెట్టుబడులు 16.5 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు ఈ నివేదిక వెల్లడించింది. మొత్తం ఎస్టేట్ రంగంలోకి 2022-24 మధ్య వచ్చిన పెట్టుబడుల్లో 62శాతాన్ని ఈ మూడు నగరాలు దక్కించుకున్నాయి. పెట్టుబడిశ్రేణికి సంబంధించిన ప్రాజెక్టులు ప్రధానంగా ఈ నగరాల్లో కేంద్రీ కృతమై ఉండడం, బలమైన మౌలిక సదుపాయాలు, నైపుణ్య మానవవనరుల లభ్యత, రియల్ ఎస్టేట్ రంగం క్రమంగా సంఘటితంగా మారుతుండడం ఈ మూడు నగరాలకు అనుకూలిస్తున్నట్లు ఈ నివేదిక వివరించింది. ల్యాండ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులు 2022-24 మధ్య 44శాతం మేర ఈక్విటీ పెట్టుబడులను ఆకర్షించినట్లు, ఆ తర్వాత ఆఫీస్ నిర్మాణ ఆస్తుల్లోకి 32 శాతం వచ్చినట్లు సిఐఐ-సిబిఆర్ఇ నివేదిక వెల్లడించింది. ఇక గత మూడేళ్లలో 10శాతం మేర ఈక్విటీ పెట్టుబడులు టైర్-2 పట్టణ రియల్ ఎస్టేట్‌లోకి వచ్చినట్లు తెలిపింది. 'భారత రియల్ ఎస్టేట్ రంగం కొత్త వృద్ధిపథంలోకి అడుగు పెట్టింది. బలమైన మూలధన పెట్టుబడులు, అభివృద్ధికి భూముల లభ్యత ఇందుకు మద్దతునిస్తాయని కూడా వెల్లడించింది.



## నెట్‌ఫ్లిక్స్ సేవలకు స్మాల్ బ్రేక్!

**ముంబై, ఏప్రిల్ 25:** ప్రముఖ ఓటిటి సంస్థ నెట్‌ఫ్లిక్స్ సేవలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. సాంకేతికంగా సమస్యలు తలెత్తడంతో నెట్‌ఫ్లిక్స్ సేవల్లో అంతరాయం ఏర్పడింది. దీంతో ప్రపంచ వ్యాప్తంగా సబ్‌స్క్రైబర్లు ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా అమెరికాలోని న్యూయార్క్, చికాగో, డాలస్, లాస్ ఏంజెలెస్‌లోని యూజర్లు ఈ సమస్యతో ఎక్కువగా ఇబ్బందిపడ్డారు. ఈ విషయాన్ని తెలియచేస్తూ, అక్కడి యూజర్లు సమస్యపై సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. నెట్‌ఫ్లిక్స్ లాగిన్‌లో ఎర్రర్ వస్తోందని, తమ ఖాతాను ఓపెన్ చేయలేకపోతున్నామని తెలియచేశారు. సమ్ థింగ్ వెంట్ రాంగ్.. కొంత సమయం తర్వాత మళ్లీ ప్రయత్నించండి అనే సందేశం స్క్రీన్‌పై దర్శనమిస్తున్నట్లు యూజర్లు పేర్కొంటున్నారు. అంతేకాకుండా మరికొంత మంది యూజర్లు ప్రొఫైల్ మిస్ మ్యాచ్ అవుతుందని వెల్లడించారు. ఒక ప్రొఫైల్‌లో వీక్షించిన జాబితా మరో ప్రొఫైల్‌లో కనిపిస్తుందని తెలిపారు. కొన్ని గంటల పాటు ఈ సమస్య తలెత్తినట్లు తెలుస్తోంది. అయితే వెంటనే స్పందించిన సంస్థ, ఈ సమస్యలను పరిష్కరించేందుకు నెట్‌ఫ్లిక్స్ సాంకేతిక బృందం తీవ్రంగా శ్రమిస్తున్నట్లు తెలిసింది. ఇక ప్రపంచవ్యాప్తంగా నెట్‌ఫ్లిక్స్‌ను వినియోగించే వారి సంఖ్య ఎక్కువగా ఉంది. 2025 నాటికి ఈ ప్లాట్‌ఫామ్‌ను 300 మిలియన్ల మంది సబ్‌స్క్రైబ్ చేసుకున్నారు. కేవలం అమెరికా ఒక్క దేశంలో ఈ సంఖ్య 81 మిలియన్లుగా ఉంది. తాజాగా ఏర్పడిన సమస్య వల్ల ప్రపంచవ్యాప్తంగా ఉన్న సబ్‌స్క్రైబర్లకు ఇది ఆటంకంగా మారింది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.